

# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

## ఉత్తరాంధ్ర

విశాఖపట్నం, శ్రీకాకుళం, విజయనగరం

మంగళవారం 27-5-2025 పేజీలు: 16


## మీ సమస్య పరిష్కారమయ్యిందా?

**అర్జీదారులతో స్వయంగా ఫోన్‌లో మాట్లాడిన కలెక్టర్**



**విశాఖపట్నం, మే 26, మేజర్ న్యూస్:** ప్రజా సమస్యల పరిష్కార వేదికలో అర్జీలు సమర్పించిన వారి సమస్యలు పరిష్కారం అయ్యాయా? లేదా? అని జిల్లా కలెక్టర్ హరేంధిరప్రసాద్ ఆయా అర్జీదారులకు స్వయంగా ఫోన్ చేసి తెలుసుకొనే వినూత్న విధానానికి తెర తీశారు. సోమవారం కలెక్టర్ సమావేశ మందిరంలో "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" కార్యక్రమం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జరిగింది. ముందుగా భీమిలి మండలం చిప్పాడ గ్రామానికి చెందిన సరగడ అప్పయ్యమ్మ భర్త నరసయ్య రెడ్డి ఎల్ పి ఎం నెంబర్ 726 నకు సంబంధించి వెబ్ లాండ్ నందు 63/7 నకు బదులుగా 63/5 నమోదు చేశారని, దానిని సరి చేయుటకై తేదీ 12-5-2025న పిజిఆర్ఎస్ ద్వారా దరఖాస్తు చేయుట (తరువాయి 2వ పేజీలో)

## మహా మాయలో.. కేఎంఆర్ కాలేజ్..!



- ఎంసెట్ పరీక్షల పేరిట విద్యార్థులకు శఠగోపం
- నకిలీ హాల్ టికెట్లతో పరీక్షలకు వెళ్లి షాక్ అయిన విద్యార్థులు
- విద్యార్థుల జీవితాలతో చెలగాటం..
- మధురవాడ కే.ఎం.ఆర్ జూనియర్ కాలేజ్ అరాచకం..!
- అడుగడుగునా కాలేజీ యాజమాన్యం నిర్లక్ష్యం
- పోలీసులకు ఫిర్యాదు చేస్తామంటున్న విద్యార్థుల తల్లిదండ్రులు
- సోషల్ మీడియాలో ప్రచారం జరుగుతున్నా.. చోద్యం చూస్తున్న విద్యా శాఖ

**(మేజర్ న్యూస్, విశాఖ క్రైం)**

నగరంలో మధురవాడ ప్రాంతంలో గల ఓ కాలేజీ యాజమాన్యం విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడింది. ఎంసెట్ పరీక్షల పేరిట వారిని మోసం చేసింది. ఎంసెట్ కోచింగ్ కు అలాగే పరీక్షలకు విద్యార్థుల నుంచి భారీగా నగదు వసూలు చేసింది. (తరువాయి 2వ పేజీలో)



నకిలీ హాల్ టికెట్లను చూపిస్తున్న విద్యార్థులు, తల్లిదండ్రులు



కేఎంఆర్ కాలేజీ యాజమాన్యం తయారు చేసిన నకిలీ హాల్ టికెట్

## కూటమి, వైసీపీల మధ్య టీ డీ ఆర్



- మళ్లీ తెరపైకి టీడీఆర్ కుంభకోణం
- పదేళ్లలో జీవీఎంసీ పరిధిలో 1035 బాండ్లు జారీ
- ఒక్క వైసీపీ హయంలోనే 700కు పైగా మంజూరు
- ఇందులో భారీగా కమీషన్లు దండుకున్నట్లు టీడీపీ ఆరోపణలు

**(మేజర్ న్యూస్, సిటీ ప్రతినిధి)**

విశాఖలో టీడీఆర్ బాండ్ల రగడ మళ్లీ తెరపైకి వచ్చింది. వైసీపీ హయాంలో ఈ బాండ్ల పేరుతో రూ.వందల కోట్ల కుంభకోణం జరిగిందని కూటమి మరోసారి విమర్శనాస్త్రాలు ఎక్కుపెట్టింది. నిబంధనలకు విరుద్ధంగా బాండ్లు జారీ చేసేసి కమీషన్ రూపంలో రూ.వందల కోట్లు వెనకేసుకున్నారన్న ఆరోపణలతో విరుచుకుపడుతోంది. ఇదిలా ఉంటే.. ఈ టీడీఆర్ బాండ్ల జారీపై ప్రభుత్వం విచారణకు ఆదేశించింది. ఇప్పటికీ 8 నెలలు కావస్తున్నా విచారణ ఏమైందన్నది బయటకు రావడం లేదు. దర్యాప్తు బృందం ఇచ్చిన నివేదికలో అంశాలను బహిర్గతం చేయకపోవడం అనేక అనుమానాలు తావిస్తోంది.

### పదేళ్లలో 1035 బాండ్లు జారీ

టీడీపీ బాండ్ల అడ్డగోలు జారీకి జీవీఎంసీ అడ్డాగా మారింది. వాస్తవ విలువకు వందరెట్లు రెట్టింపులో జారీ చేశారన్న ఆరోపణలు ఉన్నాయి. గత పదేళ్లలో జీవీఎంసీ పరిధిలో రూ.2,500 కోట్ల విలువైన 1,035 బాండ్లు అధికారులు జారీ చేశారు. అందులో గత వైకాపా హయాంలోనే సుమారు రూ.1,800 కోట్ల విలువైన 700కు పైగా బాండ్లు మంజూరు చేయడం గమనార్హం. ఈ బాండ్ల జారీలో (తరువాయి 2వ పేజీలో)

## మిస్సింగ్ కేసులపై పోలీసు బాస్ సీరియస్..!



**సూర్య ఎఫెక్ట్**

సూర్య పత్రిక కథనాలకు స్పందించిన సీపీ

వరుస కథనాలతో చంద్రబాబు సర్కార్ సీరియస్..!

పెండింగ్ కేసుల పై సమగ్ర దర్యాప్తు కు సీపీ ఆదేశం

(తరువాయి 7వ పేజీలో)

## ప్రధాని మోడీ పర్యటన కోసం ప్రత్యేక అధికారులు

- పలువురు ఐఏఎస్‌లను నియమించిన ప్రభుత్వం
- 18 నుంచి భద్రతాధికారుల ఆధీనంలో బీచ్ రోడ్డు

**(విశాఖపట్నం, రీజనల్ బ్యూరో చీఫ్)**



విశాఖ నగరం మరో అంతర్జాతీయ కార్యక్రమానికి వేదిక కాబోతుంది. వచ్చే నెల 21వ తేదీన 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవం పురస్కరించుకుని విశాఖ నగరంలో రికార్డ్ స్థాయిలో యోగాసన కార్యక్రమాన్ని నిర్వహించేందుకు రంగం సిద్ధం చేశారు. ఈ కార్యక్రమానికి ప్రధాని నరేంద్ర మోడీతో సహా పలువురు ముఖ్య నేతలు హాజరవుతున్నారు. స్థానిక బీచ్ రోడ్ లో జరిగే ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక అధికారులను నియమించింది. అదే విధంగా దేశంలో నెలకొన్న వివిధ పరిస్థితులను దృష్టిలో పెట్టుకుని భద్రతను కూడా కట్టుదిట్టం చేస్తోంది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా ఈ చర్యలు చేపడుతున్నాయి. ఈ కార్యక్రమాన్ని పూర్తిస్థాయిలో విజయవంతం చేసేందుకు పలువురు ఐఏఎస్ అధికారులను రాష్ట్ర ప్రభుత్వం నియమించింది. వీరిలో స్టేట్ మోడల్ ఆఫీసర్గా ఎం.టి కృష్ణబాబు నియమితులయ్యారు. డిస్ట్రిక్ట్ అడ్మినిస్ట్రేషన్ బాధ్యతలను విశాఖ జిల్లా కలెక్టర్కు అప్పగించారు. ప్రోటోకాల్ విభాగానికి ముఖేష్ కుమార్ (తరువాయి 2వ పేజీలో)

(మొదటి పేజీ తరువాయి)

# మహా మాయలో కేఎంఆర్ కాలేజ్..!

వారికి నకిలీ సర్టిఫికెట్లు ఇచ్చి మోసం చేసింది. నిండా విద్యార్థుల జీవితాలను ముంచింది. అసలు విషయం తెలిసిన విద్యార్థులు లబోదిబోమంటున్నారు. ఒక ఏడాది విద్యా సంవత్సరం పోయింది అంటూ విద్యార్థుల తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గట్టిగా నీలదీసి అడిగితే కాలేజీ యాజమాన్యం సరిగ్గా స్పందించకుండా తప్పించుకుంటుంది. ఇందులో తమ తప్పు ఏమీ లేదంటూ ఎదురు సమాధానం చెబుతుంది. దీంతో విద్యార్థుల తల్లిదండ్రులు పోలీసులను ఆశ్రయించాలని నిర్ణయం తీసుకున్నారు.. విశాఖలోని మధురవాడ ప్రాంతం, మిథిలాపూర్ కాలనీ, సబ్ రిజిస్ట్రేషన్ కార్యాలయం సమీపంలో గల కె.ఎం.ఆర్ జూనియర్ కాలేజీ ఈ నిర్వాకానికి పాల్పడింది. తప్పు తమ వైపు ఉన్నప్పటికీ కూడా ఆ కాలేజీ యాజమాన్యం సమర్ధించుకునేందుకు ప్రయత్నం చేస్తుంది. ఈ విషయంలో అసలు తమ తప్పు లేదంటూ చెప్పుకుంటుంది. ఎంసెట్ పరీక్షలకు హాజరుకావాలని ఒక ఏడాది పాటు కోచింగ్ తీసుకుని ఎంతో ఆశతో ఎదురుచూసిన విద్యార్థులకు చివరకు నిరాశ మిగిలింది. తాము పరీక్షలు రాసేందుకు ఆ కాలేజీ యాజమాన్యం నకిలీ హాల్ టికెట్లు ఇవ్వడం కారణంగా తాము పరీక్షలు రాయలేకపోయామని ఆవేదనకు లోనయ్యారు. తమ జీవితాలతో ఆ కాలేజీ యాజమాన్యం చెలగాటం ఆడిందని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

### పదుల సంఖ్యలో మోసపోయిన విద్యార్థులు

కె ఎం ఆర్ జూనియర్ కాలేజీ మోసపూరిత చర్యల వల్ల పదుల సంఖ్యలో విద్యార్థులు రోడ్డున పడ్డారు. వారి జీవితాలను కాలేజీ యజమాన్యం సర్వనాశనం చేసింది. గతంలో కూడా ఆ కాలేజీ పై ఎన్నో ఆరోపణలు వచ్చాయి. నియమ నిబంధనలకు విరుద్ధంగా భారీ మొత్తంలో విద్యార్థుల నుంచి ఫీజులు వసూలు చేస్తున్నట్లు విమర్శలు వచ్చాయి.అయితే ఆ కాలేజీ పై వచ్చే ప్రతీ విమర్శకు అలాగే ఆరోపణలకు తగిన సమాధానం చెబుతూ ఆ కాలేజీ యాజమాన్యం తమ తప్పులను కప్పిపుచ్చుకుంటున్నారు. ఈ విధంగానే నేడు కూడా విద్యార్థుల జీవితాలతో ఆడుకున్నారు. ఎంసెట్ పరీక్షల పేరిట వారిని మోసం చేశారు.

### నకిలీ హాల్ టికెట్లు ఇచ్చిన కాలేజీ యాజమాన్యం..

కొందరు విద్యార్థులకు కాలేజీ యాజమాన్యం నకిలీ హాల్ టికెట్లు ఇచ్చి ఆ విద్యార్థులు పరీక్షలకు హాజరు కాకుండా చేసింది. ఎంసెట్ అప్లికేషన్ చేస్తామని చెప్పి ఇంటర్ పరీక్షలు అయిన తర్వాత విద్యార్థుల దగ్గర్నుంచి ఫీజుల రూపంలో కొంత నగదు కాలేజీ యాజమాన్యం తీసుకోవడం జరిగింది. గవర్నమెంట్ కి కట్టాల్సిన దానికంటే కొంతమేర తాము ఎక్కువ తీసుకుంటున్నట్లు విద్యార్థులు ఆరోపించారు. విద్యార్థుల నుంచి ఎంసెట్ పరీక్షలకు ఫీజులు వసూలు చేసిన యాజమాన్యం. అప్లికేషన్లు పరీక్షల కోసం అప్లై చేయకుండా విద్యార్థులు ఇచ్చిన ఆ డబ్బులు తమ సొంతానికి వాడుకున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి. అనుమానం వచ్చి విద్యార్థులు వారి కుటుంబ సభ్యులు అడిగినప్పుడు మేము ప్రతిదీ ఫాలోఅప్ చేస్తున్నాము మీరు తప్పకుండా పరీక్షలకు హాజరవుతారని సముదాయించి వస్తున్నారు. అయితే ఇప్పటికే ఈ పరీక్షలకు సంబంధించి ఎంసెట్ బోర్డు హాల్ టికెట్లు విడుదల చేయడం జరిగింది. కె ఎం ఆర్ జూనియర్ కాలేజీ ద్వారా ఎంసెట్ పరీక్షలకు అప్లై చేసిన విద్యార్థులకు హాల్ టికెట్లు రాకపోవడంతో విద్యార్థులు ఒకటి రెండుసార్లు కాలేజీ యాజమాన్యాన్ని నిలదీయడం జరిగింది.

### నకిలీ హాల్ టికెట్లు తయారుచేసిన కంప్యూటర్ ఆపరేటర్..?

ఎంసెట్ బోర్డు ఎంసెట్ పరీక్షకు సంబంధించి హాల్ టికెట్లను రిలీజ్ చేయడం జరిగింది. ఈ కాలేజీ ద్వారా ఎంసెట్ పరీక్షలకు హాజరుకావాలని ప్రిపేర్ అయిన కొందరు విద్యార్థులు హాల్ టికెట్ల కోసం కాలేజీ వద్దకు వెళ్లి అక్కడ సిబ్బందిని అడగడం జరిగింది.తమ కాలేజీ ద్వారా పరీక్షలు హాజరయ్యే వారికి ఎటువంటి సమస్యలు ఉండవని, అందరికీ తప్పకుండా హాల్ టికెట్లు ఇస్తామని కాలేజీ యాజమాన్యం చెప్పడం జరిగింది.హాల్ టికెట్ల కోసం విద్యార్థుల నుంచి తీవ్ర ఒత్తిడి రావడంతో కాలేజీ యాజమాన్యం ఆల్రెడీ హాల్ టికెట్లు వచ్చిన విద్యార్థుల నుంచి ఆ హాల్ టికెట్లు తీసుకొని ఫోటో, పేర్లు, పరీక్షలు రాస్తే సెంటర్ మార్చి ఆ నకిలీ హాల్ టికెట్లను కొందరు విద్యార్థులకు పంపించడం జరిగింది. అక్కడ పని చేసే కంప్యూటర్ ఆపరేటర్ ఈ పని చేసినట్లు తెలుస్తుంది. పరీక్ష హాలుకు వెళ్లాలంటే హాల్ టికెట్ తో పాటు అప్లికేషన్ కూడా కావాలి. రేపు పరీక్షలనగా ముందు రోజు నుంచి కాలేజీ యాజమాన్యానికి కొందరు విద్యార్థులు అప్లికేషన్ ఇవ్వాలని కోరగా అప్లికేషన్లు ఇస్తామంటూ కొన్ని గంటలకు పాటు సమాధానం చెబుతూ తాత్సారం చేశారు. ఆ తర్వాత పరీక్ష ముందు రోజు రాత్రి విద్యార్థులందరికీ అసలు ఎంసెట్ పరీక్షలకు అప్లికేషన్ ఇవ్వలేదని కాలేజీ యాజమాన్యం చెప్పడం జరిగింది. దీంతో విద్యార్థులందరూ ఒక్కసారిగా షాక్ అయ్యారు.మీకు తాము నకిలీ హాల్ టికెట్లు ఇచ్చామని స్వయంగా కాలేజీ నుంచే ఫోన్లు విద్యార్థులకు రావడం జరిగింది.మీరు పరీక్షలకు హాజరవద్దని మరి మరి కాలేజీ సిబ్బంది చెప్పడం జరిగింది.ఇలా పదుల సంఖ్యలో విద్యార్థులకు ఆ కాలేజీ యాజమాన్యం మోసం చేసింది. దీంతో ఈ ఏడాది పరీక్ష రాయాలని ఆసక్తిగా ఎదురుచూసిన విద్యార్థులకు ఊహించని పరిణామంతో అవాక్కయ్యారు. తమ విద్యా సంవత్సరంలో ఒక ఏడాది మొత్తం పోయిందని వాపోయారు.

### విద్యార్థులు, వారి తల్లిదండ్రులు కాలేజీ వద్ద నిరసన..

కాలేజీ యాజమాన్యం చేసిన మోసాన్ని తట్టుకోలేని విద్యార్థులు వారి తల్లిదండ్రులు కాలేజీ వద్దకు వచ్చి తమ నిరసన వ్యక్తం చేశారు. తమను ఎందుకు మోసం చేశారంటూ గట్టిగా నిలదీశారు. ఇక్కడే ఒక ఏడాది ఎంసెట్ పరీక్ష కోసం కోచింగ్ తీసుకోవడం జరిగిందని, ఏడాది కోచింగ్ కోసం అలాగే ఎంసెట్ పరీక్షల కోసం పూర్తిగా డబ్బులు చెల్లించినప్పటికీ కూడా తమ విద్యార్థుల జీవితాలతో ఎందుకు ఆడుకున్నారు అంటూ ప్రశ్నించారు. అక్కడ కాలేజీ కంప్యూటర్ ఆపరేటర్ నకిలీ హాల్ టికెట్లను తయారుచేసాడనే విషయం నేరుగా కాలేజీ సిబ్బంది చెప్పడం విస్మయానికి గురి చేసిందని పేర్కొంటున్నారు.

### స్పందించని కాలేజీ యాజమాన్యం..

ఈ విషయంలో యాజమాన్యం యొక్క ప్రమేయం స్పష్టంగా ఉన్నట్లు తెలుస్తుంది. అయినప్పటికీ తాము తప్పు చేశామని ఎటువంటి భయం లేకుండా తిరిగి విద్యార్థుల తల్లిదండ్రులకే ఎదురు ప్రశ్నలు వేస్తున్నారు. కాలేజీ నిర్వాహకులు అజయ్, రాంప్రసాద్, వెంకటరమణలను విద్యార్థుల తల్లిదండ్రులు ఫోన్లో సంప్రదిస్తే ఈ సంఘటనకు తమకు ఎటువంటి సంబంధం లేదని తేల్చి చెబుతున్నారు. ఇందులో ఒకరి ఇద్దరు నిర్వాహకులు అయితే నిర్లక్ష్యంగా సమాధానం చెబుతూ ఫోన్లు చేస్తుంటే కట్ చేస్తున్నారు. కాలేజీలో పని చేస్తున్న సిబ్బందితో మా కాలేజీకి మాకు ఎటువంటి సంబంధం లేదని పేర్కొంటున్నారు. మీకు నచ్చినట్లు చేసుకోండి, మమ్మల్ని ఎవరు ఏమి చేయలేరు, తప్పయితే మాది కాదు అంటూ ఎదురు తిరిగి చెప్తున్నారు. మరోపక్క కాలేజీ సిబ్బంది మాత్రం నేరుగానే చెప్పింది తమ కారణంగానే నకిలీ హాల్ టికెట్లు విద్యార్థులకు ఇవ్వడం అయితే జరిగిందని అంగీకరించడం జరిగింది. నకిలీ హాల్ టికెట్లు తీసుకున్న విద్యార్థులు ఎవరూ కూడా పరీక్షలకు వెళ్ళవద్దంటూ కాలేజీ సిబ్బంది ఫోన్లో చెప్పడం కూడా జరిగింది. ఈ విషయం ప్రిన్సిపాల్ తో పాటు ఆ కాలేజీలో పని చేస్తున్న సిబ్బంది అందరికీ తెలిసినప్పటికీ కూడా ఎవరు ముందుగా విద్యార్థులకు ఎంసెట్ పరీక్షలకు సంబంధించి పూర్తి వివరాలు చెప్పకుండా నకిలీ హాల్ టికెట్లు ఇచ్చి విద్యార్థుల జీవితాలను నాశనం చేశారు. సిబ్బంది ఒకలాగా సమాధానం చెబుతుంటే ఆ కాలేజీ నిర్వాహకులు మాత్రం మరోలాగా మాట్లాడుతున్నారు. ఏది ఏమైనప్పటికి కూడా విద్యార్థులు కాలేజీ యాజమాన్యం చేతిలో మోసపోయారు.

### పోలీసులకు ఫిర్యాదు చేస్తాం ?..

తమ పిల్లల జీవితాలతో ఆటలాడుకున్న కాలేజీ యాజమాన్యంపై స్థానిక పీఎం పాలెం పోలీసులకు ఫిర్యాదు చేస్తామని బాధిత విద్యార్థుల తల్లిదండ్రులు చెబుతున్నారు. తమకు అన్యాయం జరిగిందని ఉదయం నుంచి సాయంత్రం వరకు కాలేజీ వద్ద నిరసన చేస్తే ఏ ఒక్కరు కూడా తమకు సరైన సమాధానం చెప్పలేదని ఆవేదన వ్యక్తం చేశారు. కాలేజీ నిర్వాహకులు కూడా ఈ విషయంలో చాలా దారుణంగా మాట్లాడుతున్నారని తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు. అటు పరీక్షలు రాయకుండా తమ పిల్లల జీవితాలను నాశనం చేసిన కాలేజీ యాజమాన్యంపై ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అలాగే పోలీసులు కూడా ఈ కాలేజీ పై దృష్టి సారించి కేసులు నమోదు చేసి నిర్వాహకులను అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు.

# కూటమి, వైసీపీల మధ్య టీడీఆర్

అప్పటి వైసీపీ పెద్దల సన్నిహితులు, రాయలసీమ నుంచి బడా నేతలు కమీషన్ల రూపంలో రూ.వందల కోట్ల కుంభకోణానికి పాల్పడ్డారని కూటమి నేతలు ఆరోపిస్తున్నారు. అలాగే ఈ బాండ్ల వ్యవహారంపై విచారణకు సైతం ఆదేశించింది. ఇందులో ఇందులో అప్పటి జీవీఎంసీ అధికారులను సైతం విడిచిపెట్టడం లేదు. వీరి సాయంతోనే భారీగా ఇష్టానుసారంగా బాండ్లు మంజూరు చేసేశారని, త్వరలోనే అందరిపైనా కేసులు నమోదు చేస్తామని కూటమి ప్రజాప్రతినిధులు హెచ్చరికలు జారీ చేస్తున్నారు. దీంతో మళ్లీ టీడీఆర్ బాండ్ల రగడ మొదలైంది. టీడీపీ కొన్ని సంఘటనలను సైతం ఉదహరిస్తుండడం గమనార్హం. అయితే ప్రభుత్వం దీనిపై నిగ్గు తేల్చాల్సి ఉంది.

### అనేక ఆరోపణలు..

డైమండ్ పార్కు మీదుగా శంకరమఠం వెళ్లే రహదారిని మాస్టర్ ప్లాన్ రోడ్డుగా విస్తరించేందుకు అధికారులు నిర్ణయించారు. చేతులు మారిన స్థలంలో భవన నిర్మాణానికి ఓ వ్యక్తి దరఖాస్తు చేసుకోగా, అది ఓపెన్ స్పేస్ అని అధికారులు ప్రశ్నించకుండా రోడ్డు విస్తరణకు కొంత స్థలం వదలాలని కోరారు. ఈ క్రమంలో వదిలిన 124 గజాల స్థలానికి నాలుగు రెట్లు ధర లెక్కించి దాదాపు రూ.5 కోట్ల విలువైన టీడీఆర్ జారీ చేశారు. ఈ స్థలంలో నాలుగు అంతస్థుల నిర్మాణాలు చేపట్టినా అధికారులు కళ్లుమూసుకున్నారన్న ఆరోపణలు ఉన్నాయి. 15 ఏళ్ల క్రితం మధురవాడ నుంచి రేవెళ్లపాలెం వెళ్లే రోడ్డును విస్తరించగా.. ఇక్కడ రూ.209 కోట్ల టీడీఆర్ ఇవ్వాలని కోరారు. పెదజాలారిపేట భూములు ఓ రాణి కుటుంబానికి చెందినవిగా చూపించి రూ.2,500 కోట్లు, దసపల్లా రహదారి విస్తరణ నేపథ్యంలో రూ.120 కోట్లు, బిలాల్ కాలనీ ఓ హౌసింగ్ సొసైటీ స్థలమంటూ రూ.100 కోట్ల విలువైన టీడీఆర్లకు వినతులొచ్చాయి. ఎన్సీసీ భూముల్లో 45 వేల గజాలకు, విస్తరణలో భూమి కోల్పోకపోయినా టీడీఆర్ ఇవ్వాలంటూ మింథిలో వైకాపా నేత దరఖాస్తులు చేయగా అభ్యంతరాలు వ్యక్తమైన నేపథ్యంలో ఇవ్వలేదు. వెంకటపతిరాజునగర్ మురికివాడ ఉన్న 1,913 చదరపు గజాల స్థలానికి నాలుగురెట్ల చొప్పున రూ.30 కోట్ల టీడీఆర్ వైకాపా పాలనలో జారీ అయింది. వాస్తవానికి వెంకటపతిరాజునగర్ను మురికివాడగా ఐదు దశాబ్దాల క్రితమే జీవీఎంసీ గుర్తించింది. అలా చూస్తే నాలుగు రెట్లు కాకుండా కేవలం 1,913 చదరపు గజాలకు మాత్రమే టీడీఆర్ ఇవ్వాలి. మరోవైపు వెలంపేట మురికివాడలోనూ రూ.15 కోట్ల విలువైన నాలుగు టీడీఆర్ లు జారీ చేశారు. నేతల సిఫార్సులకే పెద్దపీట వేసినట్లు తెలుస్తోంది. మధురవాడ హైవే నుంచి నగరంపాలెం వెళ్లే 40 అడుగుల రోడ్డును 80 అడుగులకు విస్తరణ సమయంలో 40 అడుగులకు ఇవ్వాల్సిన టీడీఆర్‌కు 80 అడుగు విస్తీర్ణానికి ఇచ్చేసినట్లు ఆరోపణలు ఉన్నాయి. మాస్టర్‌ప్లాన్ రోడ్ల విస్తరణ, కొత్త నిర్మాణాలతో కోల్పోయిన స్థలాలకిచ్చే ఈ బాండ్లలోనూ ఇలా కావాల్సినంత దోచుకున్నారని కూటమి ప్రజాప్రతినిధులు ఆరోపిస్తున్నారు. దశాబ్దాల కిందట ఏర్పడిన పేదల కాలనీలకు, మురికివాడలకు, ఎప్పుడో వేసిన రహదారులకు, వివాదాస్పద స్థలాలకు, భూములకు పుర, నగరపాలక సంస్థల ద్వారా అడ్డగోలుగా బాండ్లు జారీ చేయించారన్నది బహిరంగ రహస్యమే. తాజా ఆరోపణలతో ఈ టీడీఆర్ వ్యవహారంపై ఎటువంటి వైపు వెళుతుందన్న చర్చ జరుగుతోంది. దీనిపై కూడా పలువురి వైసీపీ నేతలను అరెస్టు చేసే అవకాశం ఉందన్న టాక్ వినిపిస్తోంది.

# ప్రత్యేక అధికారులు

మీనాను, టి మోహన్రావును నియమించారు. పలువురు విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొంటున్న నేపథ్యంలో వీరి బాధ్యతను విద్యాశాఖ కార్యదర్శి కోన శశిధర్ కు అప్పగించారు. ఇంకా రాష్ట్ర ఐటీ సెక్రటరీ కాటమనేని భాస్కర్, స్పోర్ట్స్ సెక్రటరీ వినయ్ చంద్, ఐ అండ్ పి ఆర్ కమీషనర్ హిమాంసు శుక్ల, ఆరోగ్య శాఖ కమిషనర్ వీరపాన్య, డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ డి.వి.ఎస్.ఎల్ నరసింహ, హెల్త్ డైరెక్టర్ ఏ.సిరి నియమించారు. అలాగే కమాండ్ కంట్రోల్ విభాగానికి మయూర్ అశోక్, కమ్యూనికేషన్ అండ్ టెక్నాలజీ సపోర్ట్ విభాగానికి ఫైబర్ నెట్ ఎండిని నియమించారు. ఇంకా ఏపీ ఈ.పీ.డి.సి.ఎల్. సి ఎం డి, కమిషనర్ ఫుడ్ సేఫ్టీ, ట్రాన్స్పోర్ట్ కమిషనర్ ముఖేష్ కుమార్ సిన్హా, ఆర్ అండ్ బి ఇంజనీర్ ఇన్ చీఫ్, విశాఖ నగర పోలీస్ కమిషనర్, ఎక్సైజ్ శాఖ డైరెక్టర్ నిశాంత్ కుమార్, ఎయిర్పోర్ట్ అథారిటీ డైరెక్టర్, జీవీఎంసీ కమిషనర్, వి ఎం ఆర్ డి ఏ కమిషనర్, ఆయుష్ డైరెక్టర్ దినేష్ కుమార్ లను నియమించారు.

# మీ సమస్య పరిష్కారమయ్యిందా?

జరిగిందని జిల్లా కలెక్టర్ కు తెలిపారు. వెంటనే సదరు అర్జీదారుని సమస్య పై పూర్తి స్థాయిలో పరిష్కరించుటకు స్వయంగా పరిశీలించాలని భీమిలి మండల రెవెన్యూ అధికారిని ఫోన్ ద్వారా కలెక్టర్ ఆదేశించారు. అదేవిధంగా పెందుర్తి మండలం, చింతగంట్ల గ్రామంలో సర్వేనెంబర్ 57/2 నందు 200 గజాలలో ఇల్లు నిర్మించుకొనుటకు పట్టా మరియు పర్మిషన్ కొరకై అర్జీ సమర్పించినట్లుగా జెర్రిపోతుల గ్రామంలో నివసిస్తున్న చీపురుపల్లి నర్సింగరావు జిల్లా కలెక్టర్ కు తెలిపారు. దీనిపై పెందుర్తి మండల రెవెన్యూ అధికారిని జిల్లా కలెక్టర్ వివరణ కోరుతూ, ప్రభుత్వ ఉత్తర్వుల ఆధారంగా వెంటనే సమస్యను పరిష్కరించాలని ఎమ్మార్వో ను ఆదేశించారు. ఆనందపురం మండలం మామిడి లోవ గ్రామం నందు సర్వేనెంబర్ 85/5 నందు గవర గీత పేరున తప్పుడు డాక్యుమెంట్లతో జరిగిన రిజిస్ట్రేషన్ ను క్యాన్సిల్ చేయవలసిందిగా కోరుతూ చేసిన దరఖాస్తును పూర్తిస్థాయిలో పరిశీలించి పరిష్కరించవలసిందిగా జిల్లా రిజిస్టార్ ను కలెక్టర్ ఆదేశించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ కార్యక్రమానికి విచ్చేసిన అర్జీదారుడు పూర్తి స్థాయిలో సంతృప్తి చెందేలా సత్వర, శాశ్వత పరిష్కారానికి చర్యలు చేపట్టాలని జిల్లా అధికారులను ఆదేశించారు. జిల్లాస్థాయి అధికారులు తప్పకుండా అర్జీదారులతో మాట్లాడి, సమస్య పూర్వాపరాలు తెలుసుకొని సరైన పరిష్కారం చూపాలని, అందువల్ల అర్జీలు పునరావృతం కాకుండా ఉంటాయని జిల్లా కలెక్టర్ సూచించారు. ఇదిలా ఉండగా ప్రజా సమస్యల పరిష్కార వేదిక ప్రారంభానికి ముందుగా అధికారులతో జిల్లాకలెక్టర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెసెల్ సిస్టమ్ కు అత్యంత ప్రాధాన్యత నిస్తుందన్నారు. సీఎంఓ కార్యాలయం, డిప్యూటీ సీఎంఓ కార్యాలయం నుంచి వచ్చే అర్జీలకు శాశ్వత పరిష్కారం చూపడంలో జిల్లాస్థాయి అధికారులు అత్యంత ప్రాధాన్యతతో తక్షణమే అర్జీదారులతో మాట్లాడి శాశ్వత పరిష్కారానికి కృషి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. రెవెన్యూ శాఖ, ల్యాండ్ సర్వే, అటవీ శాఖ, పోలీస్ మరియు జీవీఎంసీలకు సంబంధించి ఎక్కువగా అర్జీలు వస్తున్నాయని వచ్చే అర్జీలకు శాశ్వత పరిష్కారం చూపాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ప్రతిరోజు జిల్లా అధికారులు శాఖాపరమైన సమీక్ష నిర్వహించి, పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెసెల్ సిస్టమ్ లో వచ్చిన అర్జీలకు శాశ్వత పరిష్కారానికి కృషి చేయాలన్నారు. అర్జీ పునరావృతం అయ్యిందంటే జిల్లా అధికారులు బాధ్యత వహించాల్సి ఉంటుందని హెచ్చరించారు. జిల్లాలో రీ-ఓపెన్ అర్జీలు తరచుగా రావడం పట్ల అధికారులపై కలెక్టర్ అసంతృప్తి వ్యక్తం చేశారు. వివిధ శాఖలలో పెండింగ్ లో ఉన్న అర్జీల పై సమీక్ష నిర్వహించి అధికారులకు దిశా నిర్దేశం చేశారు. అర్జీదారులతో స్వయంగా మాట్లాడి ఖచ్చితమైన సమాచారాన్ని అందించి, ఎటువంటి పొరపాట్లకు తావులేని విధంగా పరిష్కరించేలా అధికారులు చర్యలు చేపట్టాలన్నారు.సోమవారం నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికకు ప్రజల నుంచి వివిధ సమస్యలపై మొత్తం 237 వినతులు అందాయి. వాటిలో రెవెన్యూ శాఖకు చెందినవి 94 ఉండగా, పోలీసు శాఖకు సంబంధించి 21, జీవీఎంసీ సంబంధించి 64 ఉన్నాయి. అలాగే ఇతర విభాగాలకు సంబంధించి 58 వినతులు వచ్చాయి.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ తో పాటు జాయింట్ కలెక్టర్ కె.మయూర్ అశోక్, జిల్లా రెవెన్యూ అధికారి భవానీ శంకర్, జి వి ఎమ్ సి అడిషనల్ కమిషనర్ వర్మ వినతులు స్వీకరించారు.




## ఫిషింగ్ హార్బర్ పనులు నిలిపివేతపై మత్స్యకారుల తీవ్ర ఆగ్రహం



**అచ్యుతాపురం, మే 26, మేజర్‌న్యూస్:** గత ప్రభుత్వంలో శరవేగంగా సాగిన ఫిషింగ్ హార్బర్ పనులు కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడం తర్వాత పూర్తిగా నిలిపివేయబడ్డాయి. ఈ నిర్ణయం మత్స్యకారులలో తీవ్ర అసంతృప్తిని కలిగించింది.మత్స్యకారులు తమ జీవనోపాధి కీలకమైన హార్బర్ అభివృద్ధిని నిర్లక్ష్యం చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నారు.ఈ నేపథ్యంలో జరిగిన సమావేశంలో వారు ప్రభుత్వాన్ని తీవ్ర హెచ్చరికతో ఎదిరించి, వెంటనే హార్బర్ పనులను పునఃప్రారంభించాలని డిమాండ్ చేశారు. లేదంటే భారీ ఎత్తున ఉద్యమాలు చేపడతామని ప్రకటించారు. వైయస్సార్‌సీపీ జిల్లా అధికార ప్రతినిధి ఉమ్మడి జగన్, మాజీ వైస్ ఎంపీపీ ఉమ్మడి అప్పారావు, దూడ మసేను, గనగల దేవుడు, వై. శ్రీను, చోడి పిల్ల అచ్చయ్య, మైలిపిల్లి పోలయ్య, ఉమ్మడి అప్పలరాజు, పోలయ్య తదితరులు పాల్గొన్నారు.

## పి జి ఆర్ ఎస్ లో అందిన ఫిర్యాదులు సత్వరం పరిష్కరించాలి



**నర్సీపట్నం , మే 26, మేజర్‌న్యూస్:** ప్రజా సమస్యల పరిష్కార వ్యవస్థ (పీజీఆర్ఎస్)నర్సీపట్నం ఎమ్మార్వో రామారావు ఆధ్వర్యంలో నిర్వహించారు. వచ్చిన ఫిర్యాదులను సంబంధిత అధికారులకు అందించి తక్షణమే పరిష్కారం చేయాలని ఆదేశించారు. భూ సమస్యల మీద ఫిర్యాదులను సంబంధిత అధికారులకు ఫోన్ ద్వారా ఉద్యోగులకు తెలియజేసి సమస్యలు పరిష్కరించాలని ఆదేశించారు. ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులకు పరిష్కారం చూపడంలో అధికారులు నిర్లక్ష్యం గా వ్యవహరించకుండా ప్రత్యేక చొరవ చూపాలని సమస్యలు పునరావృతం కాకుండా చూసుకోవాలని నర్సీపట్నం తహసిల్దార్ ఎల్. రామారావు అధికారులను ఆదేశించారు. సోమవారం నాడు పిజిఆర్ఎస్ కార్యక్రమంలో ఆయన ప్రజల నుంచి ఫిర్యాదులను స్వీకరించారు. ప్రజలు అందించే వినతులను ఒకటికి రెండు సార్లు క్షుణ్నంగా పరిశీలించి పరిష్కరించాలని సూచించారు. అవసరమైతే క్షేత్రస్థాయిలో పర్యటించి సమస్య పూర్వాపరాలు తెలుసుకొని ఫిర్యాదుదారుడు సంతృప్తి చెందేలా పరిష్కారానికి చర్యలు చేపట్టాలని ఆయన సూచించారు. ముఖ్యంగా భూ సమస్యలపై ఫిర్యాదులు అందుతున్నాయని కార్యాలయ సిబ్బంది తెలిపారు . కాగా సోమవారం నాటి కార్యక్రమంలో వచ్చిన 11 ఫిర్యాదులలో దాదాపుగా అన్ని ఫిర్యాదులు రెవెన్యూ శాఖకు సంబంధించినవే కావడం విశేషం. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## నేడు అరబు పాలెం శ్రీ పైడితల్లమ్మ పండుగ



**మునగపాక, మే 27, మేజర్‌న్యూస్:** మండలంలో అరబు పాలెం గ్రామంలో ప్రసిద్ధి చెందిన శ్రీ పైతలమ్మ అమ్మవారి పండుగ మంగళవారం ఘనంగా నిర్వహించ డానికి ఏర్పాట్లు పూర్తి చేసామని ఆలయ కమిటీ ప్రతినిధులు తుట్ట వెంకట అప్పారావు, కాకి అప్పల నాయుడు, తుట్ట పైడికొండ, తెలిపారు, ప్రతి ఏటా మే నెల ఆఖరి మంగళవారం శ్రీ పైడితల్లమ్మ పండగ నిర్వహిస్తామని, ఉదయం నుంచి అమ్మవారికి ప్రత్యేక పూజలు, గ్రామ ప్రజలు సహకారంతో, గ్రామమంతా పండుగ ఘనంగా నిర్వహించడానికి, సాయంత్రం పలు సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేసామని తుట్ట వెంకట అప్పారావు తెలిపారు.

## ట్రాఫిక్ కేసులు బకాయిలు ఉన్న వాహనాలు సీజ్

: ఎస్సై రఘువర్మ



**రావికమతం, మే 26, మేజర్‌న్యూస్:** స్టేషన్ పరిధిలో ట్రాఫిక్ కేసులు బకాయిలు ఉన్న వాహనాలు సీజ్ చేయడానికి రంగం సిద్ధం చేస్తున్నామని ఎస్సై ఎం రఘువర్మ తెలిపారు సోమవారం ఆయన విలేఖర్లు తో మాట్లాడుతూ ద్విచక్ర వాహనాలు, ఆటోలు, ఇతర వాహనాల యజమానులు ట్రాఫిక్ నిబంధనలు అతిక్రమించిన వారికి పోలీసులు అపరాధ రుసుము విధిస్తున్న విషయం తెలిసిందన్నారు. ఈ మొత్తం మొబైల్ యాప్, మీసేవ కార్యాలయ ద్వారా చెల్లించాలని ప్రభుత్వం నిర్ణయించిన విషయం తెలిసిందేనన్నారు. అయితే ఈ మొత్తాన్ని వాహన యజమానులు నెలలు తరబడి చెల్లించకుండా దర్జాంగా వాహనాలను నడుపుతున్నారని ప్రభుత్వ గుర్తించిందన్నారు. ఇటువంటి వాహనాల యజమానులు ఫైన్ చెల్లించేందుకు ఈనెల అఖరు వరకు గడువు ఇచ్చిందన్నారు. ఆ తర్వాత సీజ్ చేయడానికి వెనుకాడమని ఆయన హెచ్చరించారు.

## సైబర్ మోసగాళ్లకు సహకరించిన స్థానికులకు గుండెల్లో గుబులు మొదలైంది



**అచ్యుతాపురం, మే 26, మేజర్‌న్యూస్:** తవ్వుతున్న కొలది అచ్చుతాపురం సైబర్ మోసాలకు పాల్పడుతూ కనబడుతున్న వారు పోలీసులు దాడి నుంచే తప్పించుకొని పారుపల్లి వ్యక్తులు వారి కుటుంబీకులు ఈ ప్రాంతంలో ఉన్నట్లు స్థానికులు అనుమానిస్తున్నారు మరోవైపు ఈ కేసునుకి అప్పగిస్తున్నట్టు ప్రజలు గుసగుస లాడుకోవడం వలన గుండెల్లో గుబ్బేరు ఉంటుందని కొంతమంది అనుకుంటున్నారు. సైబర్ నేరగాలకు అపార్ట్మెంట్లో ప్లాట్లు డు గెస్ట్ హౌస్ అద్దెకు ఇప్పించిన వారు. సైబర్ నేరగాలకు ద్విచక్ర వాహనాలు కొనుగోలు చేసినప్పుడు సూర్యుడి సంతకాలు చేసిన వారు. ఆందోళన చెందుతున్నారు ఈ కేసును పలు విషయాలు ఒక్కొక్కటిగా బయటపడటం వలన సైబర్ నేరగాలకు అండగా ఉన్నవారు గుండెల్లో గుబులు పుడుతుంది.

## వెదురువాడలో హీనంగా డ్రైనేజీలు ఇబ్బంది పడుతున్న గ్రామస్తులు



**అచ్యుతాపురం, మే 26, మేజర్‌న్యూస్:** మండలంలో వెదురువాడ గ్రామ ప్రజలు డ్రైనేజ్ సంబంధించిన అధికారులకు నాయకులకు విన్నపం చేసుకుంటున్నారు. వెదురువాడ లో పారిశుద్యం చాలా దారుణం గా ఉందని పలు మార్లు పంచాయతీ అధికారులకు చెప్పినా పట్టించుకోవడం లేదు క అని ప్రతీ శనివారం నాయకులు ఫొటోలు మాత్రం తీసుకోని వెళ్లిపోతున్నారు తప్పితే కాలువలు గాని తుప్పలు గాని తీయుటం లేదు అని వున్నత అధికారులు అయినా పట్టించుకుంటారు. అని వెదురు వాడ ప్రజలు కోరుకుంటున్నారు. ఇప్పటికే పలు రాష్ట్రాల్లో కరోనా వ్యాప్తి చెందుతున్న అందిన గ్రామ ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు కావున సంబంధించిన అధికారులు వెంటనే ఈ డ్రైనేజీలపై చర్యలు తీసుకోవాలని గ్రామ ప్రజలు కోరుచున్నారు.

## రాయితీపై పశు దాణా పంపిణీ



**రావికమతం, మే 26, మేజర్‌న్యూస్:** రావికమతం రోలు గుంట మండలాల పరిధిలో వివిధ గ్రామాల రైతులకు 50 శాతం రాయితీ పై పశు దాణా ని పశు సంవర్ధక శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ పుష్ప సోమవారం పంపిణీ చేశారు.50 కిలోల దాణ 1100 రూపాయలు కాగా సబ్సిడీ 550 రూపాయలు మినహాయించుకుని 550 రూపాయలు చొప్పున రైతుల నుంచి తీసుకొని పశుదాణా ఇచ్చేమని ఏడీ పుష్ప తెలిపారు రెండు మండలాలకు మొదటి విడతగా 340 బస్తాల దాణా కేటాయించుగా ఒక్కొక్క రైతుకు ఒక్కొక్క బస్తా ఇచ్చామని ఆమె తెలిపారు.

# బ్లాక్ మెటల్ తవ్వకాలకు ఉపయోగించే డ్రిల్ మిషన్ సిజ్



**రావికమతం, మే 26, మేజర్‌న్యూస్:** మండలంలో గుడివాడ పంచాయతీ పరిధి కొండపై ఉన్న బ్లాక్ మెటల్ తవ్వకాలకు ఉపయోగించే డ్రిల్లింగ్ మిషన్ భూగర్భ గనుల శాఖ ఏడి జి. శివాజీ స్వాధీనం చేసుకున్నారు.. ఈ కొండపై అక్రమ తవ్వకాలు జరుగుతున్నాయన్న సమాచారం మేరకు ఆయన సోమవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా గుడివాడ పంచాయతీ పరిధి సర్వే నెంబర్ 399 లో ఉన్న కొండపై బ్లాక్ మెటల్ తవ్వకాలకు ఉపయోగించే డ్రిల్లింగ్ మిషన్, డీజిల్ ఆయిల్ తో ఉన్న డ్రమ్ము, స్పెనర్లు ను ఎడి శివాజీ గుర్తించారు. ఈ వస్తువులు అన్నీ బ్లాక్ మెటల్ తవ్వకాలకు ఉపయోగపడేవిగా నిర్ధారించుకోని సీజ్ చేశారు. రావికమతం మండలం హెచ్ డి టి జి.అప్పలనాయుడు, వీఆర్వో పి. నారాయణరావు లకు వీటి సంరక్షణ బాధ్యత అప్పగించారు. అనంతరం విలేఖరులతో ఏడి మాట్లాడుతూ గుడివాడ రెవెన్యూ పరిధి సర్వేనెంబర్ 399 లో 4 ఎకరాల 95 సెంట్ల విస్తీర్ణంలో బ్లాక్ మెటల్ తవ్వకాలకు నెట్ కమ్ ఐటి సొల్యూషన్ ప్రైవేట్ లిమిటెడ్ ఈ ఆక్షన్ లో 16 లక్షల 20వేల రూపాయలు చెల్లించి అనుమతి కోరిందన్నారు. అయితే దీనికి సంబంధించి అవసరమైన పర్యావరణం అనుమతులు, నిర్దేశించిన ధ్రువపత్రాలు,, అగ్రిమెంట్లు ఇంతవరకు తమకు సమర్పించ లేదన్నారు. నిబంధనల ప్రకారం తాము కోరిన ధ్రువపత్రాలు సమర్పించిన తర్వాత మాత్రమే మెటల్ తవ్వకాలకు పూర్తిస్థాయి అనుమతి ఇస్తామని తెలిపారు. ప్రస్తుతం సర్వే నెంబర్ 399 లో తవ్వకాలకు మైనింగ్ శాఖ ఎటువంటి అనుమతులు లేనందున తవ్వకాలకు ఉపయోగించే మిషన్లు ఇక్కడ ఏర్పాటు చేయడం నేరమని అనధికారికంగా మెటల్ తవ్వకాలకు ప్రయత్నాలు జరుగుతున్నాయని నిర్ధారించుకున్న తర్వాత . ఈ మిషన్ కు సంబంధించి యజమానులు ఎవరు సంఘటన స్థలంలో లేనందున మిషన్లు మాత్రమే స్వాధీనం చేసుకుంటున్నామని ఏడి శివాజీ వివరించారు.

# పేరుకే క్లీన్ అండ్ గ్రీన్ కార్యక్రమం

### పూసపాటిరేగలో ఇది పరిస్థితి



**పూసపాటిరేగ, మే 26, మేజర్ న్యూస్:** ప్రతి నెలలో ఒక శనివారం క్లీన్ అండ్ గ్రీన్ కార్యక్రమాన్ని నిర్వహిస్తూ వస్తున్నారు. అయితే మండల కేంద్రమైన పూసపాటి రేగలో మాత్రం పారిశుధ్య నిర్వహణ ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా మారింది. స్థానికంగా వాణిజ్య సముదాయాలతో పాటు దుకాణాల అధికంగా ఉండడంతో రోజురోజుకు ప్లాస్టిక్ వినియోగం పెరిగిపోతూనే ఉంది. ప్లాస్టిక్ వినియోగం తగ్గించేందుకు అధికారులు కూడా ఏమాత్రం కూడా చర్యలు తీసుకోవడం లేదన్న ఆరోపణలు కూడా వినిపిస్తున్నాయి. టన్నులు కొద్ది అయ్యే చెత్తను సుధీర ప్రాంతాలకు తరలించి డంపింగ్ చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది. కానీ అటువంటి సదుపాయాలు లేకపోవడంతో స్థానిక జాతియ రహదారి పక్కన ఉన్న ప్రదేశంలోనే చెత్తను విచ్చలవిడిగా విడిచిపెట్టడం వలన రహదారి మీదకే చేరి దుర్గంధ భరితంగా మారుతోంది. జాతీయ రహదారిపై రాకపోకలు సాధించే వాహనాదారులకు దుర్గంధం భరించలేక ముక్కు పుటలు అదిరిపోతున్నాయి.. ఆహ్లాదకరంగా ఉండాల్సిన. రహదారులు దుర్గంధ భరితంగా మారడంతో స్థానికులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి జాతీయ రహదారి పక్కన వ్యర్థాలు లేకుండా అధికారులు చరో తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

## ఆపరేషన్ సింధూర్ విజయాన్ని అభినందిస్తూ బొబ్బిలి బార్ అసోసియేషన్ మద్దతు



**బొబ్బిలి, మే 26: మేజర్ న్యూస్:** ఇటీవలి జరిగిన పెహాల్గం ఉగ్రదాడిని నిరసిస్తూ భారత ప్రభుత్వం తీసుకున్న ఆపరేషన్ సింధూర్ కు బొబ్బిలి న్యాయవాదులు మద్దతు తెలిపారు. ఈ మేరకు సోమవారం బొబ్బిలి కోర్టు ప్రాగణం లో బార్ అధ్యక్షులు మత్స ఆనంద్ కుమార్ ఆధ్వర్యం లో జాతీయ పతాకాన్ని ప్రదర్శించారు. అనంతరం ఆపరేషన్ సింధూర్ పై హర్షిస్తూ జై భారత్ నినానాదం తో న్యాయవాదులు, న్యాయవాదుల గుమస్తాలు విజయకేతన కార్యక్రమం చేసారు. అలాగే పలువురు వక్తలు మాట్లాడుతూ దేశంలో ఉగ్రవాదం పూర్తి స్థాయిలో నిర్మూలన కావాలని, దేశ భక్తి భారత పౌరుల్లో నిండుగా ఉండి దేశ శాంతి సమైఖ్యంగా ఉండాలని తెలియచేసారు. ఈ కార్యక్రమం లో బార్ అధ్యక్షులు మత్స ఆనంద్ కుమార్, జనరల్ సెక్రటరీ బిఎస్ఆర్ మూర్తి, ఉప అధ్యక్షులు రుంకాణ ప్రసాద్, స్పోర్ట్స్ %ఽ% కల్చరల్ విల్సన్ బాబా మరియు బార్ కార్యవర్గం, సీనియర్, జూనియర్ న్యాయవాదులు, న్యాయవాద గుమస్తాలు పాల్గొన్నారు.

## రామభద్రపురంలో భారీ ఎత్తున అన్నసమారాదన



**రామభద్రపురం, మే 26, మేజర్ న్యూస్:** మండల కేంద్రంలోని శ్రీగిరిజా రామలింగేశ్వరస్వామి 57వ వార్షికోత్సవం సందర్భంగా సోమవారం భారీ అన్నసమారాదన నిర్వహించారు. ఆలయ అర్చకులు బాదంపూడి నాగరామలింగేశ్వర శర్మ ఆధ్వర్యంలో గత రెండు రోజులుగా పార్వతీపరమేశ్వరుల కళ్యాణం వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ వార్షికోత్సవం సందర్భంగా అన్నసమారాధనను భారీ ఎత్తున ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## దివ్యాంగ ఓటర్ల కు పోలింగ్ కేంద్రాల్లో ఓటు వేసేందుకు ప్రత్యేక చర్యలు



**బొబ్బిలి, మే 26, మేజర్ న్యూస్:** బొబ్బిలి నియోజకవర్గ పరిధిలో దివ్యాంగులు ఎవరైనా ఓటర్లు గా నమోదు అవ్వకుండా ఉంటే వారిని తక్షణమే నమోదు చేయడం జరుగుతుందని బొబ్బిలి ఆర్డీవో రామ్మోహనరావు తెలిపారు. ఈ మేరకు సోమవారం ఆర్డీవో అధ్యక్షతన కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దివ్యాంగులు కోసం పోలింగ్ కేంద్రాల్లో ఓటు వేసేందుకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని కోరారు. ముఖ్యంగా పోలింగ్ కేంద్రాల్లో ర్యాంప్ లు, మూడు చక్రాల సైకిల్ ఏర్పాటు చేయాలని సూచించారు. ఈ సమావేశం ప్రతి మూడు నెలలకు ఒకసారి నిర్వహించడం జరుగుతుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ ఎం శ్రీను, ఎన్నికల డిటి గౌరి శంకర్రావు, ఎంపిడిఓ పి. రవికుమార్, మున్సిపల్ మేనేజర్ తో పాటు ఇతర సభ్యులు పాల్గొన్నారు.

## జెవివి అధ్యక్ష,కార్యదర్శులుగా ఆనంద్, కృష్ణారావు



**విజయనగరం టౌన్ , మే26, మేజర్ న్యూస్ :** ఈనెల 25న జరిగిన జనవిజ్ఞాన వేదిక 18వ జిల్లా మహాసభలు సందర్భంగా 2025 -2027 ఈ రెండు సంవత్సరాలకు సంబంధించి 24 మంది సభ్యులతో నూతన కార్యవర్గాన్ని జెవివి కోర్ కమిటీ ప్రకటించింది. జెవివి జిల్లా అధ్యక్షుడిగా ఉన్న ఎరుకొండ ఆనంద్‌ను రెండవసారి అధ్యక్షుడిగా కొనసాగించేందుకు కోర్ కమిటీ నిర్ణయించింది. జిల్లా ప్రధాన కార్యదర్శిగా చీపురుపల్లికి చెందిన బయాలజీ ఉపాధ్యాయుడు డాక్టర్ మిరియాల కృష్ణారావు, జిల్లా కోశాధికారిగా జెవివి నగర అధ్యక్షుడు షిణగం శివాజీ నియమించినట్లు కోర్ కమిటీ ప్రకటించింది. వీరితో పాటు ఉపాధ్యక్షులుగా పంపాన రామా రావు, మమ్ముల తిరుపతిరావు, సహాయ కార్యదర్శిగా యు. శాంతి కుమారుని నియమించారు.




# నేడు బాడంగిలో భారీ యోగా అవగాహనా ర్యాలీకి సర్వం సిద్ధం

## ఎంపీడీవో రామకృష్ణ



**బాడంగి, మే 26, మేజర్ న్యూస్:** బాడంగి మండలంలో యోగాపై అవగాహన కల్పించే ఉద్దేశంతో మంగళవారం ఉదయం బాడంగి ప్రధాన రహదారిపై సుమారు 500 మందితో భారీ ర్యాలీ నిర్వహించనున్నట్టు మండల అభివృద్ధి అధికారి ఎస్. రామకృష్ణ తెలిపారు. ఈ ర్యాలీని విజయవంతం చేయడానికి అన్ని శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలని ఆయన కోరారు. ఈ సందర్భంగా సోమవారం ఎంపీడీవో కార్యాలయంలో, ఎస్ఐ జె. తారకేశ్వరరావు మరియు ఇతర మండల స్థాయి అధికారులతో సమావేశం నిర్వహించారు. ర్యాలీ ద్వారా యోగా ప్రాముఖ్యతను ప్రజల్లోకి తీసుకెళ్లడం, ఆరోగ్యవంతమైన జీవనశైలిపై అవగాహన కల్పించడమే లక్ష్యమని ఎంపీడీవో పేర్కొన్నారు.

ర్యాలీ విజయవంతానికి ప్రతి శాఖ అధికారి తమ విభాగం నుండి అవసరమైన సహకారం అందించాలని, ప్రజా ప్రతినిధులు, గ్రామస్థాయి నాయకులు, వివిధ వర్గాల ప్రతినిధులు చురుకుగా పాల్గొనాలని ఆయన సూచించారు. మండలంలోని 25 పంచాయతీల ప్రజలకు యోగా ప్రాముఖ్యత విస్తృతంగా తెలియజేయాలన్నది ర్యాలీ ముఖ్య ఉద్దేశ్యం. అన్ని శాఖల సమన్వయంతో కార్యాచరణను సక్రమంగా అమలు చేస్తూ, పరిశీలనాధికారులను ప్రతి స్థాయిలో నియమించి, మండల అధికార యంత్రాంగం ముందస్తుగా ఏర్పాట్లు పూర్తి చేసిందని ఎంపీడీవో తెలిపారు. ఈ యోగా ర్యాలీ బాడంగి మండలంలో ఆరోగ్యవంతమైన జీవనశైలిపై చైతన్యాన్ని కలిగించే అరుదైన కార్యంగా నిలిచేలా అందరూ సహకరించాలని ఆయనకోరారు

## వర్షాకాలంలో రోడ్లపై చెత్తాచెదారం, కాలువలో పూడికలు లేకుండా చూడాలి

**బొబ్బిలి, మే 26, మేజర్ న్యూస్:** పట్టణం లోని అన్నివార్డులలో రోడ్ల పై చెత్తాచెదారం, కాలువలో పూడికలు లేకుండా చూడాలని మున్సిపల్ కమిషనర్ ఎల్. రామలక్ష్మి కమిషనర్ ఎల్. రామలక్ష్మి సిబ్బందిని ఆదేశించారు. ఈ మేరకు కమిషనర్ క్షేత్రస్థాయి పరిశీలనలో భాగంగా శానిటరీ ఇన్స్పెక్టర్, పబ్లిక్ హెల్త్ మేస్త్రీలు మరియు వార్డు శానిటేషన్ అండ్ ఎన్విరాన్మెంటల్ సెక్రటరీలతో కంచరవీధి మరియు సంఘ వీధి సచివాలయ పరిధిలో గల రత్నాల నగర్ ఏరియా, ఆకుల రెల్లి వీధి రోడ్డులో పర్యటించారు. అనంతరం సచివాలయ పరిధిలో జరుగుతున్న కాలువలలో సిల్టు తొలగించాలని, డ్రెయిన్ ఔట్ లెట్లను క్లియర్ చేయించి నీరు పారే విధంగా చేయించాలని మరియు ఆకుల రెల్లి వీధిలో కుప్పలు గా ఉన్న చెత్తను వెంటనే తొలగించాలని శానిటరీ ఇన్స్పెక్టర్ వారికి ఆదేశించారు.



# యోగా డేను విజయవంతం చేయాలి

**రామభద్రపురం, మే 26, మేజర్ న్యూస్:** మండల కేంద్రంలో మంగళవారం యోగాడేను విజయవంతం చేయాలని ఎంపీడీవో రత్నం కోరారు. స్థానిక జిల్లాపరిషత్ హైస్కూల్లో సోమవారం ఆమె యోగా డే సందర్భంగా నిర్వహిం చనున్న కార్యక్రమాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సుమారు 500 మందితో ఈ యోగా దినోత్సవాన్ని జరపడానికి అన్ని ఏర్పాట్లు చేశామన్నారు. ఔత్సాహికులైన అందరూ ఈ యోగాడేలో పాల్గొనాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ వెలమల ప్రసాదరావు, రామభద్రపురం పంచాయతీ ఈవో శ్రీనివాసరావు, మండల పరిషత్ ఏవో సన్యాసిరావు, మండల పరిషత్ సిబ్బంది చొక్కాపు శ్రీరాములునాయుడు, చిట్టూరు శ్రీనివాసరావు, ఈవోపీఆర్డీ వెంకటరమణ, రావివలస పంచాయతీ కార్యదర్శి బొద్దూరు శ్రీనివాసరావు పాల్గొన్నారు.






## ఐఏఎస్ వెంకటేష్ ను సత్కరించిన ధర్మాన కృష్ణ చైతన్య



**జలుమూరు, మే 26, మేజర్‌న్యూస్:** యు పి పి ఎస్ సి పరీక్షల్లో సత్తా చాటి ఐఏఎస్ గా ఎంపికైన భాన్న వెంకటేష్ ను సోమవారం ఉదయం సత్కరించిన పోలాకి జడ్పిటిసి సభ్యులు డాక్టర్ ధర్మాన కృష్ణ చైతన్య. జలుమూరు మండలం అల్లాడపేట గ్రామంలోని బాన్న వెంకటేష్ , స్వగృహానికి వెళ్లిన ధర్మాన కృష్ణ చైతన్య ఆయన అభినందించి శ్రీకాకుళం జిల్లా కీర్తి ప్రతిష్టలను దేశస్థాయిలో ఇనుమడింపజేసి, ఐఏఎస్ గా ఎంపిక కావడం గర్వించదగ్గ విషయమని అన్నారు. శ్రీకాకుళం జిల్లా యువత వెంకటేష్ ను ఆదర్శంగా తీసుకొని ఐఏఎస్, ఐపీఎస్, లు గా ఎదగాలని విజ్ఞప్తి చేశారు. జలుమూరు ఎంపీపీ వాన గోపి,నరసన్నపేట నియోజకవర్గానికి చెందిన పలువురు ఎంపీపీలు, ఎంపీటీసీలు, ప్రజా ప్రతినిధులు ఘనముగా సత్కరించారు.

## ఆఫ్ షోర్ నిర్వాసితుల సమస్యలు పరిష్కరించాలి

**: సిపిఐ జిల్లా కార్యదర్శి. వెంకటరమణ**



**మెలియాపుట్టి, మే 26, మేజర్‌న్యూస్:** మెలియాపుట్టి మండలం చీపురుపల్లి గ్రామంలో ఆఫ్ షోర్ నిర్వాసితుల దీక్ష శిబిరాన్ని సిపిఐ జిల్లా కార్యదర్శి చాపర వెంకటరమణ సోమవారం ప్రారంభించారు.ఆయన మాట్లాడుతూ గత 20 సంవత్సరాలుగా అప్షోర్ నిర్వాసితుల సమస్యలు ప్రభుత్వం పూర్తిస్థాయిలో పరిష్కరించడం లేదని ,నిర్వాసితుల సమస్యలు వెంటనే పరిష్కరించాలని కోరారు. నిర్వాసితులకు రావలసిన ప్యాకేజీ ,అర్హత తేదీలను పెంచాలని, అర్హత కలిగి ఉన్న ప్రతి ఒక్కరికి ఐదు సెంట్లు ఇండ్ల స్థలం మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ఉపాధి నిమిత్తం వలస పోయిన గ్రామ ప్రజలకు ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ మంజూరు చేయాలని, నిర్వాసిత కుటుంబాలకు అంత్యోదయ రేషన్ కార్డులను మంజూరు చేయాలని కోరారు.నిర్వాసిత కాలనీలో మౌలిక సదుపాయాలు కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. ఆయనతోపాటు నిర్వాసితులు ఉన్నారు.

# చంద్రబాబుది డైవర్షన్ పాలిటిక్స్

## -ధర్మాన కృష్ణదాస్

**పోలాకి, మే 26, మేజర్‌న్యూస్:** వైఎస్సార్సీపీ నేత కాకాణి గోవర్ధన్ రెడ్డిని అరెస్టు చేయడాన్ని జిల్లా పార్టీ అధ్యక్షుడు ధర్మాన కృష్ణదాస్ తీవ్రంగా ఖండించారు. "ప్రజలకు వాగ్దానాలు ఇచ్చిన చంద్రబాబు అవి అమలు చేయలేక ఇప్పుడు డైవర్షన్ పాలిటిక్స్‌కు తెగపడ్డారు. రెడ్ బుక్, రాజ్యాంగం పేరుతో వైఎస్సార్సీపీని లక్ష్యంగా చేసుకుని అరెస్టుల పర్వం ప్రారంభించారు.మా పార్టీకి చెందిన వందల మంది నాయకులు, కార్యక ర్తలను అవాస్తవ కేసులతో జైలుకు పంపిస్తున్నారు. ఇంత దారుణమైన పాలనను రాష్ట్రం ఎన్నడూ చూడ లేదు" అని ఆగ్రహం వ్యక్తం చేశా రు.చంద్రబాబు సర్కారు ఒకటే లక్ష్యంతో పనిచేస్తోందని, అది ప్రతి పక్షంపై కక్ష సాధింపులు చేయడం అని ధర్మాన విమర్శిం చారు. "సూపర్ సిక్స్ పథకాల గురించి మాటేమీ లేనట్టే, కానీ వైఎస్సార్సీపీ కార్యకర్తలపై అణచివేత చర్యలు మాత్రం గరిష్ఠ స్థాయిలో ఉన్నాయి. ప్రజల సమస్యల పరిష్కారంపై కూటమి ప్రభుత్వానికి ఎలాంటి చిత్తశుద్ధి లేదు. వారికే అనుకూ లంగా వ్యవస్థలను వాడుకుంటు న్నారు. వ్యక్తిగత కక్షలతో అరెస్టులు చేయడం దారుణం" అని ధర్మాన వ్యాఖ్యానించారు.ప్రజలు ఈ నిరం కుశ పాల నను గమనిస్తున్నా రని, తగిన బుద్ధి చెప్పే రోజు దగ్గర్లోనే ఉందని ఆయన హెచ్చరించారు.



# చారిత్రక ప్రదేశాల్లో యోగాంధ్ర

## కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ ఆదేశాలు

### – జిల్లాలో నాలుగు చారిత్రక ప్రదేశాల్లో యోగా శిబిరాలు



**శ్రీకాకుళం, మే 26, మేజర్‌న్యూస్:** అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని యోగాంధ్ర-2025 పేరిట రాష్ట్రవ్యాప్తంగా యోగా కార్యక్రమాలు నిర్వహిం చనున్నారు. ఇందుకు అనుగుణంగా శ్రీకాకుళం జిల్లాలో నాలుగు ప్రముఖ పర్యాటక ప్రదేశాల్లో కార్యక్రమాలు నిర్వహిం చాలని కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ ఆదేశించారు. మే 27 నుంచి జూన్ 10 వరకు ఈ యోగా శిబిరాలు ఉదయం 7 గంటల నుంచి 8 గంటల వరకూ నిర్వహించనున్నారు. తేదీల వారీగా శిబిరాలు: మే 27న డచ్ బిల్డింగ్‌లో, జూన్ 3న అరసవల్లి సూర్యదేవాలయంలో, జూన్ 7న సాలిహుండం బౌద్ధ స్థూపాల వద్ద, జూన్ 10న కలింగపట్నం బీచ్‌లో యోగా శిబిరాలు నిర్వహించనున్నారు. ప్రతి కేంద్రానికి వెయ్యిమందిని హాజరయ్యేలా ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ సూచించారు. కొన్ని శాఖల జిల్లా అధికారులు సమీకరించాల్సి ఉంటుందని పేర్కొన్నారు. ప్రత్యేక బాధ్యతలు – సమన్వయంతో విజయవంతం చేయాలి. రెవెన్యూ డివిజినల్ ఆఫీసర్‌ను మొత్తం కార్యక్రమానికి సమన్వయాధికారిగా నియమించారు. ట్రాఫిక్ నియంత్రణకు పోలీసు శాఖను, తాగునీరు, గ్రీన్ కార్పెట్, శానిటేషన్ వంటి ఏర్పాట్లకు మున్సిపల్, పంచాయతీ, ఆరోగ్యశాఖలను కలెక్టర్ బాధ్యతలు అప్పగించారు. పర్యాటక ప్రదేశాల చరిత్ర, ఫ్లెక్సీలు, బానర్ల ఏర్పాటు, యోగా పోటీల నిర్వహణ వంటి అంశాల్లో ఆయా శాఖల సమన్వయం అవసరమని స్పష్టం చేశారు. జిల్లాలో అన్ని స్థాయిల్లో అధికారులు సమర్థవంతంగా పనిచేసి యోగాంధ్ర కార్యక్రమాన్ని ఘనవిజయం చేయాలని కలెక్టర్ పుండ్కర్ పిలుపునిచ్చారు.

## చలో మహానాడు



**నందిగాం, మే 26, మేజర్‌న్యూస్:** కడప జిల్లాలో 27,28,29 తేదీల్లో జరగబోయే తెలుగు దేశం పార్టీ మహానాడు సభకు నందిగాం నుండి బయల్దే రిన ముఖ్య నాయకులు టెక్కలి మండల అధ్యక్షులు బగాది శేషగిరి రావు, ఆర్గనైజింగ్ సెక్రటరీ పోలాకి చంద్రశేఖర రావు.దల్లి ప్రసాద్, గొల్లవూరు పంచాయితీ సర్పంచ్ ప్రతినిధి జీరు నానిరెడ్డి, ప్రగడ బాలకృష్ణ, తాడి సింహాద్రి నాయు డు, మదన్ గౌడ్, శేఖర్, హేమ సుందర్, కో ఆర్డినేటర్ డొంకాన లీలాకుమార్.

# "కుల ధ్రువీకరణ పత్రాలివ్వండి"

### - తహసీల్దార్ కార్యాలయం ఎదుట బంకి, బంజరు గూడ గిరిజనులు ధర్నా

**కొత్తూరు, మే 26, మేజర్‌న్యూస్:** కొత్తూరు మండలం పొనుటూరు పంచాయతీ పరిధిలో గల బంకి, బంజర గూడ గిరిజనులకు కుల ధ్రువీకరణ పత్రాలు ఇవ్వాలని కోరుతూ తహసీల్దార్ కార్యాలయం ఎదుట సోమవారం గిరిజనులు ఆందోళన చేపట్టారు.అనంతరం తహసీల్దార్ బాలకృష్ణ కు గిరిజనులు వినతి పత్రం అంద జేశారు.ఈ కార్యక్రమం వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు సిర్ల ప్రసాద్ ఆధ్వర్యంలో నిర్వహించారు.పొనుటూరు పంచాయతీ గిరిజనులకు గత మూడు సంవత్సరాలు నుండి కులధ్రువీకరణ పత్రాలు రెవిన్యూ అధికారులు మంజూరు చేయడం లేదని సిర్ల ప్రసాద్ ఈ సందర్భంగా అన్నారు.కులధ్రువీకరణ పత్రాలు రెవిన్యూ అధికారులు మంజూరు చేయకపోవడం వలన రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, పిల్లలు విద్యాభ్యాసం కు అనేక ఇబ్బందులు పడుతున్నారని ఆయన తీవ్ర స్థాయి లో విమర్శించారు.గత ఇరవై ఐదేళ్ల క్రితం ఒడిశా రాష్ట్రం నుండి బ్రతుకు తెరువు కోసం వలస వచ్చి స్థిర పడ్డారని సిర్ల అన్నారు. ఈ ప్రాంతం లో పోడు వ్యవసాయం చేసుకొని కాలం వెళ్ళదీస్తున్నారని సిర్ల అన్నారు.ఆదివాసీ గిరిజనులకు అన్ని హక్కులు ఉన్న సంభంధిత వి ఆర్ ఓ ఉన్నతాధికారులను తప్పు త్రోవ పట్టిస్తున్నారని ఆయన ఆరోపించారు.ఇరవై ఐదు సంవత్సరాలు నివాసం ఉంటున్న గిరిజనులకు అంగన్వాడీ, పాఠశాల త్రాగునీరు తక్షణమే కల్పించాలని , కొండ పోడు పట్టాలు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. సమస్యలు పరిష్కారం చేయక పోయినట్లైతే ఆందోళన చేస్తామని హెచ్చరించారు. గిరిజనులు సమస్య పదిరోజుల్లో పరిష్కరించేందుకు చర్యలు తీసుకొంటానని తహసీల్దార్ హామీ ఇచ్చారు.



## సేవలు స్ఫూర్తి దాయకం



**గాజువాక, మే 26, మేజర్‌న్యూస్:** విశాఖ ఉక్కు కర్మాగారం లో సుదీర్ఘకాలం పాటు విధులు నిర్వహిస్తూ ఈ నెల 31 న ఉద్యోగ విరమణ చేయనున్న ఎ ల్ల బిల్లి నూక రాజు , బ డే రాజన్న , కేత తాతా రావు , సీరపు ఈశ్వర్ రావు సేవలు స్ఫూర్తి దాయక మని స్టీల్ ఐ.ఎన్.టి.యూ సి నాయకులు వై.వి.రమణ అన్నారు . గాజువాక జోన్ పరిధి 72 వ వార్డు లోని కొత్త కర్ణవాని పాలెంలో సోమ వారం అభినందన కార్యక్రమం జరిగింది. కార్యక్రమానికి వై. వి రమణ అధ్యక్షత వహించి మాట్లాడుతూ విశాఖ ఉక్కు కర్మాగారం లో సుదీర్ఘ కాలంపాటు విధులు నిర్వహిస్తూ ఉక్కు ప్రగతికి , సంస్థ అభివృద్ధిలో విశేష కృషి చేయడం స్ఫూర్తి దాయక మని అన్నారు .ముఖ్య అతిథిగా హాజరైన గంట్యాడ అప్పల రాజు మాట్లాడుతూ ఉక్కు కర్మాగారం లో ఉద్యోగ విరమణ చేయనున్న ఉద్యోగుల సేవలు అమోఘ మని కొనియాడారు. ఉద్యోగ విరమణ చేయనున్న వారిని శాలువాలు , బొకే లు, జ్ఞాపిక, సన్మాన పత్రాలుతో సత్కరించారు. సిపిఐ జిల్లా సమితి సభ్యులు జి.ఆనంద్, పెద్దా డ నాగేశ్వర్ రావు , కిలాని రమణ, గంట్యాడ అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

## పశుసంవర్ధక శాఖ ద్వారా సబ్సిడీపై పాడి రైతులకు దాణా పంపిణీ



**గాజువాక, మే 26, మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పశు సంవర్ధక శాఖ ద్వారా పాడి రైతులకు 50 శాతం సబ్సిడీపై దాణా ను సోమవారం అగనంపూడి పశువుల ఆసుపత్రి పరిధిలో పాడి రైతులకు అందించడం జరిగినది.ఈ కార్యక్రమంలో పశువైద్యురాలు డాక్టర్ లావణ్య మరియు పశు వైద్య సహాయకుడు అప్పలరాజు మరియు గ్రామ పెద్దలు,పాడి రైతులు పాల్గొనడం జరిగింది. డాక్టర్ లావణ్య మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 1110 విలువగల దాణా, పాడి రైతులకు 555రూపాయలకే అందజేస్తున్నారు. ఈ అవకాశాన్ని పాడి రైతులు సద్వినియోగం చేసుకోవలసిందిగా తెలియజేశారు. 120 బస్తాలు దానా 45 మంది రైతులకు అందించడం జరిగింది.

## విన్నర్స్ గా శ్రీకాకుళం ఎఫ్. సి.



**భీమునిపట్నం, మే 26, మేజర్‌న్యూస్:** గ్రాస్సురూట్స్ ఫుట్బాల్ డే సందర్భంగా గ్రాస్ రూట్ ఫుట్బాల్ టోర్నమెంట్ 2025 ఉత్తరాంధ్ర జోనల్ అండర్ 14 బాయ్స్ అండ్ గర్ల్స్ 25-05-2025 ఈ టోర్నమెంట్లో 16 జట్లు పాల్గొన్నాయి. విన్నర్ గా నిలిచిన శ్రీకాకుళం ఎఫ్. సి. రన్నర్ గా అన్వర్ బాయ్స్ నిలిచారు. ముఖ్య అతిథులుగా విచ్చేసిన డి ఎస్ డి ఓ జూన్ మేడం, లోసో సుస్మిత మేడమ్, రాకేష్ ఎంటర్ప్రైజెస్ చైర్మన్ నరసింహా రెడ్డి,డిస్టిక్ ఒలింపిక్స్ ఎగ్జిక్యూటివ్ శరత్, వి డి ఎఫ్ ఎ సెక్రెటరీ చినబాబు, ఆర్గనైజింగ్ కమిటీ ఎస్. జి. రామకృష్ణ, స్టార్ ఫ్లెక్స్ సన్నీ బాబు సతీష్ పాల్గొన్నారు.

## 29 న విమ్స్‌లో వైద్యుల పోస్టులకు ఇంటర్వ్యూలు




**ఆరిలోవ, మే 26, మేజర్‌న్యూస్:** విశాఖ ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ నందు అసిస్టెంట్ ప్రొఫెసర్ వైద్యుల ఉద్యోగాల భర్తీ కోసం ఆంధ్ర ప్రదేశ్ మెడికల్ సర్వీసెస్ రిక్రూట్మెంట్ బోర్డ్ నోటిఫికేషన్ జారీ చేసిందని విమ్స్ డైరెక్టర్ డాక్టర్ కే రాంబాబు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నోటిఫికేషన్ ద్వారా ఎటువంటి రాత పరీక్ష లేకుండా కేవలం ఉత్తీర్ణత శాతం అలాగే రూల్ ఆఫ్ రిజర్వేషన్ బట్టి ఉద్యోగాలను భర్తీ చేయనున్నారు అని పేర్కొన్నారు. ఈనెల 29వ తేదీన వాక్ ఇన్ ఇంటర్వ్యూ ద్వారా ఆస్పత్రిలో ఖాళీగా ఉన్న 28 వైద్య పోస్టులను భర్తీకు అర్హత కలిగిన వైద్యులు నేరుగా హాజరు కావచ్చని పేర్కొన్నారు. స్పెషాలిటీ వైద్యులు రూ.92,000 , సూపర్ స్పెషాలిటీ వైద్యులకు రూ .1,60,000 వేతనంతో ఈ పోస్టులు భర్తీ చేయనున్నట్లు పేర్కొన్నారు. 29వ తేదీన హనుమంతవాక వద్ద గల విమ్స్ ఆస్పత్రిలో ఉదయం 10 గంటల నుంచి ప్రారంభమయ్యే వాక్ ఇన్ ఇంటర్వ్యూకు ఆసక్తిగల వైద్యులు తమ ఉత్తీర్ణత పత్రాలతో పాటు మెడికల్ కౌన్సిల్ రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్, కుల ధ్రువీకరణ పత్రాలు, పాస్పోర్ట్ సైజ్ ఫోటోలు, ఆధార్ కార్డు తీసుకొని హాజరు కావలసిందిగా కోరారు. మరిన్ని వివరాల కోసం http://dme.ap.nic.in వెబ్ సైట్ ను సందర్శించాలని కోరారు. ఖాళీల వివరాలు: అనస్తీషియా-10,న్యూరో సర్జరీ-03, కార్డియాలజీ-2, ఎమర్జెన్సీ మెడిసిన్-2, హాస్పిటల్ అడ్మినిస్ట్రేటర్ (మెడికల్)-3, సర్జికల్ గ్యాస్ట్రోఎంటరాలజీ-1, మెడికల్ ఆంకాలజీ-1, ప్లాస్టిక్ సర్జరీ-1, ఎండోక్రైనాలజీ -1, పల్మనాలజీ-1, మెడికల్ గ్యాస్ట్రోఎంటరాలజీ-1, జనరల్ మెడిసిన్ -2 మొత్తం 28 ఉద్యోగాలను భర్తీ చేయనున్నట్లు పేర్కొన్నారు.

## బీభత్సం సృష్టించిన ఆర్టీసీ బస్సు

### - పోలీసుల అదుపులో బస్సు డ్రైవర్

**ఆరిలోవ, మే 26, మేజర్‌న్యూస్:** హనుమంతువాక సిగ్నల్స్ వద్ద ఆర్టీసీ బస్సు బీభత్సం సృష్టించింది. ఆరిలోవ పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం విజయనగరం నుండి కూర్మన్నపాలెం వెళ్లే 111 వి ఏపీ 31 జెడ్ 0247 నెంబరు గల ఆర్టీసీ బస్సు సోమవారం హనుమంతవాక బీభత్సం సృష్టించింది. దువ్వాడ ప్రాంతానికి చెందిన బస్సు డ్రైవర్ సబ్బి రాజు బస్సు నడుపుతూ సిగ్నల్స్ వద్ద బస్సు అదుపుతప్పి మూడు కార్లు ను, ఒక స్కూటీ ను బలంగా ఢీకొంది. దీంతో స్కూటీ నడుపుతున్న మహిళ వెనుక కూర్చున్న వ్యక్తి గాయాల పాలయ్యారు. అదేవిధంగా ఈ ప్రమాదంలో మూడు కార్లు దెబ్బతిన్నాయి. బస్సు బీభత్సం చూసిన వాహనదారులు భయభ్రాంతులకు గురయ్యారు. వెంటనే స్పందించిన ట్రాఫిక్ సిబ్బంది కిలోమీటర్ వరకు ట్రాఫిక్ జామ్ అవడంతో ట్రాఫిక్ ను సరి చేశారు. బస్సు డ్రైవర్ సబ్బి రాజును పోలీసులు అదుపులో తీసుకొని కేసు నమోదు చేశారు. బస్సు డ్రైవర్ నిర్లక్ష్యం కారణంగానే ప్రమాదం చోటు చేసుకుందని వాహనదారులు నుండి సమాచారం. ఈ కేసును ఆరిలోవ సిఐ హెచ్ మల్లేశ్వరరావు ఆధ్వర్యంలో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



ప్రమాదంలో చోరీకి గురైన రెండు ఉంగరాలు..హనుమంతు వాక సిగ్నల్ వద్ద జరిగిన బస్సు ప్రమాదంలో గాయపడిన ఎం. సుస్మిత నీలిమ భవానిని కాపాడేందుకు వచ్చిన గుర్తు తెలియని వ్యక్తులు ఆమె చేతి వేళ్ళకి ఉన్న బంగారం ఉంగరం తో పాటు సిల్వర్ ఉంగరాన్ని దొంగలించినట్లు పోలీసులకు ఫిర్యాదు చేశారు.

## కార్మికులను విధుల్లోకి తీసుకోవాలి



**కూర్మన్నపాలెం, మే 26, మేజర్‌న్యూస్:** ఉక్కు యాజమాన్యం విధుల్లోనుంచి తొలగించిన రెండు వేల మంది కాంట్రాక్ట్ కార్మికులను విధుల్లోకి తీసుకోవాలని,లేని పక్షంలో సిపిఐ ఆధ్వర్యం లో ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని సిపిఐ విశాఖ జిల్లా కార్యదర్శి షేక్ రహమాన్ ఉక్కు యాజమాన్యాన్ని హెచ్చరించారు . కాంట్రాక్ట్ కార్మికులు చేస్తున్న సమ్మె సోమవారం 7 వ రోజుకు చేరుకుంది. సిపిఐ జిల్లా సమితి ప్రతినిధి బృందం కూర్మ న్న పాలెం కూడలిలో నీ దీక్షా శిబిరం వద్ద కాంట్రాక్ట్ కార్మికులకు సంఘీభావం ప్రకటించారు. అనంతరం సిపిఐ జిల్లా కార్యదర్శి షేక్ రహమాన్ మాట్లాడుతూ ఉక్కు యాజమాన్యం అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను విమర్శించారు . తొలగించిన కాంట్రాక్ట్ విధుల్లోకి తీసుకోవాలని లేని పక్షంలో సిపిఐ ఉద్యమిస్తుందని అన్నారు ఇంకా ఈ కార్యక్రమం లో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఆర్.శ్రీనివాస్ , క్షేత్ర పాల్ రెడ్డి , జి. రాంబాబు , నాగభూషణం , మన్మధ రావు పాల్గొన్నారు.

## వైయస్సార్ పార్టీ కమిటీలు ఏర్పాటు కోసం చర్చించిన కేకే రాజు



**అక్కయ్యపాలెం, మే 26, మేజర్‌న్యూస్:** విశాఖపట్నం జిల్లా పార్టీ కార్యాలయంలో సోమవారం పార్టీ సీనియర్ నాయకులు,కార్యకర్తలతో పార్టీ కమిటీలు నిర్మాణం కోసం చర్చించిన విశాఖపట్నం జిల్లా అధ్యక్షులు,విశాఖ ఉత్తర నియోజకవర్గ ఇంచార్జ్ శ్రీ కె.కె రాజు గారు..ఈ కార్యక్రమంలో గాజువాక నియోజకవర్గ ఇంచార్జ్ తిప్పల దేవన్ రెడ్డి గారు,కార్పొరేటర్ స్వాతి దాస్,రవి రెడ్డి,పేడాడ రమణి కుమారి,పీలా వెంకటలక్ష్మీ,సిహెచ్ లావణ్య,నీలి రవి,బి పద్మావతి,మంచ మల్లేశ్వరి,జీలకర్ర నాగేంద్ర,గుండుపల్లి సతీష్,బిశెట్టి ప్రసాద్,చక్కర శేఖర్, వరలక్ష్మి,రాఘవులు,జగజ్జీవనరావు,అమ్మాజీ తదితరు పాల్గొన్నారు.

## మా స్కూల్ టీచర్ల బదిలీను తక్షణమే నిలిపివేయండి



**పద్మనాభం, మే 26, మేజర్‌న్యూస్:** పద్మనాభం మండలం చిన్నాపురం గ్రామానికి చెందిన ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులు అయినటువంటి ఆర్ సునీత, ఏ ఆదిబాబు లను బదిలీ చేయొద్దంటూ స్థానిక గ్రామస్తులు, విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు అంతా కలిసి స్థానిక ఎంఈఓ ఆఫీస్ కు వచ్చి ఎంఈఓ కు వినతి పత్రం ఇవ్వడం జరిగినది. విద్యార్థుల తల్లిదండ్రులు మాట్లాడుతూ ప్రస్తుతం చిన్నాపురం ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయులు కొనసాగుతున్న సునీత మరియు ఆదిబాబులు మా పిల్లలకు ఎంతో చక్కటి విద్య బోధనలు నేర్పుతున్నారని ఆ ఉపాధ్యాయులను బదిలీపై పంపించవద్దని ఎంఈఓ ను వేడుకోవడం జరిగిందని, అలాగా కాని పక్షంలో ఇక్కడే ధర్నా చేస్తామని తెలియజేశారు. మంచి ఉపాధ్యాయులను వదులుకోవడం మాకు ఇష్టం లేదని వారన్నారు. ఈ ఇద్దరు ఉపాధ్యాయులు ఎంతో అంకితభావంతో మరియు పిల్లల పట్ల శ్రద్ధతో విద్యాబోధనను నేర్పుతున్నారని మా పిల్లల భవిష్యత్తుకు బంగారబాటు వేస్తారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో చిన్నాపురం గ్రామస్తులు విద్యార్థులు తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# మిస్సింగ్ కేసులపై పోలీసు బాస్ సీరియస్..!

## ప్రతి స్టేషన్ నుంచి రెండు ప్రత్యేక టీంలు

### సబ్ డివిజన్ ఏసిపిల ఆధ్వర్యంలో పూర్వ విచారణ

### మిస్సింగ్ కేసుల్లో దొరకని వాళ్ళ కోసం అన్వేషణ ప్రారంభం



**(మేజర్ న్యూస్, విశాఖ క్రైం)**

విశాఖలో మిస్సింగ్ కేసులపై సూర్య దినపత్రికలో వచ్చిన వార్తా కథనాలకు ప్రభుత్వం స్పందించింది. ఈ కథనాలపై విశాఖ సిపి డాక్టర్ శంఖబ్రత బాగ్చీ తీవ్రంగా స్పందించారు. నగరంలోని ఆయా పోలీస్ స్టేషన్లలో పేరుకుపోయిన పెండింగ్ కేసులపై సిపి ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రతి పోలీస్ స్టేషన్లో అనుభవం గల అధికారులు లేకపోవడంతో పెండింగ్ కేసుల సంఖ్య పెరుగుతున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. ఏరి కోరి మరి తెచ్చి పెట్టుకున్న అధికారులు ముడుపులు వచ్చే కేసులు పట్ల చూపించే శ్రద్ధ ఇతర కేసులు అలాగే పెండింగ్ కేసులపై ఆసక్తి చూపించకపోవడంపై విమర్శలు వస్తున్నాయి. కొందరు స్థానిక రాజకీయ నాయకులు తమ సామాజిక వర్గానికి సంబంధించిన వారిని తమ నియోజకవర్గంలో గల పోలీస్ స్టేషన్లలో పోస్టింగ్లు వేయించుకునేందుకు శ్రద్ధ కనబరుస్తున్నారు. రాజకీయ నేతల అండదండలతో ఎక్కువ ఆదాయం వస్తున్న పోలీస్ స్టేషన్లలో కొందరు అధికారులు అక్కడే ఎక్కువ కాలం ఉండేందుకు ఇష్టపడుతున్నారు.

వారు బదిలీ అయినప్పటికీ రాజకీయ నేతల అండదండలతో తమ బదిలీలను నిలుపుదల చేయించుకుంటున్నారు. ఈ క్రమంలోనే పోలీస్ స్టేషన్లలో ఎక్కువ అవినీతి జరగడానికి దోహదపడుతుంది. కొన్ని పోలీస్ స్టేషన్లు నెల మామూలు తీసుకోవడానికి కూడా వెనుకడుగు వేయడం లేదు. ఎక్కువ ఆదాయం వచ్చే పోలీస్ స్టేషన్లో పోస్టింగ్లు వేయించుకునేందుకు అధికారులు మరింత ఆసక్తి చూపిస్తున్నారు. అంతేకానీ కేసుల పరిష్కార విషయంలో అసలు శ్రద్ధ చూపించడం లేదు. ఈ కారణంగానే అన్ని పోలీస్ స్టేషన్లో సుమారుగా చాలావరకు పెండింగ్ కేసులు ఉండిపోయాయి. పెండింగ్ కేసులకు సంబంధించి సూర్య దినపత్రికలో వరుస కథనాలు రావడంతో అటు ప్రభుత్వం ఈ కథనాలపై తీవ్రంగా స్పందించింది. సిపి కూడా ఈ కథనాలపై ఆరా తీశారు. పోలీస్ అధికారుల నిర్లక్ష్యంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. పెండింగ్ కేసుల పరిష్కారానికి ఏసిపి స్థాయి అధికారి ఆధ్వర్యంలో స్పెషల్ టీమ్స్ ను ఏర్పాటు చేసేందుకు సిద్ధమయ్యారు. మిస్సింగ్ కేసుల్లో దొరకని వాళ్ళ కోసం అన్వేషణ ప్రారంభించారు. ఈ అన్వేషణలో భాగంగా పెండింగ్ కేసులకు సంబంధించి కేసుల పరిష్కారం కోసం తీసుకున్న చర్యల కారణంగా ఒడిశా,తమిళనాడు,తెలంగాణ, కేరళ పలు ప్రాంతాలలకు పోలీసులు వెళ్లినట్లు సమాచారం. ఏళ్ల తరబడి నోచుకోని కేసుల్లో పురోగతి సాధించాలని సిపి పోలీసు అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. పెండింగ్ కేసులో విషయంలో అప్పట్లో పనిచేసిన పోలీస్ అధికారులపై దృష్టి సారించారు. అప్పుడు అధికారుల నిర్లక్ష్యం పై చర్యలు కు రంగం సిద్ధం చేశారు. కొన్ని మిస్సింగ్ కేసులో ఇంకా పూర్తిగా దొరకని ఆనవాళ్ల కారణంగా ప్రతి పోలీస్ స్టేషన్ నుంచి రెండు ప్రత్యేక టీమ్ లను ఏర్పాటు చేశారు. నేరుగా మిస్సింగ్ అయిన వారి బంధువుల ఇంటికి వెళ్లి సబ్ డివిజన్ ఏసీపీ లు విచారణ చేయడం ప్రారంభించారు. మిస్సింగ్ కేసులు చాలావరకు హత్య కేసులుగా మారడంతో అటు ప్రజలు కూడా ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మిస్సింగ్ కేసులు నమోదైన తర్వాత సంబంధిత పోలీస్ స్టేషన్ సిబ్బంది వెంటనే కేసులు నమోదు చేసి ఆ కేసులపై సమగ్రమైన విచారణ చేపడితే మిస్సింగ్ కేసులు ఒక కొలిక్కి వచ్చి ఉండేవి.

పోలీస్ అధికారులు విధులలో చూపిస్తున్న అలసత్వం కారణంగా సంవత్సరాలకు పైగా కొన్ని కేసులు పెండింగ్లో ఉండాల్సి వస్తుంది. ఈ క్రమంలోనే మిస్సింగ్ కేసులు హత్య కేసులుగా మారుతున్నాయి. దీనిపై కూడా సిపి దృష్టి సారించారు. హత్య లకు గురు అవుతున్న కేసుల్లో సీరియస్ యాక్షన్ తీసుకోవాలని పోలీసు అధికారులకు సూచించారు. మరోపక్క మీడియాలో వరుస కథనాలతో రాష్ట్ర వ్యాప్తంగా విశాఖ పోలీసుల తీరు పై అసహనం వ్యక్తమౌతుంది. అన్ని స్టేషన్లో పెండింగ్ లో ఉన్న కేసులు 90 రోజుల్లో కేసులు పరిష్కారం కావాలని అధికారుల కు సీపీ స్పష్టమైన ఆదేశాలు ఇచ్చినట్లు తెలుస్తుంది. సిపి సీరియస్ యాక్షన్ తో అన్ని పోలీస్ స్టేషన్లో ఉన్న పోలీసు అధికారులు పెండింగ్ కేసులపై దృష్టి సారించి పరుగులు పెడుతున్నారు.

## జీవీఎంసీ “ప్రజా సమస్యల పరిష్కార వేదిక”లో 58 వినతులు



**విశాఖపట్నం, మే 26, మేజర్ న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న “ప్రజా సమస్యల పరిష్కార వేదిక”కు 58 వినతులు వచ్చాయని జివిఎంసి అదనపు కమీషనరు డి.వి.రమణమూర్తి పేర్కొన్నారు. సోమవారం ఆయన జివిఎంసి ప్రధాన కార్యాలయం లోని పాత సమావేశ మందిరం లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కమీషనరు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న “ప్రజా సమస్యల పరిష్కార వేదిక” కార్యక్రమానికి జివిఎంసికి సంబంధించి 58 అర్జీలు/ఫిర్యాదులు స్వీకరించడం జరిగిందని తెలిపారు. అందులో ముఖ్యంగా 1వ జోన్ కు 01, 2వ జోన్ కు 09, 3వ జోన్ కు 07, 4వ జోన్ కు 07, 5వ జోన్ కు 10, 6వ జోనుకు 08, 8వ జోన్ కు 03, జివిఎంసి ప్రధాన కార్యాలయానికి 13 ఫిర్యాదులు అందాయని తెలిపారు. అలాగే జివిఎంసి అడ్మినిస్ట్రేషన్ %ఒ% అకౌంట్సు విభాగమునకు 07, రెవెన్యూ విభాగమునకు 09, ప్రజారోగ్య విభాగమునకు 06, పట్టణ ప్రణాళిక విభాగమునకు 25, ఇంజినీరింగు విభాగమునకు 09, మొక్కల విభాగమునకు 01, యుసిడి విభాగమునకు 01 కలిపి మొత్తంగా 58 ఫిర్యాదులు వచ్చాయని తెలిపారు. ఈ ఫిర్యాదులకు సంబంధించిన విభాగాధిపతులు ప్రజలు పెట్టుకున్న అర్జీలను/ఫిర్యాదులను ప్రతి రోజు పరిశీలిస్తూ, నిర్ణీత సమయంలో పరిష్కరించాలని, వచ్చిన అర్జీలపై అధికారులు వెంటనే స్పందించి కార్యాచరణ చేపట్టాలని, ప్రతివారం అదే ఫిర్యాదులు తిరిగి ప్రజలు సమర్పించకుండా ఆయా సమస్యలను నిర్ణీత సమయం లో పరిష్కరించాలని జివిఎంసి అధికారులను అదనపు కమిషనర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ప్రధాన వైద్యాధికారి డా.ఇ.ఎన్.వి.నరేష్ కుమార్, చీఫ్ సిటీ ప్లానరు ఎ.ప్రభాకారరావు, ఎగ్జామినర్ ఆఫ్ అకౌంట్స్ సి. వాసుదేవ రెడ్డి,డిసిఆర్ ఎస్.శ్రీనివాసరావు, ఫైనాన్సు అడ్వైజర్ మల్లికాంబ, పర్యవేక్షక ఇంజనీర్లు సంపత్ కుమార్, కృష్ణారావు, గోవిందరావు, శ్రీనివాసరావు, కె.వి.ఎన్.రవి, పి.వి.వి సత్యనారాయణరాజు,డిడిహెచ్ ఎమ్.దామోదరరావు, యుసిడి పి.ఒ డి.లక్ష్మి, డిపిఓలు ఎం.వీ.డి ఫణి రామ్, ఎల్.సురేష్, సివిఒ డా.ఎన్.కిషోర్, బయాలజిస్ట్ సాంబమూర్తి, స్పోర్ట్స్ డైరెక్టర్ రాజు, ఆర్.ఎఫ్.ఒ హనుమంతరావు తదితరులు పాల్గొన్నారు.

## మరమ్మతులు నిర్వహణ పనులను వేగవంతం చేయండి

### వీఎంఆర్డీఏ కమిషనర్ విశ్వనాథన్



**విశాఖపట్నం, మే 26, మేజర్ న్యూస్:** గురజాడ కళాక్షేత్రం, విఎంఆర్డిఏ బాలల ప్రాంగణం మరమ్మతులు నిర్వహణ పనులు వేగవంతం చేయాలని వి ఎం ఆర్ డి ఏ మెట్రోపాలిటన్ కమిషనర్ విశ్వనాథన్ అధికారులకు ఆదేశించారు. సోమవారం బాలల ప్రాంగణం మరియు గురజాడ కళాక్షేత్రం లలో పర్యటించిన ఆయన ప్రస్తుతం జరుగుతున్న మరమత్తు మరియు నిర్వహణ పనులను నిశితంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని పనులను సాధ్యమైనంత త్వరగా పూర్తి చేయాలని, పరిసరాలు అత్యంత శుభ్రంగా ఉంచాలని అధికారులను ఆదేశించారు. అదేవిధంగా నిర్వహణ గుత్తేదారుకు తగిన మార్పులు, చేర్పులు సూచించారు. ఈ పర్యటనలో కార్యదర్శి మురళీకృష్ణ, పర్యవేక్షక ఇంజనీర్ భవానీ శంకర్, కార్యనిర్వాహక ఇంజినీర్లు రామరాజు, దుర్గా ప్రసాద్, పరిపాలనాధికారి హేమంత్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నాటు సారాయి రహిత గ్రామాలుగా తయారు చేయడమే ధ్యేయం




**విజయనగరం, మే 26: మేజర్ న్యూస్:** కొత్తవలస మండలంలో గల రామలింగాపురం ముసిరాం అప్పన్నదరపాలెం చిన్నమన్నపాలెం గ్రామాలను సంపూర్ణ నాటు సారాయి రహిత గ్రామాలుగా తయారు చేయడమే ధ్యేయమని ఎక్సైజ్ సర్కిల్ ఇన్స్పెక్టర్ జిఎస్ నాయుడు తెలిపారు. ఈ మేరకు సోమవారం పలు గ్రామాల్లో నాటు సారాయి త్రాగడం వల్ల జరిగే అనర్థాలు గురించి అవగాహన కార్యక్రమాలను నిర్వహించారు ఇందులో భాగంగానే రామలింగాపురం గ్రామంలో సర్కిల్ ఇన్స్పెక్టర్ జిఎస్ నాయుడు. అప్పన దొరపాలెంలో ఎస్సై రమ్యశ్రీ నేతృత్వంలో ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ క్రమంలోనే ఆయా గ్రామాలలో గ్రామ కమిటీల సమక్షంలో సారా రహిత గ్రామాలుగా తయారు అవ్వాలని పిలుపునిచ్చారు నిరంతరం ఆయా గ్రామాలను పర్యవేక్షిస్తూ నాటు సారాయి వలన కలిగే దుష్ప్రభావాలను తెలుపుతూ దానికి బానిసైన వారి వివరాలను సేకరించి రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకుని ఏర్పాటు చేసిన నవోదయం 2.0 కార్యక్రమంలో భాగంగా వారిని పునరావాస కేంద్రాలకు తరలించి వారిని ఈ మహమ్మారి నుండి దూరంగా ఉండే విధంగా తయారు చేస్తామన్నారు . నాటు సారాయి అమ్మిన తయారుచేసిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ సర్కిల్ ఇన్స్పెక్టర్ జిఎస్ రాజశేఖర్ నాయుడు, ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ ఎస్సైలు. విఎన్ రాజు , ఎన్ రమ్యశ్రీ మరియు సిబ్బంది. ఆయా గ్రామ ప్రజలు పాల్గొన్నారు

## రాజకీయాలకతీతంగా వైద్య సేవలందిస్తాం...!

### పేర్ని నానీ వ్యాఖ్యలపై ప్రభుత్వ వైద్యుల సంఘం ఖండన

**విశాఖపట్నం, మే 26, మేజర్న్యూస్ :** మాజీ మంత్రి పేర్ని ఇటీవల ప్రభుత్వ వైద్యులపై చేసిన వ్యాఖ్యలపై ప్రభుత్వ వైద్యుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ వివి నారాయణ రావు, ప్రధాన కార్యదర్శి డాక్టర్ బాబ్జీ శ్యామ్ కుమార్ ఖండిరచారు. ఈ మేరకు సోమవారం వారు ప్రకటన విడుదల చేశారు. వైద్యులు అలసత్వంగా ఉంటే అందుకు సంబంధించిన ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేయాలని అంతే కానీ నోటికొచ్చినట్టు ఇష్టానుసారంగా మాట్లాడితే ఊరుకునేది లేదని హెచ్చరించారు. వైద్యులను సనాతన ధర్మంలో వైద్యో నారాయణో హరి అనే వారని అలాంటి వారిని ప్రజా ప్రతినిధులుగా ఉన్న వారు వ్యక్తిగత దూషణలు, దుర్భాషలతో దూషించడం సరికాదన్నారు. విద్యాధికులపై మాజీ మంత్రులే అలా కించపరచడం సమాజ దృష్టిలో వైద్యులను అపరాధులుగా చిత్రీకరించడం భవిష్యత్ తరాలకు మంచిది కాదని గ్రహించాలని పిలుపునిచ్చారు.

## దేవాలయం పునర్నిర్మాణంపై సమావేశం




**బొబ్బిలి, మే 26: మేజర్ న్యూస్:**బొబ్బిలి పట్టణపరిధి 23 వార్డు రామందొరవలస గ్రామంలో సమరసత సేవా ఫౌండేషన్ ఆద్వర్యంలో దేవాలయం పునర్నిర్మాణం గూర్చి సమావేశం నిర్వహించడమయినది దేవాలయకేంద్రంగా వారంవారం భజన సత్సంగం సామూహికహారతి ఇలాంటి కార్యక్రమాలు చేస్తూనే ధర్మాన్ని రక్షించేందుకు గ్రామస్థులు మరియు యువత కలసి రావాలని డివిజన్ ధర్మప్రచారక్ ధూపంవాసు అన్నారు ఈకార్యక్రమంలో వేణుమాధవ్జి కన్నారావు విష్ణువర్ధన్ తౌడు తదితరులు పాల్గొన్నారు.

## ఏజెన్సీలో ప్రత్యేక డీఎస్సీ ద్వారా ఉపాధ్యాయ పోస్టులు భర్తీ చేయాలి



**సీతంపేట, మే 26, మేజర్ న్యూస్:** ఏజెన్సీ లో ఉపాధ్యాయ పోస్టులు ప్రత్యేక డి ఎస్ సి ద్వారా భర్తీ చేయాలని సీతంపేట ఆ దివాసీ జాయింట్ ఏక్షన్ కమిటీ డిమాండ్ చేసింది. సోమవారం సీతంపేట బాలుర ఆశ్రమ పాఠశాల ప్రాంగణం నుండి ఐటిడిఏ వరకూ జాయింట్ ఏక్షన్ కమిటీ ఆధ్వర్యంలోడిమాండ్లు తో కూడిన ప్లస్ కార్డులుతో బారీ శాంతియుత ర్యాలీ నిర్వహించారు. జి ఓ నెంబర్ 3 ప్రత్యామ్నాయం గా ప్రత్యేక జిఓ ను తెచ్చేందుకు రాష్ట్ర కూటమి ప్రభుత్వం కృషి చేయాలని కోరారు. అలాగే ఐటీడిఏ లో అన్ని శాఖలు ఖాలీ పోస్టులను గిరిజన అభ్యర్థులు చే భర్తీ చేయాలన్నారు. మెగా డి ఎస్ సి లో షెడ్యూల్డ్ ఉపాధ్యాయ పోస్టులు ను మినహాయించాలని కోరారు ఐటి డి ఏ వద్ద కొద్ది సేపు బై టాయి ంచి తమ డిమాండ్స్ పై నిన్నదించారు. అనంతరం జిల్లాకలెక్టర్ ఏ శ్యామ్ ప్రసాద్, ఐటీ డి ఏ పీఓ యస్వంత్ కుమార్ రెడ్డి లకు వినతి పత్రం అందించారు. మీ డిమాండ్స్ ను ప్రభుత్వం దృష్టికి తీసికెళ్తానని కలెక్టర్ హామీ ఇచ్చా రని జెఏసి నాయకులు తెలిపారు.ఈ కార్యక్రమం లో ఆదివాసి జాయింట్ యాక్షన్ కమిటీ అధ్యక్షులు, బిడ్డిక శ్రీనివాసరావు, ఉపాధ్యక్షులు సవర చిరంజీవిలు,కార్యదర్శులుబిడ్డికఉమామహేశ్వరరావు, కొండగొర్రి భాస్కరరావు,బిజ్జిక రామ్మోహన్రావు, బిడ్డిక రామారావు,సవర గంగారావు, సమర సింహాచలం(జాన్ పాస్టర్)పాలక పురుషోత్తం, ఎస్టి యు అధ్యక్షులు,కుండంగి ప్రమోద్,బిడ్డిక అప్పారావు,తోయిక తిరుమలరావు, గేదెల జనార్ధన రావు, అడ్డాకుల బాబురావు,అరిక గణేష్,కుండంగి సింహాచలం,నిమ్మక తిరుపతిరావు, బిడ్డిక తిరుపతిరావు, నిమ్మక కృష్ణ, నిమ్మక హరి ప్రసాద్(చంటి),కొండగొర్రి వినోద్, మూటక రవి, కూరంగి వెంకి నాయుడు, ఆరిక సుందర రావు,కూరంగి శ్రీను, నిమ్మక కాంతారావు,ఆరిక కళావతి, సవర లక్ష్మివివిధ సంఘాల నాయకులు, ప్రజా ప్రతినిధులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## పాఠశాలలు, వసతి గృహాల ఆవరణలను పరశుభ్రంగా ఉంచాలి



**గుమ్మలక్ష్మీపురం, మే 26, మేజర్ న్యూస్:** మండలంలో ఉన్న పలు గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలలు, వసతి గృహాలు, గిరిజన గురుకుల పాఠశాలలు మరియు ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ పాఠశాలలు ఆవరణలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని కురుపాం జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ మరియు మండల న్యాయ సేవా సమితి ఛైర్మన్ జే. సౌమ్య జోసిఫిన్ సంబంధిత పాఠశాలల ప్రిన్సిపాల్స్, హెడ్మాస్టర్లను ఆదేశించారు. సోమవారం ఆమె మండలంలో ఉన్న పలు గిరిజన సంక్షేమ వసతి గృహాలు ఆశ్రమ పాఠశాలలో గిరిజన గురుకుల పాఠశాలలు ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ పాఠశాలలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె ఆయా పాఠశాలలకు చెందిన ప్రిన్సిపాల్, ప్రధానోపాధ్యాయులకు, వార్డెన్లకు పాఠశాలల ఆభరణాలను గురించి తగు సూచనలు చేశారు. పాఠశాలలో తెరిచేలోపు అన్ని పాఠశాలలకు చెందిన ఆవ రణలను పరిశుభ్రంగా ఉంచాలన్నారు. అలాగే పిల్లలకు బండి పెడుతున్న వంటసాలలను పరిశీలించి పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఆదేశించారు. పాఠశాలల ఆవరణలు పరిశుభ్రంగా ఉంటేనే పిల్లలు పాఠశాలలకు వచ్చేందుకు ఇష్టపడతారని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి బి.చంద్రశేఖర్, ఏపీ టీ డబ్ల్యూ ఆర్ (పి టి జి) బాలికల పాఠశాల ప్రిన్సిపాల్ కే.సురేష్, ఎలివింగ్పేట సబ్ ఇన్స్పెక్టర్ బి. శివప్రసాద్, కోర్టు సిబ్బంది కే. మంగరాజు, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ సూర్యపీఠంలో ఆరుణకేతుక హోమములు



**పార్వతీపురం, మే 26, మేజర్ న్యూస్ :**స్థానిక శ్రీ సూర్య పీఠంలో మిత్ర రవి సూర్య భాను ఖగ పూష హిరణ్యగర్భ మరీచి ఆదిత్య సవితృ అర్క భాస్కర ద్వాదశాదిత్య సహిత ఆదిత్య పంచాయతన ప్రీతికరంగా సౌరదీక్షలో సప్తసూర్య నమస్కాం మలు, ఆరుణకేతుక హెూమములు రుద్రమన్యుసూక్త సకలదేవతా మంత్రహవనములు సౌరయాగ శాలలో నవనాగార్చనలు నవగ్రహ మఖములు జరిగాయి.ఈ కార్యక్ర మము అశేషశేముషీనిధి బ్రహ్మశ్రీ వేమకోటి నరహరి శాస్త్రి అధ్వర్యంలో వేమకోటి వివేకానంద శర్మ, దా.ఉమామహేశ్వర శర్మ, కేశవ శర్మ, మా.ఆదిత్య శర్మ, భమిడిపాటి జ్యోతిస్వరూ శర్మ, వైద్యభూషణ షణ్ముఖ శర్మ, పెనుమళ్ళ కుమార్ శర్మ , గోడ భరద్వాజ శర్మ, టి.రామక్రిష్ణ శర్మ వైదిక సహకారం అందించారు.ఈ కార్యక్రమం లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## తల్లి, కొడుకు అదృశ్యం



**సీతానగరం, మే 26, మేజర్ న్యూస్ :** మండలంలో ఇంట్లో తగుపడి తల్లి కొడుకును తీసుకునీ ఇంట్లోంచి వెళ్లిపోయిన సంఘటన చోటుచేసుకుంది. ఈ సంఘటనపై ఎం రాజేష్ అందించిన వివరాలు ప్రకారం అంటి పేట గ్రామానికి చెందిన సారిపల్లి జ్యోతి ఈనెల 23న తన తల్లి కోట సత్యవతితో గొడవపడి కుమారుడు సంజయ్ తీసుకొని ఇంట్లోంచి వెళ్లిపోవడం జరిగింది అప్పటినుండి కుటుం బీకులు వెతుకుతున్న కనపడక పోవడంతో సోమవారం నాడు సీతానగరం పోలీస్ స్టేషన్కు ఫిర్యాదు చేయడం జరిగింది , వారి ఆచూకీ లభించలేదని దాని పై తగు చర్య తీసుకొని వారిని కనిపెట్టవలసినదిగా కోరుతూ ఆమె తల్లి పిర్యాదు ఇవ్వడం జరిగిందని ఈ ఫిర్యాదు పై కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామని ఎవరికైనా వాళ్ళ యొక్క ఆచూకీ లభించిన యెడల 9121109457కి సమాచారం ఇవ్వాలని తెలిపారు.




## సమస్యల పరిష్కారానికి చొరవ చూపాలి: కలెక్టర్ శ్యామ్ ప్రసాద్




**సీతంపేట, మే 26, మేజర్ న్యూస్:** పిజే ఆర్ ఎస్ లో గిరిజనులు ఇచ్చిన వినతులు పరిష్కారానికి అధికారులు చొరవ చూపాలని జిల్లా కలెక్టర్ ఏ శ్యామ్ ప్రసాద్ అధికారులు కు ఆదేశించారు.సీతంపేట ఐటిడిఏలో జిల్లా కలెక్టర్ ఏ.శ్యామ్ ప్రసాద్ అధ్యక్షతన సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని ఐటీడీ ఏ సమావేశ మందిరంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గిరిజన ప్రజలు తమ సమస్యలపై వినతి పత్రాలను సమర్పించుకున్నారు. పెద్దూరు గ్రామానికి చెందిన హిమరక రవిబాబు గ్రామానికి మంచినీటి వాటర్ ట్యాంక్ మంజూరు చేయాలని వినతిపత్రం సమర్పించారు. గడిగుడ్డి గ్రామానికి చెందిన సవర లక్కాయి ఆయిల్ ఇంజన్ మంజూరు చేయాలని వినతిపత్రం సమర్పించారు. బంబడుగూడ గ్రామానికి చెందిన సవర బాలరాజు 1బి అడంగల్ ఇప్పించాలని వినతిపత్రం సమర్పించారు.బాసి గిట్టంగి గ్రామానికి చెందిన జన్ని గౌరమ్మ నూతన గృహం మంజూరు చేయాలని వినతిపత్రం సమర్పించారు. దిబ్బగూడ గ్రామానికి చెందిన ఎజ్జు సన్యాసి ఉపాధి హామీ పథకం ద్వారా భూమి అభివృద్ధి చేయాలని వినతిపత్రం సమర్పించారు.గాటి గుమ్మడ గ్రామానికి చెందిన రమేష్ సిసి రోడ్డు మంజూరు చేయాలని వినతి పత్రం సమర్పించారు.చీడిమానుగూడ గ్రామానికి చెందిన సవర విజయకుమార్ గ్రామానికి బోరు మంజూరు చేయాలని వినతిపత్రం సమర్పించారు. జేపీ బూర్జగూడ గ్రామానికి చెందిన ఎస్ చందర్రావు ఇటీవల పిడుగుపాటుకు గురై మృతి చెందిన వ్యక్తికి పరిహారం ఇప్పించాలని వినతిపత్రం సమర్పించారు.చాపరాయిగూడ గ్రామానికి చెందిన సవర బింతో కుట్టు మిషన్ ఇప్పించాలని వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో ఐటీ డి ఏ పీఓ యస్వంత్ కుమార్ రెడ్డి, ఐటిడిఏ ఏపీవో జి.చిన్నబాబు, ఉపాధి హామీ పీడీ రామచందర్రావు, ఈఈ రమాదేవి,డిప్యూటీ డి ఈ సింహా చలం, డిడి అన్నదొర, పీహెచ్ఓ వెంకట గణేష్, డిప్యూటీ డిఇఓ ప్రసన్న కుమార్ , వెలుగు ఏపీడి శ్రీహరి, తహసీల్దార్ అప్పలరాజు, ఎం పిడిఓ బి బి మిశ్రా, ఏటిడబ్ల్యూ ఓ మంగవేణి, సిడి పీఓ రంగలక్ష్మి, ఆర్ డబ్ల్యూ ఎస్ ఏ ఈ సత్యం, పంచాయతీ సెక్రటరీ రామకృష్ణ తదితర అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## భవిత కేంద్రాలను వినియోగించుకోవాలి



**నెల్లిమర్ల, మే 26, మేజర్ న్యూస్:** నెల్లిమర్ల మండల కేంద్రంలో ఉన్న భవిత కేంద్రంలో దివ్యాంగ చిన్నారులను చేర్పించా లని సహిత విద్య ఉపాధ్యాయులు బెల్లాన అప్పలనాయుడు, పురుషోత్తం నాయుడు కోరారు. మండలంలోని తాళ్లపూడి పేట, చంద్రంపేట, కొండవెలగాడ గ్రామాల్లో 2025-26 సంవత్స రానికి సంబంధించి సోమవారం సర్వే నిర్వహించారు. చిన్నారుల తల్లిదండ్రులను కలిసారు. సమగ్ర శిక్ష ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న భవిత కేంద్రంలో ప్రభుత్వం అందిస్తున్న సౌకర్యాలను వివరిం చారు.



## సర్కారు నిబంధనల కొర్రీలతో తప్పని తిప్పలు: చిన్నారావు



**గుమ్మలక్ష్మీపురం, మే 26, మేజర్ న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం అందజేసే బియ్యం కార్డు (రైస్ కార్డు) లు మంజూరు నకు, మార్పు చేర్పులకు ప్రస్తుతం ప్రభుత్వం విధించిన నిబంధనల కొర్రీలను తక్షణమే తొలగించి చర్యలు చేపట్టాలని కురుపాం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ కో అడ్డాకుల చిన్నారావు డిమాండ్ చేశారు. సోమవారం ఆయన గుమ్మలక్ష్మీపురంలో విలేకరులతో మాట్లాడుతూ, బియ్యం కార్డు కావాలంటే పెళ్లి కార్డు, వివాహ ధ్రువీకరణ పత్రం, తప్పనిసరి అంటూ సచివాలయం సిబ్బంది శాసిస్తూ ఉండడం మూలాన, ఏమి పాలు పోక బియ్యం కార్డు దారులు తలలు పట్టుకొంటున్నారన్నారు. గిరిజన ప్రాంతాలలో ముఖ్యంగా పేదల్లో వివాహ ధ్రువీకరణ పత్రాలు ఉండవనీ, వెరసి నిరక్షరాస్యత, అవగాహన లేమితో సమస్యలు మరింత జటిలంగా ఉన్నాయన్నారు. ఎన్నో ఏళ్లుగా పెళ్ళి, పిల్లలు కని, ఉమ్మడి కుటుంబాల నుంచి విడిపోతు.. వేరువేరు కుటుంబాలుగా బ్రతుకుదలచుకుంటూ, కొత్త రైస్ కార్డుల కొరకు, సభ్యుల తొలగింపు లేదా జోడింపు వంటి సమస్యలతో దరఖాస్తు చేసుకుంటున్న వారే ఎక్కువ ఉన్నారని ఆయన తెలిపారు. వీరందరికీ ప్రభుత్వము, ప్రభుత్వ అధికారులు విధించిన నిబంధనలతో తిప్పలు తప్పడం లేదని ఆయన పేర్కొన్నారు. దీనికి తోడు ' సర్వర్ ' మొరాయింపుతో రోజుల తరబడి పిల్లాపాపలతో సంబంధిత సచివాలయాల చుట్టూ తిరుగక తప్పడం లేదని వాపోయారు. ఈ అపరిస్కృత సమస్యల దృష్ట్యా, సంబంధిత ప్రభుత్వ అధికారులు ప్రస్తుత నిబంధనలను సవరిస్తూ.. నిర్దిష్టమైన ఆదేశాలను జారీ చేస్తూ సత్వరమే బియ్యం కార్డుదారుల సమస్యలకు పరిష్కారం చేపట్టాల్సిందిగా చిన్నారావు కోరారు.

## నేటి నుండి గ్రామ స్థాయిలో యోగాంధ్ర పోటీలు



**పార్వతీపురం, మే 26, మేజర్ న్యూస్ :** యోగాంధ్ర మాసోత్సవాలలో భాగంగా గ్రామ స్థాయిలో పెద్ద ఎత్తున వివిధ పోటీలు నిర్వహిస్తున్నట్లు జాయింట్ కలెక్టర్ ఎస్ ఎస్ శోభిక తెలిపారు. ఈ మేరకు సోమవారం ఉదయం జిల్లా, మండల స్థాయి అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. గ్రామ, మండల, జిల్లా స్థాయిలలో యోగ పోటీలు ఉంటాయని, ఇందులో విజేతలను రాష్ట్ర స్థాయికి పంపించడం జరుగుతుందని అన్నారు. 10 నుండి 19 సంవత్సరాల మధ్య వయస్సు గల వారికి, 20 నుండి 35 మధ్య వయస్సు గల వారికి, 35 సంవత్సరాలు పైబడిన వారికి మూడు కేటగిరీలలో పోటీలు నిర్వహిస్తున్నట్లు ఆమె వివరించారు. వివిధ యోగ ఆసనాల పోటీలు ఉంటాయని, ప్రతి ఒక్కరూ పోటీల్లో ఉత్సాహంగా పాల్గొని తమ ప్రతిభ మేరకు యోగా చేయవచ్చని పిలుపునిచ్చారు. జిల్లా విద్యా శాఖ అధికారి పోటీలను సమన్వయం చేయాలని ఆమె ఆదేశించారు. జిల్లాలో పెద్ద ఎత్తున యోగాంధ్ర మాసోత్సవాలను నిర్వహించుటకు ప్రణాళికలు రూపొందించామని అన్నారు. రోజు వారిగా వివిధ ప్రాంతాల్లో యోగ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, ప్రతీ ఒక్కరూ ఇందులో పాల్గొన వచ్చని ఆమె పేర్కొన్నారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిని జిల్లా నోడల్ అధికారిగా నియమించడం జరిగిందని చెప్పారు. జిల్లా వ్యాప్తంగా జరిగే కార్యక్రమాలను సమన్వయం చేసుకోవాలని ఆమె అన్నారు. ప్రతి రోజూ జరిగే కార్యక్రమాలను సంబంధించిన పోర్టల్ లో అప్లోడ్ చేయాలని ఆమె ఆదేశించారు. గ్రామ, మండల స్థాయిలో యోగా శిక్షకులను నమోదు చేయాలని మండల పరిషత్ అభివృద్ధి అధికారులను జాయింట్ కలెక్టర్ ఆదేశించారు. శిక్షకుల వివరాలు సంబంధిత పోర్టల్ లో నమోదు చేయాలని అన్నారు. యోగాంధ్రను జిల్లాలో విజయవంతంగా పూర్తి చేయుటకు ప్రజల భాగస్వామ్యం ఉండాలని జాయింట్ కలెక్టర్ అన్నారు. ప్రతి ఒక్కరూ యోగాంధ్ర వెబ్ సైట్ ద్వారా పెద్ద ఎత్తున నమోదు కావాలని పిలుపునిచ్చారు. యోగ అద్భుతమైన కార్యక్రమమని, ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయని ఇటువంటి కార్యక్రమంలో భాగస్వామ్యం కావడమే కాకుండా ఆరోగ్య సంరక్షణకు నాంది కాగలదని అన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో పార్వతీపురం ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి మరియు పార్వతీపురం సబ్ కలెక్టర్ అశుతోష్ శ్రీవాస్తవ, సీతంపేట ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి మరియు పాలకొండ సబ్ కలెక్టర్ సి యశ్వంత్ కుమార్ రెడ్డి, జిల్లా రెవిన్యూ అధికారి కె హేమలత, ఇతర జిల్లా అధికారులు, మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, మండల విద్యా శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## జంఝావతి పూర్తి కావాలని కృష్ణా నదిలో జలహారతి



**గుమ్మలక్ష్మీపురం, మే 26, మేజర్ న్యూస్:** పార్వతీపురం మన్యం జిల్లాలోని కొమరాడ మండలం, రాజ్యలక్ష్మీపురం వద్దగల జంఝావతి ప్రాజెక్టు పూర్తి కావాలని కోరుతూ సోమవారం విజయవాడలోని కృష్ణా నదిలో ఉత్తరాంధ్ర చెరువుల పరిరక్షణ సమితి వ్యవస్థాపక అధ్యక్షులు, జంఝావతి సాధన సమితి కార్యాచరణ కన్వీనర్ మరిశర్ల మాలతి కృష్ణమూర్తి జల హారతి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఐదు దశాబ్దాలుగా పూర్తిస్థాయి పనులకు నోచుకోని జంఝావతి ప్రాజెక్టు పూర్తి కావాలని కోరుతూ ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా కృష్ణా నదిలో గంగమ్మ తల్లికి పుష్పాభిషేకంతో పాటు జల హారతి కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమం ఈనెల 30న జంఝావతి నదిలో చేపట్టబోయే జల హారతి కార్యక్రమానికి సంఘీభావంగా చేపట్టడం జరిగిందన్నారు. అలాగే ఉత్తరాంధ్ర చెరువుల పరిరక్షణ సమితి ప్రతినిధులు, సభ్యులు ఈ నెల 30న ఉత్తరాంధ్రలోని వారికి అందుబాటులో ఉన్న జలాశయాలలో జలహారతి కార్యక్రమాన్ని చేపట్టాలని పిలుపునిచ్చారు. గత ఐదు దశాబ్దాలుగా పూర్తికాని జంఝావతి ప్రాజెక్ట్ నిర్మాణాన్ని పూర్తి చేయడమే లక్ష్యంగా భవిష్యత్ కార్యాచరణ ప్రకటించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమానికి ఎటువంటి భేదాభిప్రాయాలు లేకుండా రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాలు, రైతులు, రైతు కూలీ సంఘాలు పాల్గొవాలని పిలుపునిచ్చారు.

## పర్యాటక అభివృద్ధికి కృషి : కలెక్టర్



**సీతంపేట మే 26 మేజర్ న్యూస్:** సీతంపేట ఏజెన్సీ ప్రాంతంలో పర్యాటకంగా అభి వృద్ధి చేయుటకు అన్ని చర్యలు తీసుకుంటున్నామని జిల్లా కలెక్టర్ ఏ.శ్యాంప్రసాద్ అన్నారు. సోమ వారం ఆయన ఎన్టీఆర్ అడ్వెంచర్ పార్కును పరిశీలించారు. పార్కులో గిరి గ్రామదర్శిని మరియు వాటర్ స్పోర్ట్స్ వంటివి ఏర్పాటు చేయుటకు చర్యలుతీసుకుంటున్నా మన్నారు . ఈ సందర్భంగా గిరి గ్రామదర్శిని ఏర్పాటుకు అనువైన స్థలాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గిరిజనుల సంస్కృతి సాంప్రదాయాలు ఉట్టిపడేలా గిరి గ్రామాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా గిరి గ్రామం ఏర్పాటుపై అధికారులకు పలు సూచనలు చేశారు.అదే విధంగా పిల్లలు, యువతను ఆకర్షించేలా వాటర్ స్పోర్ట్స్ లు అభివృద్ధి చేయనున్నట్లు తెలిపారు. వాటర్ స్పోర్ట్స్ లో స్లైడ్స్, స్విమ్మింగ్ పూల్, రెయిన్ డాన్స్ వంటివి ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐటిడిఎ పీవో సి.యశ్వంత్ కుమార్ రెడ్డి, ఏపీవో జి.చిన్నబాబు, డిడి అన్నదొర, ఈఈ రమాదేవి,డి ఈ సింహాచలం, ఉపాధి హామీ పీడీ రామచంద్రరావు, ఇతర అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## జీలుగ, కట్టెల సాగుతో భూమి సారవంతం

**రామభద్రపురం, మే 26, మేజర్ న్యూస్:** మండలంలో గత రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలకు రైతులు జీలుగ, కట్టెలు, పిల్లిపెసర విత్తనాలు నాటడంతో భూమి సారవంతం అవుతు ందని వ్యవసాయాధికారి వి. వెంకటయ్య తెలిపారు. మండల వ్యవసాయ కార్యాలయంలో సోమవారం విలేఖర్లతో మాట్లాడుతూ దీనివలన నాణ్యమైన పంటల ఉత్పత్తితోపాటు అధిక దిగుబడ లు కూడా సాధించవచ్చునన్నారు. రూ.650ల రాయితీతతో 10 కేజీల విత్తనం అందిస్తున్నామని రైతులు దీనిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ ఖరీఫ్ సీజన్లో రైతులు మంచి ఫలితాలు సాధిస్తారన్నారు.

## రేషన్ పంపిణీ వాహనాల రద్దుతో వేలాది కుటుంబాలు రోడ్డున పడ్డాయి: కుమార్



**పార్వతీపురం, మే 26, మేజర్ న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం ఇంటింటికి రేషన్ పంపిణీ చేసే వాహనాలు ఎండియు విధానాన్ని రద్దు చేయడం ద్వారా 20 వేల కుటుంబాలు రోడ్డున పడతాయని కాబట్టి ఆ నిర్ణయాన్ని ప్రభుత్వం వెనక్కి తీసుకోవాలని కోరుతూ ఎఐటియుసి పార్వతీపురం మన్యం జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్వీఎస్ కుమార్ ఆధ్వర్యంలో సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఐటిడిఎ పిఓ మరియు సబ్ కలెక్టర్ అశుతోష్ శ్రీ వాస్తవ్ కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా కుమార్ మాట్లాడుతూ ఎఐటియుసి రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా నేడు రాష్ట్ర ప్రభుత్వానికి ఇంటింటికి రేషన్ పంపిణీ చేసే వాహనాలు ఎండియు విధానాన్ని రద్దు చేయడం ఆపాలని కోరుతూ అన్ని జిల్లా కేంద్రాల్లో జిల్లా కలెక్టరు ద్వారా వినతులు అందచేస్తున్నామని తెలిపారు. రేషన్ పంపిణి చేసే వాహనాల ద్వారా రాష్ట్రంలో 20 వేలు కుటుంబాలు బ్రతికేవని అయితే ప్రస్తుతం కూటమి ప్రభుత్వం ఆకుటుంబాలను రోడ్డు పాలు చేసే విధంగా ఇటీవల ప్రభుత్వం నిర్ణయాన్ని ప్రకటించిందని దీనిని ఆపాలని డిమాండ్ చేస్తూన్నామని దీనికి మద్దత్తుగా ఎఐటియుసి పూర్తిగా సహకరిస్తుందని రాష్ట్ర ప్రభుత్వానికి దీనిపై ఒక నివేదిక ఇచ్చే విధంగా అన్ని జిల్లా కేంద్రాల్లో జిల్లా కలెక్టరు ద్వారా తెలియచేస్తున్నమని మానవతా దృష్టితో మరల వారిని గతంలో మాదిరిగానే నడిపించాలని కోరుతున్నామన్నారు. కార్యక్రమంలో ఎం. గౌరీశంకర్రావు, బి. ధనుంజయ, ఎం. కామేశ్వరరావు, కిమిడి అనంత్, చింతాడ రాజు, బోరబంద పైడిరాజు, వంగపండు నరేష్, గుడ్ల లోకేష్, జంజేటి ప్రసాద్, అంబటి శేఖర్, కాగాపు రామన్నదొర, పెళ్ళాం శ్రీనివాసరావు, సంపంగి లక్ష్మునాయుడు, చందక మహేష్ పాల్గొన్నారు.

## వేసవి శిక్షణ శిబిరాన్ని విద్యార్థులు వినియోగించుకోవాలి



**గరుగుబిల్లి, మే 26, మేజర్ న్యూస్:** మండల కేంద్రంలోని శాఖా గ్రంధాలయంలో నిర్వహిస్తున్న వేసవి శిక్షణ శిబిరం కార్యక్రమంను విద్యార్థులు వినియోగించుకోవాలని మండల కేంద్రం శాఖ గ్రంధాలయం నిర్వాహకులు నల్ల మధుసూదనరావు వెల్లడించారు.శాఖ గ్రంధాలయంలో నిర్వహిస్తున్న వేసవి శిక్షణ శిబిరం కార్యక్రమంలో భాగంగా సోమవారం విద్యార్థులకు ఆటల పోటీలు నిర్వహించారు.అదే విధముగా విద్యార్థులకు కథలు చెప్పడం, స్పోకెన్ ఇంగ్లీష్ ,ఇంగ్లీష్ గ్రామర్ , తెలుగు గ్రామర్,క్విజ్ పోటీలు, నిర్వహించారు. అనంతరం గ్రంథాలయ నిర్వహకులు మధుసూదన రావు మాట్లాడుతూ వేసవి శిక్షణ శిబిరంను రాష్ట్ర పౌర గ్రంథాలయ శాఖ సంచాలకులు ఎ కృష్ణమోహన్ ఉత్తర్వులు మేరకు, ఉమ్మడి విజయనగరం జిల్లా గ్రంధా లయ సంస్థ కార్యదర్శి బోనెల లక్ష్మీ ఆదేశాలు మేరకు మండల కేంద్రం లోని శాఖా గ్రంధాలయంలో నిర్వ హించడం జరుగుతోందని తెలిపారు.వేసవి శిక్షణ శిబిరంకు మండల పరిషత్ ప్రాథమిక ఉన్నత పాఠశాలకు చెంది న విద్యార్థులతో పాటు, జిల్లా పరి షత్ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థులు పాల్గొంటున్నారని పేర్కొన్నారు.ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు నుంచి జూన్ ఆరవ తేదీ వరకు వేసవి శిక్షణ శిబిరమును గ్రంథాలయంలో నిర్వహించడం జరుగుతుందని వెల్లడించారు.వేసవి శిక్షణ శిబిరంలో విద్యార్థులకు కథలు వినుట, పుస్తక పఠనం, పుస్తక సమీక్ష ,ఆటల పోటీలు తదితర కార్యక్రమాలను ప్రతిరోజు ఉదయం ఎనిమిది గంటల నుండి మధ్యాహ్నాం 12 గంటల వరకు నిర్వహించడం జరుగుతుం దని తెలిపారు.ఈమేరకు వేసవి శిక్షణ శిబిరమును విద్యార్థులు సద్వి నియోగం చేసుకోవాలని శాఖా గ్రంధాలయం నిర్వాహకులు మధుసూదన రావు పేర్కొన్నారు.

## మానసిక ప్రశాంతతకు యోగా



**సీతంపేట, మే 26, మేజర్ న్యూస్:** ఐటీ డి ఏ పరిధి లో మండల సమాఖ్యకా ర్యాలయ ప్రాంగాణంలో యోగా గురువువెంకటేశ్వర రావు ఆధ్వర్యంలో సోమవారం యోగ కార్యక్రమం చేపట్టారు ఈసందర్బంగా ఐటీడీ ఏ పీఓ యస్వంత్ కుమార్ రెడ్డిమాట్లాడు తూ యోగా మానసిక ప్రశాంతతకు దోహద పడుతుందన్నారు. ఏ పీఓ చిన్న బాబు, డి ఆర్ డి ఏ పీడీ రామచెంద్రరావు ఎంపీడీఓ బిబి మిశ్రా, ఏపీఎంలు, ఎన్ ఆర్ జి ఎస్ ఏపిఏపీఓ లు సీసీలు, విఓవి ఎస్ లు పాల్గొన్నారు.

## పరిసరాలు పరిశుభ్రంకు చర్యలు చేపట్టిన ఎల్లమునాయుడు



**గరుగుబిల్లి, మే 26, మేజర్ న్యూస్:** మండల పరిధిలోని పెద్దూరు గ్రామ పంచాయతీలో పరిసరాలు పరిశుభ్ర తకు గ్రామపంచాయతీ సర్పంచ్ నారాయణమ్మ, ఉప సర్పంచ్ తెర్లి ఎల్లమునాయుడుల ఆధ్వర్యంలో అవసరమైన చర్యలు చేపడుతున్నారు.ఈమేరకు ప్రధాన వీధితో పాటు ఆయా వీధులలో చెత్తచెదారం రహదారిపై లేకుండా ఉండేలా అవస రమైన చర్యలు చేపట్టడం జరిగిందని గ్రామపంచాయతీ సర్పంచ్ మచ్చ నారాయణమ్మ, ఉపసర్పంచ్ తెర్లి ఎల్లమునాయుడులు తెలిపారు. ప్రస్తుతం గ్రామంలోని ఆయా వీధుల లో పరిసరాలు పరిశుభ్రం చేసిన అనంతరం కాలువల్లో బ్లీచింగ్ , ఫినాయిలు వేయించడం జరుగు తుందని పేర్కొన్నారు.గ్రామ పంచా యతీలో వ్యాధులు ప్రబలకుండా ఉండేందుకు మరియు దోమల నివారణకు గ్రామంలోని ప్రధాన వీధితో పాటు ఆయా వీధుల్లోని కాలువల్లో పూడికలు తొలగించేం దుకు అవసరమైన చర్యలు చేపడు తున్నామని పేర్కొన్నారు.గ్రామ పంచాయతీ పరిధిలో పలుచోట్ల ఉన్న పిచ్చిమొక్కలను తొలగించేం దుకు చర్యలు చేపడుతున్నామని ఉప సర్పంచ్ ఎల్లమునాయుడు తెలిపారు. గ్రామపంచాయతీలో పూర్తిస్థాయిలో పారిశుధ్య మెరుగు పరిచేందుకు చర్యలు చేపట్టడం జరుగుతోందని ఉప సర్పంచ్ తెర్లి ఎల్లమునాయుడు తెలిపారు.

## వినతులు సత్వర పరిష్కారం చూపాలి: జేసీ శోబిక




**పార్వతీపురం, మే 26, మే 26, మేజర్ న్యూస్ :** పి జి ఆర్ ఎస్ విభాగానికి ప్రజల నుంచి వచ్చిన వినతులకు సత్వర పరిష్కారం చూపాలని జాయింట్ కలెక్టర్ ఎస్.ఎస్.శోబిక అధికారులను ఆదేశిం చారు. కలెక్టర్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన పీ జి ఆర్ ఎస్ కార్యక్రమంలో పార్వతీపురం ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి మరియు పార్వతీపురం సబ్ కలెక్టర్ అశుతోష్ శ్రీవాస్తవ, జిల్లా రెవెన్యూ అధికారి కె.హేమలత, కె ఆర్ సి డిప్యూటీ కలెక్టర్ పి ధర్మ చంద్రా రెడ్డి ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. రహదారి సౌకర్యం లేనందున అత్యవసర సమయాల్లో వైద్య సేవలకు డోలీపై తీసుకువెళ్లవలసి వస్తున్నందున రహదారి సౌకర్యం కల్పించాలని గుమ్మలక్ష్మీపురం మండలం వనకాబడి గ్రామానికి చెందిన కె.చిట్టిబాబు అర్జీ సమర్పించారు.తమ ఇల్లు తోటపల్లి రిజర్వాయర్ ముంపునకు గురైనందున ఆర్ అండ్ ఆర్ ప్యాకెజ్ గాని, ఎటువంటి నష్ట పరిహారం అందలేదని విచారణ జరిపి న్యాయం చేయాలని జియ్యమ్మవలస వలస మండలం బాసంగి గ్రామానికి చెందిన ఎన్. అత్యుత రావు దరఖాస్తు అందజేశారు. ఐ టి డి ఏ ద్వారా ఋణాన్ని మంజూరు చేస్తే బోలోరో లగేజి వాహనాన్ని కొనుగోలు చేసి జీవన ఉపాధి పొందుతానని, రుణం మంజూరు చేయాలని సాలూరు మండలం వర్లవలస గ్రామానికి చెందిన ఎస్. శ్రీను కోరారు. వ్యవసాయ పంటల సాగుకు బోర్లు మంజూరు చేయాలని బొర్ర మామిడి వలస పంచాయితీ తినాం గ్రామానికి చెందిన జట్ట కుమారు వినతి పత్రం అందించారు. సోలార్ ప్యానల్స్ ఏర్పాటు చేయాలని పాచిపెంట మండలం పెద చీపురు వలస గ్రామానికి చెందిన చెల్లూరి సన్యాసి రావు కోరారు.

## తుమరాడ గ్రామంలో ఏపీ రైతు సంఘం నాయకుల పర్యటన



**పాలకొండ, మే 26, మేజర్ న్యూస్:** తోటపల్లి ఎడమ కాలువ ఆయకట్టు గ్రామాలు ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం నాయకులు పాలకొండ మండలం తుమరాడ గ్రామంలో పర్యటించారు. ఈ సందర్భంగా తుమరడా గ్రామంలో ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు బంటు దాసు పొట్లి మాజీ సర్పంచ్ బేజిపురం లక్ష్యం నాయుడు తుమరాడ ఆయకట్టు రైతు బి సూర్యనారాయణ మాట్లాడుతూ తోటపల్లి ఎడమ కాలువ ఆయకట్టు గ్రామాలు పాలకొండ మండలంలో పర్యటించిన సందర్భంగా రైతులు తమ దృష్టికి కొన్ని సమస్యలు తీసుకొచ్చారు ఖరీఫ్ సీజన్ కు సాగునీరు అందడం లేదు ప్రస్తుతం అవసరం లేకపోయినా నీరు వస్తుందని దీనివలన కొన్ని గ్రామాలకు నువ్వులు అపరాలు ఉపాధి హామీ పనులు చెరువుల్లో చేయుటకు ఆటంగా ఏర్పడిందని అవసరమైనప్పుడు నీరు రాకుండా అనవసరమైనప్పుడు నీరు వస్తుందని పలు గ్రామాలు రైతులు ఆవేదన వ్యక్తం చేశారు ఒక షట్టర్ మధ్యలో ఆగిపోయిందని ఇంకోక షట్టర్ పూర్తిగా పడకపోవడం వలననీరు ప్రవహిస్తుందని తూములు కూడా సక్రమంగా లేనుందున ప్రస్తుతం దీనిపై అధికారులు తక్షణమే తగు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఉన్న షట్టర్ లోవృధా పోతున్న నీరు తక్షణమే నియంత్రించకపోతే రైతంగం నష్టం జరుగుతుందని అన్నారు.జంగిల్ క్లియరెన్స్ లేని కాలువ ఖరీఫ్ పంటకు గత ఆరు సంవత్సరాలు నుండి రైతాంగం సాగునీటి సమస్య పరిష్కరించాలని ఈనెల 28వ తేదీ ఆర్డీవో కార్యాలయం వద్ద జరిగే ధర్నాను జయప్రదం చేయాలని బుధవారం ఉదయం 10 గంటలకు పాలకొండ కోట దుర్గ గుడి ఆవరణము వద్దకుచేరుకోవాలని పిలుపునిచ్చారు. గుమ్మడి పాపి నాయుడు, సన్యాసినాయుడు ,పి శ్రీనివాసరావు ,ఎం సీతారాం ,జి కుమార్ ,బొచ్చ అప్పలనాయుడు ,ఆర్ గణపతి ,నాగరాజు ,బి సత్తిబాబు, కే రాము, తదితరులు పాల్గొన్నారు

## ఉక్కు కర్మాగారంను ప్రైవేటీకరణ చేయొద్దు



**బొబ్బిలి, మే 26: మేజర్ న్యూస్:** మనకు స్వాతంత్ర్యం వచ్చిన నాటి నుండి ఇప్పటివరకు ఉత్తరాంధ్ర బాగా వెనుకబడి ఉంది. విద్య, వైద్యం, మరియు త్రాగునీరు, సాగునీరు ఇంకా పారిశ్రామికంగా మరి అత్యంత వెనుకబడి ఉంది. అటువంటి పరిస్థితుల్లో ఉత్తరాంధ్రలో ఉన్న ఏకైక విశాఖ ఉక్కు కర్మాగారాన్ని కేంద్ర ప్రభుత్వం నిర్ధాక్షిణ్యముగా ప్రైవేటు సంస్థలకు అతి కారు చౌకగా అమ్మడానికి సిద్ధపడుతున్నది. ఈ కర్మాగారంలో వేలాది కార్మికులు పొట్ట కొడుతుంది ఇప్పటికే చాలామంది కార్మికులను తొలగించినది.. మరికొంతమంది కార్మికులను విఆర్ఎస్ తీసుకోమని ఒత్తిడి చేస్తుంది. ఇది అత్యంత దుర్మార్గమైన చర్య. ఈ పాలకులు ప్రజల పక్షాన ఉన్నారా లేక కార్పొరేట్ అధిపతుల పక్షాన ఉన్నారా తేల్చుకోవాలి. కావున ఈ ఉక్కు ఫ్యాక్టరీని ఎట్టి పరిస్థితుల్లో ప్రైవేటీకరణ చేయరాదని డిమాండ్ చేయుచున్నాము. ఈ రాష్ట్ర ప్రభుత్వం కేంద్రములో అధికారము పంచుకున్నది కాబట్టి ఈ రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర మెడలు వంచి ప్రైవేటుపరం చేయకుండా నిరోధించవలసింది పోయి కేంద్రము ఎలా ఆడమంటే ఆడుతున్నది ఇది తగునా కాబట్టి ఇటువంటి ప్రజా వ్యతిరేక విధానాలు తిప్పికొట్టవలసిన ఆవశ్యకత ఎంతైనా ఉందని ఉత్తరాంధ్ర సాధన సమితి వ్యవస్థాపకులు మరియు కన్వీనర్ వేమిరెడ్డి లక్ష్మి నాయుడు మరియు కార్యవర్గ సభ్యులు ముక్తకంఠంతో డిమాండ్ చేయుచున్నారు.అనంతరం ఉక్కు కర్మాగారం ప్రయివేటీకరణ చేయొద్దని కోరుతూ తహసీల్దార్ శ్రీను కు సోమవారం కార్యాలయంలో వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో రెడ్డి సత్యం నాయుడు, వజ్జి రవికుమార్, ఎల్ అప్పలనాయుడు, నారాయణరావు, వెంకట్రావు, సింహాచలం, నాయుడు, కూర్మినాయుడు, అప్పారావు, ఎన్ ఎన్ నాగేశ్వరరావు, రామారావు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలల్లోనే
# విద్యార్థులకు మెరుగైన విద్య



**మక్కువ, మే 26, మేజర్ న్యూస్:** ప్ర భుత్వ పాఠశాలల్లోనే విద్యార్థులకు మెరుగైన విద్య లబించడం జరు గుతుందని వెంకట బైరిపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు బోను శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఉపాధ్యాయ బృందం పేర్కొన్నారు. సోమవారం నాడు అడ్మిషన్ డ్రైవ్ లో భాగంగా బైరిపురం ప్రధానో పాధ్యాయులు బోను శ్రీనివాసరావులతో పాటు పాఠశాల ఉపాధ్యాయులు అందరూ కలసి వెంకట బైరిపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఫీడింగ్ గ్రామాలని సందర్శించడం జరిగింది. ఈ సందర్భంగా వారు విద్యార్థులతోనూ , వారి తల్లిదండ్రులతోనూ మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలల్లోనే ఈ పిల్లలకు మెరుగైన , నాణ్యమైన విద్యను అందించి వారి భవిష్యత్తుకు బంగారు బాట వేయడం జరుగుతుందని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలో అత్యున్నతమైనటువంటి అర్హత కలిగినటువంటి ఉపాధ్యాయులు ఇంగ్లీష్ మీడియం లో బోధన చేస్తున్నారు. ప్రభుత్వ పాఠశాలలో చదువుకున్న విద్యార్థులు మెరుగైన ఫలితాలు పొందుతున్నారు. ప్రభుత్వ పాఠశాలలో చదువుకుంటే ట్రిబుల్ ఐటీ లాంటి అత్యున్నతమైనటువంటి చదువులు చదువుకోటానికి అవకాశం ఉంటుందని ప్రధానోపాధ్యాయులతో ఆధ్వర్యంలో ఉపాధ్యాయ బృందం విద్యార్థుల తల్లిదండ్రులకు తెలపడం జరిగింది. ప్రత్యేక డ్రైవ్ లో భాగంగా బైరిపురం , కంచెడువలస, గెడ్డలుప్పి. బగ్గం దొరవలస , తామరకండి గ్రామాలను సందర్శించి వెంకటభైరపురం గ్రామంలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో తమ పిల్లల చేర్పించాలని తల్లిదండ్రులని కోరడం జరిగింది. ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు వత్తిడి లేని నాణ్యమైన విద్యా బోధన చేయడం జరుగుతుంది. డబ్బులు ఖర్చు లేని నాణ్యమైన విద్య అందించే బాధ్యత ప్రభుత్వ పాఠశాలలోనే లభ్యమవుతుంది. ప్రైవేట్ పాఠశాల వలె, అడ్మిషన్ల పేరుతో ప్రభుత్వ పాఠశాలలో దోపిడీ జరగదు. ప్రభుత్వ పాఠశాలలో చదివే మీ పిల్లలకు యూనిఫారం తో పాటు ఉచితంగా పుస్తకాలు అందించడం జరుగుతుంది. అంతేకాక ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన భోజనము కూడా అందించడం జరుగుతుంది. ప్రభుత్వ పాఠశాలలో చదువుకునే విద్యార్థులకే ట్రిబుల్ ఐటీ లో సీట్లు లభ్యమవుతాయి. విద్యార్థులకు చదువుతోపాటు మానసిక ఉల్లాసానికి ఆటలు ఆడుకునేందుకు విశాలమైన క్రీడా మైదానాలు ప్రభుత్వ పాఠశాలల్లోనే లభ్యమవుతాయి. డబ్బులు ఊరకనే రావు.. చదువులను కొనవద్దు.! చదువుకుందాం ప్రభుత్వ పాఠశాలలో అన్న నినాదంతో ఉపాధ్యాయులు ప్రభుత్వ పాఠశాలలోనే తమ పిల్లల భవిష్యత్తు ఉంటుందని విద్యార్థులు తల్లిదండ్రులకు తెలియజేయడం విశేషం.!

## అక్రమ మద్యం . నాటు సారా ను ధ్వంసం చేసిన ప్రొహిబిషన్ ఎక్సైజ్ అధికారులు



**సీతానగరం, మే 26, మేజర్ న్యూస్:** సీతానగరం ప్రొహిబిషన్ & ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో పట్టుపడిన అక్రమ మద్యం బాటిల్స్ పాఠశాలను అసిస్టెంట్ ప్రొహిబిషన్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ బి.జీవన్ కిషోర్ ఆధ్వర్యంలోఇన్స్పెక్టర్ డి.పద్మావతి పర్యవేక్షణలో సోమవారం నాడు స్టేషన్ ఆవరణంలో ధ్వంసం చేయడం జరిగింది. ఈ మేరకు ఇన్స్పెక్టర్ పద్మావతి మాట్లాడుతూ డిప్యూటీ కమీషనర్ ఎస్ వి వి ఎన్ బాబ్జిరావు విజయనగరం వారి ఆదేశాలను అనుసరించి, మా స్టేషన్ పరిధిలో 72 కేసులలో పట్టుబడిన 106.75 లీటర్లు అక్రమ మద్యం అలాగే 02 కేసులలో పట్టుబడిన 39.5 లీటర్లు నాటుసారాయిని ధ్వంసం చేయడం జరిగిందని. గ్రామాలలో ఎవరైనా బెల్ట్ షాపులు నిర్వహించిన అక్రమం మద్య అమ్మకాలు నిర్వహించిన సమాచారం నేరుగా తనకు తెలియజేయాలని ఆమె కోరారు ఈ కార్యక్రమంలో ప్రొహిబిషన్ ఎక్సైజ్ సిబ్బంది పాల్గొన్నారు

## జిల్లా ఎస్పీ ను కలిసిన నరసన్నపేట సిఐ



**నరసన్నపేట, మే 26, మేజర్‌న్యూస్:** ఇటీవలి జరిగిన బదిలీల్లో భాగంగా నరసన్నపేట సర్కిల్ ఇన్స్పెక్ట ర్‌గా బాధ్యతలు చేపట్టిన ఎం. శ్రీనివాసరావు సోమవా రం జిల్లా పోలీసు కార్యాల యంలో జిల్లా ఎస్పీ కెవి మహేశ్వర రెడ్డి, ని మర్యాద పూర్వకంగా కలిసి, పూల మొక్కను అందజేశారు.జిల్లా ఎస్పీ నరసన్నపేట సర్కిల్ పరిధిలోని ప్రజలకు నిత్యం అందుబాటులో ఉండి, ప్రజా సమస్యల పరిష్కరించేందుకు ముందుండాలన్నారు. నేరాలు నియంత్రణ, శాంతి భద్రతల పరిరక్షణ, తదితర అంశాలపై సిఐ నకు జిల్లా ఎస్పీ దిశా నిర్దేశం చేసారు.

## యోగాంధ్రలో డ్వామా పెద్ద ఎత్తున పాల్గొన్న సిబ్బంది



**శ్రీకాకుళం, మే 26 , మేజర్‌న్యూస్:** వచ్చే నెల 21న అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా ప్రధానమంత్రి విశాఖపట్నంలో హాజరుకానున్నారు. ఉత్తరాంధ్ర జరుగబోయే అంతర్జాతీయ యోగా దినోత్సవం విజయవంతమయ్యే దిశగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు రాష్ట్రంలో మే 21 నుండి జూన్ 20 వరకు యోగాంధ్ర కార్యక్రమాలు జిల్లాలో నిర్వహణ జరుగుతోంది. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ప్రతీ రోజు గ్రామ, మండల, జిల్లా స్థాయి నుండి యోగాంధ్ర కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. అందులో భాగంగా శ్రీకాకుళంలో గల 80 అడుగుల రహదారిలో సోమవారం యోగా కార్యక్రమం నిర్వహించారు. ఈ యోగా కార్యక్రమంలో డ్వామా అధికారులు, సిబ్బంది, వేతన దారులు శ్రీకాకుళం నగర వాసులు సుమారు 500 మంది వరకు పాల్గొని యోగాసనాలు చేశారు. యోగా టీచర్లు పాండ్రంకి మురళి కృష్ణ, తంగి స్వాతి, వి. సందీప్ లు యోగాసనాలు చేశారు. ఈ సందర్భంగా డ్వామా పిడి మాట్లాడుతూ యోగాసనాలు ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుందన్నారు. ఈ నెల రోజులే కాకుండా మిగతా దినాలలో ఇంటి వద్దైనా యోగాసనాలు చేసుకోవచ్చన్నారు. ఆయుష్ డాక్టర్ జగదీష్ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా జిల్లా కలెక్టర్ ఒక షెడ్యూల్ ను విడుదల చేశారని, ఆ షెడ్యూల్ ప్రకారం యోగా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. రేపటి నుండి మండల స్థాయిలో షెడ్యూల్ ప్రకారం యోగా కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు వివరించారు. మండల స్థాయిలో పూర్తి అయిన తర్వాత గ్రామ స్థాయిలో నిర్వహిస్తామని, ట్రైనర్స్, పిఈటీలు యోగా పూర్తి స్థాయిలో అవగాహన ఉన్న వారు పాల్గొని ఇన్స్ట్రక్టర్లుగా వ్యవహిస్తారన్నారు. ఈ నెల 27వ తేదీన డచ్ భవనం వద్ద యోగాంధ్ర కార్యక్రమం జరుగుతుందన్నారు. మంగళవారం నిర్వహించబోయే యోగా కార్యక్రమంలో ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఆయుష్ అధికారి డా. పి. జగదీష్, మెప్మా పీడీ సుధాకర్, ఫీల్డ్ స్టాఫ్, కార్యాలయ సిబ్బంది, యోగా శిక్షకులు మురళీకృష్ణ, తంగి స్వాతి, వి. సందీప్, తదితరులు పాల్గొన్నారు.

## డ్రైనేజీ కాలువలా ? చెత్త సేకరణ కేంద్రాలా??

**నరసన్నపేట, మే 26, మేజర్‌న్యూస్:** నియోజకవర్గపు కేంద్రమైన నరసన్నపేటలో పాత జాతీయ రహదారి ప్రస్తుత మెయిన్ రోడ్డుకి ఇరువైపులా వర్షపు నీరు వెళ్ళటానికి నాలుగేళ్ల క్రితం డ్రైనేజీ కాలువలు పాతవి ఉన్నా కొత్తగా మళ్ళీ నిర్మించారు. వాటిపైన పలకలతో మూయలేదు. దుకాణాల యజమానులు తమ దుకాణాల వద్దకు దారికి అవసరమైన మేరకు పలకలతో డ్రైనేజీ కాలువపై మూత వేశారు. పలకలు లేకుండా ఖాళీగా మిగిలిన డ్రైనేజీలో దుకాణదారులు, ప్రయాణికులు వేసే చెత్తతో నిండిపోయాయి. దానివల్ల వర్షం నీరు రోడ్డు మీదే ప్రవహించి దుర్గంధభరితంగా మారిపోయింది . మురికి కాలువలు దోమల పెంపకం కేంద్రాలుగా తయారయ్యాయి. మంత్రులు, ముఖ్యమంత్రి వస్తున్నప్పుడు లేదా సంవత్సరంకోసారి పెద్ద అధికారి వస్తున్నప్పుడో కాలువలపై కనిపించే చెత్తను కొద్దిగా పంచాయితీ సిబ్బంది తెలుగు తొలగిస్తూ ఉంటున్నారు. సాయంత్రం అయితే రోడ్డు పక్కన దుకాణాల్లో ఉన్నవారు, ప్రభుత్వ ఇన్సూరెన్స్, బ్యాంకుల్లో పనిచేసే ఉద్యోగులు దోమలతో నాలుగేళ్లుగా యుద్ధం చేస్తూనే ఉన్నారు. కారుల్లో తిరిగే పాలకులకు మాత్రం ఇదేమీ పట్టటం లేదు. ప్రజల ఆరోగ్యాన్ని పణంగా పెట్టి పాలకులు, అధికారులు కాలం గడుపుతున్నారు. దుకాణదారులు కూడా తమకేమీ బాధ్యత లేనట్లు వ్యవహరిస్తున్నారు. ప్రయాణికులు కూడా ఏమీ పట్టనట్లు ఉంటున్నారు. నరసన్నపేట మెయిన్ రోడ్డుకి ఇరువైపులా చెత్త సేకరణ కేంద్రాలుగా డ్రైనేజీ కాలువలు వర్ధిల్లుతున్నాయి. పాలకులు, అధికారులు ఇప్పటికైనా పట్టించుకుని డ్రైనేజీ మొత్తం చెత్త వేయటానికి వీలు లేకుండా మూత వేసి ప్రజారోగ్యం కాపాడాలని, దుకాణ యజమానుదారులు వారు చెత్త వేసేందుకు డబ్బాలు ఏర్పాటు చేసుకునే విధంగా చర్యలు చేపట్టాలని, అలా పాటించిన వారిపై అపరాధరసం విధించి చర్యలు చేపట్టాలని నరసన్నపేట పౌర వేదిక కన్వీనర్ ఆర్. సురేష్ బాబు, సభ్యులు గంగాధర్, రాజు, వైకుంఠరావు, నీలరాజు, సవరయ్య, స్వప్న తదితరులు కోరారు.



## పోస్టాఫీసుల్లో ఇండియా పోస్టు పేమెంట్స్ బ్యాంకు సేవింగ్స్ ఖాతాలకు ఆధార్ అనుసంధానం

**- మే 31 నుండి జూన్ 4వ తేదీ వరకు**

**- సూపరింటెండెంట్ ఆఫ్ పోస్టాఫీసెస్ వి. హరిబాబు**




**శ్రీకాకుళం, మే 26, మేజర్‌న్యూస్:** భారత ప్రభుత్వం – తపాలా శాఖ పోస్టాఫీసుల్లో ఇండియా పోస్టు పేమెంట్స్ బ్యాంకు సేవింగ్స్ ఖాతాలకు ఆధార్ అనుసంధానం చేసేందుకు ఈ నెల 31 నుండి జూన్ 4వ తేదీ వరకు పోస్టాఫీసుల్లో, గ్రామ వార్డు సచివాలయాల్లో ప్రత్యేక శిబిరాలు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ శిబిరాల్లో పోస్టాఫీసు సేవింగ్ ఖాతాలను తెరవడం, ఇప్పటికే ఉన్న ఖాతాలకు ఆధార్ లింక్ చేయడం, నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా [NPCI] మ్యాపింగ్ చేయడం జరుగును. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టే పథకాలను అర్హులైన లబ్ధిదారులకు డైరెక్ట్ బెనిఫిట్ ట్రాన్స్ ఫర్ [DBT] చేసేందుకు వీలుగా ఈ ఖాతాలు ఉపయోగపడతాయి. జిల్లాలో ప్రస్తుతం నిరుపయోగంగా ఉన్న ఖాతాలను పోస్టాఫీసుల ద్వారా పునరుద్ధరణ చేయడం జరుగుతుంది. ఈ ఆధార్ సీడింగ్ జరిగిన ఖాతాలో జమ అయిన పథకాల నగదును ఏ పోస్టాఫీసులో అయినా తీసుకునే సదుపాయం కలదు. సాధారణ రోజులలో సైతం పోస్టాఫీసులో సేవింగ్స్ ఖాతాలు 10 ఏళ్ళు నిండిన వారు తెరుచుకొవచ్చును. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవలసిందిగావి. హరిబాబు శ్రీకాకుళం డివిజన్, సూపరింటెండెంట్ పోస్టాఫీసు వారు ఒక ప్రకటనలో తెలిపారు.

## మహానాడుకు నరసన్నపేట టిడిపి నేతలు...



**నరసన్నపేట, మే 26, మేజర్‌న్యూస్:** నరసన్నపేట పట్టణ తెలుగుదేశం పార్టీ నాయకులు, మహానాడుకు భారీగా తరలి వెళ్లారు. తెలుగుదేశం పార్టీ వ్యవస్థపక అధ్యక్షులు నందమూరి తారకరామారావు జయంతి సందర్భంగా కడపజిల్లా పబ్బాపురంలో 27,28,29 తేదీన నిర్వహిస్తున్న మహానాడు సభకు శాసనసభ్యులు బగ్గు రమణమూర్తి ఆధ్వర్యంలో నియోజకవర్గ సమన్వయ కర్త బగ్గు అర్చన జెండా ఊపి మహానాడు వాహనాలను ప్రారంభించారు. నరసన్నపేట నియోజకవర్గం నుండి 3బస్సులు,30 కార్లతో భారీగా నాయకులు, కార్యకర్తలు సోమవారం బయలుదేరి వెళ్లారు.

## మహానాడుకు బయలుదేరిన తెలుగు తమ్ముళ్లు



**ఆమదాలవలస, మే 26, మేజర్‌న్యూస్:** కడపలో ఈ నెల 27,28,29వ తేదీలలో జరిగే తెలుగుదేశం పార్టీ పెద్ద పండుగ మహానాడుకు ఆమదాలవలస నియోజకవర్గం మంచి ఎమ్మెల్యే, పీయూసీ చైర్మన్ కూన రవికుమార్ ఆధ్వర్యంలో భారీగా టీడీపీ నాయకులు, కార్యకర్తలు వివిధ వాహనాల్లో సోమవారం బయలుదేరారు. ఆమదాలవలస నుంచి రాష్ట్ర కళింగ కార్పోరేషన్ డైరెక్టర్ తమ్మినేని చంద్రశేఖర్, నారాయణపురం ప్రాజెక్ట్ చైర్మన్ సనపల డిల్లేశ్వరరావు, ఆమదాలవలస మునిసిపాలిటీ మాజీ చైర్ పర్సన్ తమ్మినేని గీత, టిడిపి పట్టణ అధ్యక్షులు సంపదరావు మురళి, మండల అధ్యక్షులు నూకరాజు, టిడిపి నాయకులు తమ్మినేని విద్యాసాగర్, బోర గోవిందరావు, కూన ఆంజనేయులు, రెడ్డి గౌరీ, బోయిన సునీత, తదితరులు బయలుదేరారు. ఆమదాలవలస నియోజకవర్గం పరిధి అన్ని మండలాల నుండి నాయకులు, కార్యకర్తలు ఏర్పాటు చేసిన బస్సుల ద్వారా కడప కి పయనమయ్యారు. మహానాడు విజయవంతం అయ్యేలా ఆమదాలవలస నియోజకవర్గ శ్రేణులను సమాయత్తపరిచిన ఎమ్మెల్యేకు కార్యకర్తలు కృతజ్ఞతలు తెలిపారు.

## పాడి రైతులకు పశు ధాన పంపిణి

**మెలియాపుట్టి, మే 26, మేజర్‌న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా పశు సంవర్ధక శాఖ ద్వారా అమలు చేస్తున్న పథకాలను పాడి రైతులు వినియోగించుకోవాలని, పాతపట్నం పశుసంవర్ధక శాఖ సహాయ సంచాలకులు డాక్టర్ మంచు కరుణాకర్ రావు అన్నారు. సోమవారం మెలియాపుట్టి మండల కేంద్ర లోని పశు వైద్యశాల యందు రైతులకు పశు దానాను పంపిణీ చేశారు. ఆయన మాట్లాడుతూ పాడి రైతులకు 50 శాతం రాయితీపై పశుదానాను సరఫరా చేశారు. 50 కేజీల పశు దాన బస్తా 1110 రూపాయలు కాగా దానిని 50 శాతం రాయితీపై అనగా 555 రూపాయలకు పాడి రైతులకు ఇస్తున్నట్లు చెప్పారు. మండలంలో 157 మంది పాడి రైతులను గుర్తించి మొదట విడతగా వారికి ఈ దానా పంపిణీ చేస్తున్నట్లు చెప్పారు. మిగిలిన వారికి కూడా తర్వాత పశు దానాను ఇవ్వడం జరుగుతుందని చెప్పారు. పాడి రైతులందరూ గోకులాల నిర్మాణాలపై దృష్టి పెట్టాలన్నారు. అలాగే ప్రతి పాడి రైతు కూడా తనకున్న భూమిలో కొంత పశుగ్రాసాల సాగు పై దృష్టి సారించాలన్నారు .ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ పశువైద్యాధికారి డాక్టర్ పి. అనిల్, వి ఎల్ ఓ రాస, జె వి ఓ రామచంద్ర,, ఎల్ ఎస్ ఏ సింహాచలం, రైతులు,, పశువైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## సమాజంలో మహిళలకు ఉన్న హక్కుల కోసం వివరించారు



**అచ్యుతాపురం, మే 26, మేజర్‌న్యూస్:** అచ్చుతాపురం శాఖ గ్రంధాలయంలోఓరియంటేషన్ ప్రోగ్రాం లో భాగంగా సోమవారం విజ్ఞాన వేసవి శిబిరాలకుహాజరైన విద్యార్థులకు రిసోర్స్ పర్సన్ గావిచ్చేసిన అచ్యుత స్కూల్ టీచర్ గౌరీ మేడం హాజరయ్యారు. ఆమె మాట్లాడుతూ సమాజంలో మహిళలకు హక్కుల గురించి వివరించడం జరిగింది ఈ కార్యక్రమానికి 12 మంది మహిళా విద్యార్థినిలుహాజరయ్యారు స్థానిక లైబ్రేరియన్ డి కోటేశ్వరరావు తెలిపారు

## కడప మహానాడుకు బయలుదేరిన అచ్చుతాపురం టిడిపి నాయకులు



**అచ్యుతాపురం, మే 26, మేజర్‌న్యూస్:** తెలుగుదేశం పార్టీ పెద్ద పండుగ, పసుపు పండుగైన మహానాడు రేపటి నుండి అనగా 27, 28, 29 తేదీలలో కడప జిల్లాలో జరుగుతున్న సందర్భంగా అచ్యుతాపురం నుండి బయలుదేరిన తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి రాజాన రమేష్ కుమార్, క్లస్టర్ ఇంచార్జ్ రాజన్న అప్పలనాయుడు (నానాజీ), లాలం రాము, యువ నాయకులు ప్రగడ తులసీరావు, నియోజవర్గ ఐటీడీపీ ఇన్చార్జ్ పతివాడ చిన్నయ్య నాయుడు, దేశం శెట్టి కాసుబాబు తదితరులు పాల్గొన్నారు.

## మీజిల్స్ రూ బెల్ల వ్యాక్సిన్ క్యాంపెయిన్



**మునగపాక, మే 26, మేజర్‌న్యూస్:** మండల కేంద్రమైన మునగపాక లో తేదీ 26 నుండి 31 వరకునుండి మీజిల్స్ రూబెల్ల (ఎం.ఆర్)వాక్సినేషన్ క్యాంపెయిన్ జరుగుతుండడం వలన, జిల్లా ఇమ్యూనైజేషన్ అధికారి, డా.చంద్రశేఖర్ దేవ్ మునగపాక ప్రాధమిక ఆరోగ్య కేంద్రం ను సందర్శించారు. ఈ సందర్భంగా కేంద్రంలో వ్యాక్సిన్స్ నిల్వ చేస్తున్న రిఫ్రిజిరేటర్ లు పరిశీలించి, నిత్యం విద్యుత్ సరఫరా ఉండేటట్లుగా చూసుకోవలెనని సూచించారు. PHC లో ఉన్న అన్ని రికార్డులు పరిశీలించారు. 31 వ తేది వరకు అన్ని గ్రామాల్లో పెండింగ్ ఉన్న వాక్సినేషన్ పూర్తి చేయవలెనని సిబ్బందిని ఆదేశించారు. జిల్లా గణాంక అధికారి, ఏ. రామచంద్రరావు, అరుణాచలం, PHC వైద్యాధికారిణి డా. ఎం .నాగలక్ష్మి, PHC సిబ్బంది పాల్గొన్నారు. నుంచి 31వ తేదీ వరకు నిర్వహిస్తున్నట్లు వైద్యాధికారిని డాక్టర్ ఎం నాగలక్ష్మి తెలిపారు.

## గ్రంథాలయంలో విద్యార్థులకు కేరమ్స్ పోటీలు




**దుంబ్రిగుడ, మే 26, మేజర్‌న్యూస్:** మండల కేంద్రం శాఖ గ్రంధాలయంలో సమ్మర్ విజ్ఞాన శిబిరంలో భాగంగా సోమవారం గ్రంధాలయం శాఖ అధికారిని సునీత ఆధ్వర్యంలో విద్యార్థులకు కేరమ్స్ పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేస్తామని గ్రంథాలయ శాఖ అధికారిని సునీత అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రంధాలయ శాఖ సిబ్బంది సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

## కడప మహానాడుకు తరలి వెళ్లిన నర్సీపట్నం తెలుగు తమ్ముళ్లు




**నర్సీపట్నం, మే 26, మేజర్‌న్యూస్:** తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకుడు, మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ నందమూరి తారక రామారావు గారి జన్మదినాన్ని పురస్కరించుకొని కడపలో మూడు రోజుల పాటు జరగనున్న మహానాడు కు నర్సీపట్నం నియోజకవర్గం నుండి భారీ స్థాయిలో తెలుగు తమ్ముళ్లు పయనమయ్యారు. నర్సీపట్నం, మాకవరపాలెం, గొలుగొండ, నాతవరం నాలుగు మండలాలకు చెందిన టిడిపి కార్యకర్తలు, అభిమానులు కడపకు బయలుదేరారు. ఈ సందర్భంగా స్పీకర్ అయ్యన్నపాత్రుడు నేతృత్వంలో, టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చింతకాయల విజయ్ యొక్క పర్యవేక్షణలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన రెండు ఏసీ బస్సులను నర్సీపట్నం పట్టణం నుండి ఏర్పాటు చేశారు. ఈ బస్సులకు కౌన్సిలర్ చింతకాయల పద్మావతి, చింతకాయల రాజేష్ పసుపు జెండా ఊపుతూ బస్సులను ప్రారంభించారు. పార్టీ వ్యవస్థాపకునికి ఘన నివాళులర్పిస్తూ నిర్వహించే ఈ కార్యక్రమంలో పాల్గొనడం తెలుగు తమ్ముళ్లకు గర్వకారణమని, నర్సీపట్నం నియోజకవర్గం పార్టీ శ్రేణులు ఎన్టీఆర్ ఆశయ సాధన దిశగా బలోపేతం కావడానికి కృషి చేస్తామన్నారు.

## తోటపల్లిలో మామిడి తోటను ధ్వంసం చేసిన కరిరాజులు

**- మామిడి పంటను ధ్వంసం చేయడంతో ఆవేదన వ్యక్తం చేస్తున్న రైతు లోపింటి వెంకయ్య**

**- పంటలు నష్టపోయిన రైతులను ఆదుకోవాలి**

**- జట్టు ఎగ్జిక్యూటివ్ ట్రస్ట్ పారి నాయుడు**



**గరుగుబిల్లి, మే 26, మేజర్‌న్యూస్:** మండలం పరిధిలోని, తోటపల్లి జట్టు ట్రస్ట్ కు ఆనుకుని ఉన్న మామిడి తోటలోని మామిడి పంటతో పాటు కొన్ని మామిడి మొక్కలను ఏనుగు లు ధ్వంసం చేశాయి.దీంతో తీవ్ర నష్టాలకు గురయ్యామని రైతు లోపింటి వెంకయ్య తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కొమరాడ, జియ్యమ్మవలస, మండలాల్లో సంచరించిన ఏనుగులు గుంపు ఆదివారం రాత్రి మండల పరిధిలోని తోటపల్లి గ్రామ సమీపంలోకి ప్రవేశిం చిన ఏనుగులు గుంపు, రెండు మూడు రోజుల్లో చేతికందుతున్న మామిడి పంటను ధ్వంసం చేయ డంతో రైతు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.15 సంవత్యరాల క్రితం ఎస్ సీ కార్పొరేషన్ సహకారంతో ప్రభుత్వం ఇచ్చిన ఒక ఎకరా డి పట్టా భూమిలో మామిడి తోట వేసుకొని జీవనోపాధి పొందుతున్న వెంకయ్య

కుటుంబం చేతి కొచ్చిన పంట నష్టపోవడంతో ఆందోళన వ్యక్తం చేశారు.మామిడి పంటను ధ్వంసం చేసిన ఏనుగులు కొన్ని చెట్లను వేళ్ళతో సహా పెకలించి వేశాయని తెలిపారు.మరి కొన్ని చెట్ల కొమ్మలు విరిసివేయడం, పండ్లు చెట్లనుండి దులిపి వేయడం వలన సుమారు 50 వేల వరకు నష్టం వాటిల్లిందని పేర్కొన్నారు.ఇప్పటికైనా అధికా రులు, ప్రజా ప్రతినిధులు, పట్టించు కుని ఏనుగులు వల్ల పంట నష్ట పోయిన రైతులను ఆదుకోవాలని జుట్టు ఎగ్జిక్యూటివ్ ట్రస్ట్ డాక్టర్ డొల్లు పారినాయుడు కోరారు.ఇదిలా ఉండగా సోమవారం సాయంకాలం పార్వతీపురం శ్రీకాకుళం ప్రధాన రహదారి పరిధిలోని సుంకి గ్రామ సమీపంలోని రహదారి పైకి ఏనుగులు గుంపు రావడంతో వాహన చోదకులు భయాందోళన వ్యక్తం చేశారు.

## మీజిల్స్ రూబెల్లా వ్యాక్సినేషన్ ప్రత్యేక శిబిరాలు



**శ్రీకాకుళం, మే 26, మేజర్‌న్యూస్:** మీజిల్స్ రూబెల్లా వ్యాక్సినేషన్ ప్రత్యేక శిబిరాలు నిర్వహిస్తున్నట్లు జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ కె. అనిత ఒక ప్రకటనలో వెల్లడించారు. ప్రభుత్వ ఉత్తర్వులు అనుసరించి జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ ఆదేశాల మేరకు మీజిల్స్ రూబెల్లా వ్యాక్సినేషన్ ప్రత్యేక శిబిరాలను ఏర్పాటు చేయడమైనదని, మీజిల్స్ రూబెల్లా ఎలిమినేషన్ కార్యక్రమంలో భాగంగా జిల్లాలో మూడు విడతలుగా వ్యాక్సినేషన్ జరుగుతుందన్నారు. మొదటి విడతగా మే 26 నుండి 31 వరకు, రెండవ విడతగా జూన్ 23 నుండి 28 వరకు, మూడవ విడతగా జూలై 21 నుండి 26వ తేదీ వరకు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ ఎంఆర్ వ్యాక్సినేషన్ మొదటి డోసును 9 నుండి 12 నెలల మధ్య, రెండవ డోసును 16 నెలలు నుండి 24 నెలల మధ్య పిల్లలకు వేయడం జరుగుతుందని, ఈ వాక్సిన్ వేయడం వలన పిల్లలకు ఆటలమ్మ, రూబెల్లా వ్యాధులు రాకుండా నివారించవచ్చున్నారు. జిల్లా వ్యాప్తంగా అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో అంగన్వాడీ కేంద్రాలలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ ఎంఆర్ వ్యాక్సిన్ వేయని పిల్లలకు తల్లిదండ్రులు ప్రత్యేక శిబిరాల్లో వ్యాక్సిన్ వేయించాలని జిల్లా ఇమ్యూనైజేషన్ అధికారి డాక్టర్ ఆర్.రామదాస్ కోరారు.

## కలమట పదవి పై వీడని సందిగ్ధం



**కొత్తూరు, మే 26, మేజర్‌న్యూస్:** తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షులు కలమట వెంకటరమణ ను మారుస్తారనే ప్రచారంపై ఇప్పటి వరకు సంధిగ్ధం కొనసాగుతోంది. జిల్లా అధ్యక్ష బాధ్యతలు నుండి తప్పించాలని కలమట వెంకట రమణ అధిష్టానానికి కోరినట్లు విశ్వాసనీయ సమాచారం. మహానాడు లోగా నూతన అధ్యక్షులను నియమించాలని అధిష్టానం భావించిందని పార్టీవర్గాల సమాచారం. అయితే జిల్లా నూతన అధ్యక్షులు నియామకం పార్టీ ఏటూ తేల్చుకోలేక పోవడం వలన జాప్యం జరిగినట్లు పార్టీ వర్గాల సమాచారం గత ఏడాది జరిగిన శాసన సభ సార్వత్రిక ఎన్నికల్లో పాతపట్నం టిక్కెట్ కోసం ప్రయత్నించి చివరి నిముషంలో దక్కక పోవడం తో ఇండిపెండెంట్ గా పోటీ చేయడానికి కలమట సిద్ద పడ్డారు. ఈ సమయంలో శ్రీకాకుళం జిల్లా లో ఎన్నికలు ప్రచారానికి వచ్చిన చంద్రబాబు కలమట ను శ్రీకాకుళం పిలిపించి కింజరాపు అచ్చెన్నాయుడు, రామోహన్నాయుడు సమక్షంలో మామిడి గోవిందరావు, కలమట మధ్య సయోధ్య కుదిరిచ్చారు. ఐతే జిల్లా అధ్యక్షులు గా ఉన్న కూన రవికుమార్ చేత రాజీనామా చేయించి జిల్లా అధ్యక్ష పదవి కలమట వెంకటరమణకు కట్టబెట్టారు. ఐతే అధ్యక్ష పదవి వద్దని, యమ్మెల్సీ కావాలని చంద్రబాబుకు కలమట అడిగినట్లు అప్పట్లో ప్రచారం జరిగింది. కూటమి ప్రభుత్వం అధికారం లోనికి వచ్చిన తర్వాత చూద్దామని హామీ ఇచ్చినట్లు తెలిసింది. ఆ తర్వాత రాష్ట్ర స్థాయి కార్పొరేషన్ చైర్మన్ పదవులు భర్తీ లో కలమట కు చోటు దక్కలేదు. ఇదిలా ఉండగా డిసిసిబి చైర్మన్ పదవి వస్తుందని ప్రచారం జరిగింది. తీరా అదీ కలమటకు దక్కలేదు. జిల్లా లో ఆధిపత్యం కొన సాగిస్తున్న రాష్ట్ర , కేంద్ర మంత్రులు ప్రాబల్యంలో జిల్లా అధ్యక్ష పదవి అలంకార ప్రాయంగా మిగిలిందన్న భావం సర్వత్రా వ్యక్తమౌతున్నట్లు సమాచారం. ఇదిలా ఉండగా పదవి లేకుండా ఉండేది కన్నా జిల్లా అధ్యక్ష పదవిలో కొనసాగడం మంచిదన్న భావం కలమట వర్గీయుల్లో వ్యక్తమౌతోంది.

## రక్షణ కల్పించండి అంటూ ఎస్పీకి వినతిపత్రం

**సంతబొమ్మాళి, మే 26, మేజర్‌న్యూస్:** మండలం కాపుగోదాయవలస గ్రామానికి చెందిన సైనా ఆదినారాయణ తనకు రక్షణ కల్పించాలని జిల్లా ఎస్పీ మహేశ్వర్ రెడ్డి కి సోమవారం గ్రీవెన్స్ లో వినతిపత్రం ఇచ్చారు. గ్రామంలో సర్వేనెంబర్ 207-7 లో 22 సెంట్లు భూమి వారసత్వంగా సంక్రమించిందన్నారు. అయితే ఆ ఆస్తిని గ్రామానికి చెందిన బన్నాడ.వీరస్వామి, సింహాచలం, వరహాలు, అంగ శంకర్ రావు, అంగ రాజారావు ఆక్రమించుకున్నారని అన్నారు. కోర్టు తనకు అనుకూలంగా తీర్పు ఇవ్వడంతో తన భూమిని తన ఆధీనంలోకి తెచ్చుకోవడానికి ప్రయత్నించగా ఆక్రమించుకున్న వ్యక్తులు దౌర్జన్యంగా తనపై దాడి చేసి, భూమి మీదకు వస్తే చంపేస్తా అంటూ బెదిరిస్తున్నారని ఆదినారాయణ వాపోయారు. రక్షణ కల్పించి నా భూమిని నాకు ఇప్పించాలని కోరారు.

## మండల పరిషత్ ముఖద్వారం చెంత.. వర్షపు నీటి చింత..



**నరసన్నపేట, మే 26, మేజర్‌న్యూస్:** నరసన్నపేట మండల ప్రజా పరిషత్ కార్యాలయాల ముఖద్వారం వద్ద వర్షపు నీరు నిలవడంతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటు న్నారు. నడిచేందుకు కనీసం మార్గం లేక వివిధ ప్రభుత్వ ఆఫీసుల అవసరాల కోసం వచ్చే వారు మురికి నీటిలో దిగి వెళ్ళవలసి వస్తుంది. అనేక కార్యాలయాలు ఉన్న ప్రాంగణంలో ముఖ ద్వారం వద్ద పరిస్థితి చూసి ప్రజలు ఆశ్చర్యాన్ని వ్యక్తం చేస్తున్నారు. అధికారులు ప్రజాప్రతినిధులు కార్లలో తిరుగుతారని, సామాన్య ప్రజలు వెళ్లే మార్గాన్ని మాత్రం పట్టించుకోవడంలేదని, ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వర్షం పడిన ప్రతిసారి వారం రోజుల నుండి 15 రోజులు వరకు ఇలానే ఉంటుందని, ఇప్పటికైనా అధికారులు స్పందించి చర్యలు చేపట్టాలని స్థానిక ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

## డిప్లమా ప్రవేశాలకు నోటిఫికేషన్ విడుదల



**ఆమదాలవలస రూరల్, మే 26, మేజర్‌న్యూస్:** ఆచార్య ఎన్జీరంగా వ్యవసాయ విశ్వవిద్యాల యం పరిధిలో నిర్వహించే వ్యవసాయ డిప్లమో కోర్సుల్లో ప్రవేశాలకు నోటిఫికేషన్ విడుదలైందని ఆమదాలవలస మండలం తొగరాం వ్యవసాయ పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ సీపాన నీలవేణి సోమవారం ప్రకటనలో తెలిపారు. ఆచార్య ఎన్జీరంగా వెబ్సైటు ద్వారా ఈనెల 28 నుంచి జూన్ 16వ తేదీ వరకు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. వివరాలకు 7702394824 నెంబర్ ను కళాశాల పని వేళల్లో సంప్రదించాలని అభ్యర్థులకు సూచించారు.

## ఎస్జీటీలకు మాన్యువల్ కౌన్సిలింగ్ లోనే బదిలీలు జరగాలి

### - ఎస్టీయు జిల్లా అధ్యక్షప్రధాన కార్యదర్శులు ఎస్వీ రమణ మూర్తి, జి.రమణ

**శ్రీకాకుళం టౌన్, మే 26, మేజర్‌న్యూస్:** ఎస్జీటీ ఉపాధ్యాయులకు ప్రిన్సిపల్ సెక్రెటరీ సమక్షంలో పాఠశాల విద్యాశాఖ డైరెక్టర్ హామీ ఇచ్చిన మేరకు బదిలీలు మాన్యువల్ కౌన్సిలింగ్ లోనే నిర్వహించాలని ఎస్టీయు జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఎస్వీ రమణ మూర్తి, జి.రమణ ఒక ప్రకటనలో ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఆరోజు పాఠశాల విద్యా శాఖ డైరెక్టర్ ఉపాధ్యాయ సంఘాలతో జరిగిన సమావేశంలో విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి సమక్షంలో ఉపాధ్యాయులకు మాన్యువల్ కౌన్సిలింగ్ మీద హామీ ఇచ్చారని కానీ నిన్న రిజిస్టర్ ఉపాధ్యాయ సంఘాలతో జరిగిన సమావేశంలో ఉపాధ్యాయులకి ఆన్లైన్ కౌన్సిలింగ్ మెరుగైనదని ఆన్లైన్ కౌన్సిలింగ్ కోసం ఆలోచించాలని ఆన్లైన్ కౌన్సిలింగ్ మీద ఒక వీడియో విడుదల చేసి అభిప్రాయ సేకరణ చేపడతామని అప్పుడే ఒక నిర్ణయానికి వస్తామని తెలియజేయడం వారి ద్వంద వైఖరికి, మోసకారితనానికి నిదర్శనం అన్నారు. ఇప్పటికే బదిలీల అప్లికేషన్ సాఫ్ట్వేర్ లో వచ్చిన ఒక్క లోపాన్ని కూడా నేరుగా సరి చేయకుండా ఎంఈఓ లాగిన్ లో సరి చేసుకోమని కింది స్థాయి అధికారులకు అప్లికేషన్ లో మార్పులు చేసే అధికారం ఇచ్చి ఎన్నడూ లేని గందరగోళానికి తెరదీసి తాంబూలాలు ఇచ్చేశాం తన్నుకు చావండి అనే రీతిగా ఉన్నత విద్యాశాఖ అధికారులు వైఖరి ఉందని ఇటువంటి లోపభూయిష్టమైన సాఫ్ట్వేర్‌తోనే వెబ్ కౌన్సిలింగ్ నిర్వహిస్తారా? అని అధికారులను ప్రశ్నించారు. తక్షణమే సాఫ్ట్వేర్ లో ఉన్న అన్ని రకాల సమస్యల్ని పరిష్కరించి ఉపాధ్యాయులలో నెలకొన్న అయోమయంకు ముగింపు పలకాలని ప్రిన్సిపల్ సెక్రెటరీతో జరిగిన సమావేశంలో ఇచ్చిన హామీ మేరకు సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయులకి మాన్యువల్ పద్ధతిలోనే బదిలీలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## పాడి పరిశ్రమలపై ఆధారపడిన రైతులకు కూటమి ప్రభుత్వం ఆసరా



**కశింకోట, మే 26, మేజర్‌న్యూస్:** మాజీ మంత్రి వర్యులు, శాసనసభ్యుల కొణతాల రామకృష్ణ మరియు నియోజకవర్గ ఇన్చార్జి భీమరశెట్టి రాంకీ ఏపీ యు ఎఫ్ డి ఐ సి చైర్మన్ పీలా గోవిందా సత్యనారాయణ ఆదేశాల మేరకు జిల్లా పశు సంవర్ధ శాఖ ఆధ్వర్యంలో 50 కేజీల బస్తా ధర 1110 రూపాయలు కాగా ప్రభుత్వం 50% రాయితీపై 555 రూపాయలకు తేగాడ గ్రామ రైతులు సేవా కేంద్ర వద్ద రైతులకు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా వ్యవసాయానికి అనుబంధంగా పాడి పరిశ్రమ పై ఆధారపడిన రైతులకు కూటమి ప్రభుత్వం ఆసరాగా నిలుస్తుందని,వేసవిలో ఎండు గడ్డి కొరత ఏర్పడి ఇబ్బందులు ఎదుర్కొంటున్న వారికి 50% రాయితీపై చర్యలు చేపట్టిందని, ఈ సందర్భంగా జిల్లా తెలుగు రైతు ప్రధాన కార్యదర్శి ఉగ్గిన రమణ మూర్తి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల కూటమి నాయకులు,జన సేన పార్టీ నాయకులు కర్రీ వెంకట సత్యనారాయణ తేగాడ మాజీ సర్పంచ్ సిద్దిరెడ్డి సూర్యనారాయణ అద్దిపల్లి బాబురావు వేగి రామ కోటేశ్వర రావు, జన సేన నాయకులు రావి చంటి, పరవాడ పాలెం సర్పంచ్ బలిజి మునిసి నాయుడు , ఉప సర్పంచ్ గొంతిని ఈశ్వరరావు, కొవ్వాడ తాతాజీ, మండల పశు వైద్య అధికారి, అల్ఫోన్సా జార్జి, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

## యోగాతో ఆరోగ్య సమస్యలు అధిగమించ వచ్చు.!

### యోగా పై ఎంపీడీఓ అవగాహన కార్యక్రమం.!



**మెరకముడిదాం, మే 26, మేజర్‌న్యూస్:** యోగా చేయడం ద్వారా మానసిక ఒత్తుడులను, ఆరోగ్య సమస్యలను అధిగమించవచ్చునని మండల పరిషత్ అభివృద్ధి అధికారి గొర్లె. భాస్కరరావు పేర్కొన్నారు. యోగాంధ్ర చాంపియన్ 2025 కార్య క్రమం పై సోమవారం మెరకముడిదాం మండల పరిషత్ కార్యాలయంలో మండల లెవెల్ అధికారులతో ఎంపీడీఓ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా యోగాంధ్ర మే 21వ తేదీ నుండి జూన్ 21 వరకు అంతర్జాతీయ యోగా దినోత్సవంకు సంబంధించి యోగా అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ మాట్లాడుతూ జూన్ 21వ తేదీన జరిగే అంతర్జాతీయ యోగా కార్యక్రమాన్ని పురస్కరించుకొని ప్రధానమంత్రి, రాష్ట్ర ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు మే 21 నుండి జూన్ 21 వరకు యోగా అవగాహన కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు ఎంపీడీఓ తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా మండలం లో ప్రతి గ్రామ పంచాయతీ నుండి 7 నుండి గరిష్టంగా 9 మందికి యోగ ట్రైనీలను ఎంపిక చేసి, వారికి నేటి నుండి 5 రోజుల పాటు మండల కేంద్రం లో, జిల్లా నుంచి వచ్చే మాస్టర్ ట్రైనీలతో యోగా కార్యక్రమం పై యోగా ట్రెయినీలకు శిక్షణ ఇస్తున్నట్లు తెలియజేశారు. ఈ శిక్షణ అనంతరం యోగా ట్రైనీలు ఆయా గ్రామాల్లో ఒక్కొక్కరు 150 మందికి యోగా కార్యక్రమం పై శిక్షణ ఇవ్వనున్నట్లు తెలియజేశారు. ఈ శిక్షణ ద్వారా ప్రతి ఒక్కరూ యోగ ద్వారా రోజు వారి ఎదుర్కొనే మానసిక ఒత్తిడులను, ఆరోగ్య సమస్యలను అధిగమించవచ్చునని అన్నారు. మానసిక ఆరోగ్య పరిరక్షణకు యోగా ఎంతగానో ఉపయోగపడుతుందని ఆయన తెలిపారు. కావున ప్రతి ఒక్కరూ రోజువారి ప్రణాళికలో భాగంగా యోగాకు కొంత సమయం కేటాయించాలని ఎంపీడీఓ భాస్కరరావు కోరారు. ఈ కార్యక్రమానికి మండల రెవెన్యూ అధికారి అజూ రఫీ జాన్, ఏ ఓ సుధాకర్ పట్నాయక్, పంచాయితీ విస్తరణ అధికారి ఇద్దేబోని. విశ్వనాథం, మంచి నీటి విభాగం ఏ ఈ శివకుమార్, మండల ఇంజనీరింగ్ అధికారి హరి కృష్ణ, యోగాకు సంభందించిన అధికారులు పాల్గొన్నారు..

## సాహితీ నగర్‌లో వీధి దీపాలు ప్రారంభించిన చైర్మన్ శరత్



**బొబ్బిలి, మే 26, మేజర్‌న్యూస్:** బొబ్బిలి పట్టణ పరిధిలో సాహితి నగర్, హోలీ స్పిరిట్ స్కూల్ పరిసర ప్రాంతములో గత 15 సంవత్సరాలుగా ఆ ఏరియా ప్రజల చిరకాల వాంఛ. ముఖ్యంగా వీధి దీపముల సమస్యను గౌరవ శాసన సభ్యులు శ్రీ బేబీ నాయన దృష్టికి తీసుకురాగా, వెంటనే సదరు సమస్యను పరిష్కరించవలసినదిగా గౌరవ చైర్ పర్సన్ వారికి తెలియజేశారు. వెంటనే గౌరవ చైర్ పర్సన్ అయిన శ్రీ ఆర్. శరత్ బాబు కమీషనర్ కి మరియు సంబంధిత ఇంజనీరింగ్ అధికారులను సదరు సమస్యను త్వరితగతిన పరిష్కరించవలసినదిగా ఆదేశించియున్నారు. అందుపై పురపాలక సంఘ అధికారులు ఆ పరిసర ప్రాంతాల్లో కరెంట్ వీధి దీపాలను ఏర్పాటు చేశారు. దానిని గౌరవ చైర్ పర్సన్ శ్రీ ఆర్. శరత్ బాబు అధ్యక్షతన సదరు కరెంట్ వీధి దీపములను ఈ రోజు సాయంత్రం 6.00 గంటలకు ప్రారంబించియున్నారు. సదరు కార్యక్రమంలో శ్రీమతి ఎల్. రామలక్ష్మి, కమీషనర్ , డి.ఇ.ఇ, అసిస్టెంట్ ఇంజనీర్లు, ఇంజనీరింగ్ వీధి దీపముల సిబ్బంది పాల్గొన్నారు.

## అన్న సమారాధనకు నగదు వితరణ



**పూసపాటిరేగ, మే 26, మేజర్‌న్యూస్:** ఆలయాల అభివృద్ధి, జాతర్ల నిర్వహణలో అన్నదానం అంటే కార్యక్రమాలకు జనసేన నేత కోట్ల రఘు ఆర్థిక సహకారాన్ని అందిస్తూనే ఉన్నారు. ఇప్పటికే పలు ఆధ్యాత్మిక, ఆలయాల నిర్మాణాలకు తను వంతు ఆర్థిక సహకారాన్ని అందిస్తూ వచ్చారు. తాజాగా పతివాడ పంచాయతీ శివారు గ్రామమైన తమ్మయ్యపాలెంలో అభయాంజనేయ స్వామి ఆలయాన్ని నిర్మించారు. స్వామివారికి ప్రతిష్ఠ కార్యక్రమంలో భాగంగా అన్నదాన కార్యక్రమానికి తన వంతు ఆర్థిక సాయం గా జనసేన నేత, కొవ్వాడ సర్పంచ్ కోట్ల రఘు రూ. 10 వేల నగదును కమిటీ నిర్వాహకులు తవిటయ్య, అప్పలరాజు, అప్పన్నలకు అందజేసి రఘు తన దాతృత్వాన్ని చాటుకున్నారు.

## భవాని పర్యటనను విజయవంతం చేయండి



**మెలియాపుట్టి, మే 26, మేజర్‌న్యూస్:** మెలియాపుట్టి మండలంలో మంగళవారం ఉదయం 10:00 గంటలకు జనసేన పార్టీ పాతపట్నం నియోజ కవర్గం నాయకురాలు, వీర మహిళ కొరికాన భవాని కేరా సింగి ,గూడ గిరిజన గ్రామ ంలో పర్యటిస్తారని మండల జన సేన పార్టీ నాయకులు దుక్క బాల రాజు సోమవారం తెలిపారు. ఆయన మాట్లాడుతూ..గిరిజన గ్రామలలో ఉన్నటువంటి సమస్య లను తెలుసుకున్నందుకు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు గ్రామా లలో పర్యటించి సమస్యలను తెలు సుకుని వాటిని పరిష్కరిం చేందుకు కృషి చేయడం జరుగుతుంద న్నారు. మండలంలోని జనసేన పార్టీ నాయ కులు, జనసైనికులు పాల్గొని విజయవంతం చేయాలని బాలరాజు కోరారు.

## నాడీ సంబంధిత అత్యవసర పరిస్థితులను గుర్తించడం అవసరం

**– అపోలో న్యూరో ఫిజీషియన్ డాక్టర్ రమేష్ బాబు**

**విశాఖపట్నం, మే 26, మేజర్‌న్యూస్:** నాడీ సంబంధిత అత్యవసర పరిస్థితులు అకస్మాత్తుగా మరియు అనూహ్యంగా సంభవిస్తాయని, ఒక్క క్షణంలో జీవితాలను తలక్రిందులు చేస్తాయి. ఆరోగ్యంగా ఉన్న వ్యక్తికి, హెచ్చరిక లేకుండానే, మూర్ఛ, మెదడు రక్తస్రావంను సూచించే తీవ్రమైన తలనొప్పి లేదా తలకు గాయం అయిన తర్వాత దిక్కుతోచని స్థితిని అనుభవించవచ్చు అని నగరంలోని అపోలో ఆసుపత్రి సీనియర్ కన్సల్టెంట్ న్యూరో ఫిజీషియన్ డాక్టర్ ఎం. రమేష్ బాబు తెలిపారు. న్యూరో సమస్యలపై ఆయన తెలిపిన వివరాలు ప్రకారం ఈ సంఘటనలు చాలా కీలకం, మరియు ప్రతి సెకను కూడా లెక్కించబడుతుంది. సంరక్షణ పొందడంలో జాప్యం ఫలితాలను నాటకీయంగా దిగజార్చుతుంది. హెచ్చరిక సంకేతాలను, వాటి వెనుక ఉన్న అత్యవసరతను అర్థం చేసుకోవడం ప్రాణాలను కాపాడుతుంది. భారతదేశంలో అత్యవసర చికిత్సల్లో 10-15 శాతం నాడీ సంబంధిత రుగ్మతలు కారణమవుతున్నాయి, వీటిలో స్ట్రోక్, మూర్ఛలు మరియు బాధాకరమైన మెదడు గాయాలు ప్రధాన కారణాలలో ఉన్నాయి.

నివేదిక ఒక ఇబ్బందికరమైన ధోరణిని వెల్లడిస్తుంది: ఆసుపత్రి సంరక్షణ నాణ్యత మెరుగుపడుతున్నప్పటికీ, రోగులు మరియు కుటుంబాలు లక్షణాలను గుర్తించి ఈ ఆర్ చేరుకోవడానికి తీసుకునే సమయం ఒక ప్రధాన అవరోధంగా మిగిలిపోయింది. సగటున, భారతీయ స్ట్రోక్ రోగులు లక్షణాలు ప్రారంభమైన నాలుగు గంటల తర్వాత ఆసుపత్రులకు చేరుకుంటారు – అనేక ప్రభావవంతమైన చికిత్సల కోసం విండోకు మించి.

సమయం ఎందుకు అంత కీలకం? మెదడు అనేది అధిక ఆక్సిజన్ డిమాండ్ మరియు పరిమిత పునరుత్పత్తి సామర్థ్యం కలిగిన అవయవం. స్ట్రోక్ లేదా మెదడు రక్తస్రావం వంటి రక్త ప్రసరణకు అంతరాయం కలిగినప్పుడు, మెదడు కణాలు నిమిషాల్లోనే చనిపోవడం ప్రారంభిస్తాయి. వాస్తవానికి, ఇస్కీమిక్ స్ట్రోక్ చికిత్సలో ప్రతి నిమిషం ఆలస్యం కావడం వల్ల దాదాపు 1.9 మిలియన్ న్యూరాన్లు మరియు 14 బిలియన్ సినాప్సెస్ – మెదడు పనితీరుకు అవసరమైన కనెక్షన్లు – నష్టపోతాయని అధ్యయనాలు చూపిస్తున్నాయి. ఈ నాడీకణ మరణం నేరుగా దీర్ఘకాలిక వైకల్యం లేదా మరణంలోకి అనువదిస్తుంది.

రక్తం గడ్డకట్టడం లేదా పగిలిన నాళం కండరాల కదలికను నియంత్రించే మెదడు భాగాలకు ఆక్సిజన్ సరఫరాకు అంతరాయం కలిగించినప్పుడు ముఖం వాలిపోవడం లేదా బలహీనత ఏర్పడుతుంది. ఈ అంతరాయం ఆకస్మిక బలహీనత లేదా పక్షవాతానికి కారణమవుతుంది, తరచుగా శరీరం లేదా ముఖం యొక్క ఒక వైపు. ఒక వైపు కండరాలు నరాల సరఫరాను కోల్పోయి, అవి కుంగిపోవడానికి లేదా కదలకుండా ఉండటానికి కారణం ఈ క్లాసిక్ ఫేషియల్ డ్రాప్. ఈ లక్షణం స్ట్రోక్ లేదా మెదడు రక్తస్రావం యొక్క లక్షణం మరియు తక్షణ శ్రద్ధ అవసరం.

జ్ఞానం మరియు భాషకు బాధ్యత వహించే మెదడు ప్రాంతాలు రక్త ప్రవాహానికి అంతరాయం కలిగించడం లేదా పెరిగిన ఒత్తిడికి గురయ్యే అవకాశం ఉన్నందున చురుకుదనం లేదా ప్రసంగంలో మార్పులు సంభవిస్తాయి. ఈ కేంద్రాలు రాజీపడినప్పుడు ఆకస్మిక గందరగోళం, మాట్లాడటంలో ఇబ్బంది లేదా మాటను అర్థం చేసుకోలేకపోవడం జరుగుతుంది. అదేవిధంగా, స్పృహ కోల్పోవడం అనేది విస్తృతమైన మెదడు పనిచేయకపోవడం లేదా పుర్రె లోపల ఒత్తిడి పెరగడం వల్ల సంభవించవచ్చు, రెండూ తీవ్రమైన నాడీ సంబంధిత బాధకు సంకేతాలు.

మెదడులో అసాధారణమైన, అధిక విద్యుత్ కార్యకలాపాల వల్ల మూర్ఛలు వస్తాయి. గాయం, రక్తస్రావం, ఇన్ఫెక్షన్లు లేదా నిర్మాణ అసాధారణతల వల్ల మెదడు కణజాలం చికాకు పడినప్పుడు, న్యూరాన్లు అదుపు లేకుండా దూసుకుపోతాయి, దీనివల్ల ఆకస్మిక కదలికలు, అవగాహన కోల్పోవడం లేదా మూర్ఛలు సంభవిస్తాయి. ముందస్తు చరిత్ర లేకుండా కొత్తగా సంభవించే మూర్ఛలు అంతర్లీన కారణాన్ని గుర్తించడానికి మరియు చికిత్స చేయడానికి తక్షణ మూల్యాంకనాన్ని ప్రేరేపించాలి. తలకు ఏదైనా ముఖ్యమైన దెబ్బ తగిలి, గాయాలు, రక్తస్రావం లేదా మెదడు కణజాలం వాపుకు దారితీసినప్పుడు బాధాకరమైన మెదడు గాయం లక్షణాలు తలెత్తుతాయి. వాంతులు, తీవ్రమైన తలనొప్పి, తల తిరగడం, గందరగోళం లేదా చెవులు లేదా ముక్కు నుండి రక్తస్రావం వంటి లక్షణాలు అంతర్గత నష్టాన్ని సూచిస్తాయి. వాపు పుర్రె లోపల ఒత్తిడిని పెంచుతుంది, కీలకమైన మెదడు నిర్మాణాలను కుదిస్తుంది మరియు వేగంగా క్షీణించే ప్రమాదం ఉంది, అత్యవసర సంరక్షణ అనివార్యం చేస్తుంది. నాడీ సంబంధిత అత్యవసర పరిస్థితుల సంకేతాలు మరియు వాటి క్లిష్టమైన ఆవశ్యకత రెండింటినీ ప్రజలు గుర్తుంచుకోవాలి అని డాక్టర్ రమేష్ బాబు చెప్పారు.

## నౌపడ సచివాలయంలో నిత్యం విద్యుత్ వృధా



**సంతబొమ్మాళి, మే 26, మేజర్‌న్యూస్:** మండలంలో నౌపడ సచివాలయం బిల్డింగ్ లో నిత్యం విద్యుత్ వృధా చేస్తున్నట్లు సామాజిక మాధ్యమాల ద్వారా వెలుగు చూసింది. విద్యుత్ ను పొదుపుగా వాడితే డబ్బును ఆదా చేయడమే కాకుండా విద్యుత్ నిల్వ లను పెంచవచ్చని అవగాహన కల్పించాల్సిన సచివాలయం సిబ్బంది, అధికారులు తమ గదుల్లో విరామ సమయం తర్వాత, కార్యాలయం ముగిసిన తర్వాత విద్యుత్ లైట్లు, ఫ్యాన్, కంప్యూటర్ లు ఆర్పకుండా వృధా చేయడం గమనార్హం. విద్యుత్ వృధా కాకుండా ప్రతి గది పరిశీలించాల్సిన సిబ్బంది బాధ్యతగా వ్యవహరించకపోవడంపై పలు విమర్శలకు తోవిస్తోంది. ఒకపక్క ప్రభుత్వం ప్రజలకు విద్యుత్ ను పొదుపు చేయాలని ప్రచారం చేస్తున్నప్పటికీ నౌపడ సచివాలయం గదులలో ఇలా విద్యుత్ వృధా అవుతున్న పట్టించు కోకపోవడంతో సచివాలయాల నిర్వహణ అద్వనంగా మారిందని, సిబ్బంది నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని పలువురు విమర్శిస్తున్నారు. విచ్చలవిడిగా విద్యుత్ వినియోగించడం వల్ల భవిష్యత్తు అవసరాలకు కొరత ఏర్పడు తుందని, అవసరం లేకపోయినా వాడి వృధా చేయటం సిబ్బంది నిర్లక్ష్య మేనని ఇప్పటికైనా వినియోగం లేనప్పుడు సచివాలయం ముగిసిన తర్వాత విద్యుత్ వృధా చేయకుండా పొదుపు చేయాలని పలువురు కోరుతున్నారు.

## ఉపాధి కార్యాలయంలో జాడలేని శుభ్రత

**– గోడలపై గుట్కా ఉమ్ములు**

**– ఎక్కడ చూసినా చెత్త, రొచ్చు వాసన**



**సంతబొమ్మాళి, మే 26, మేజర్‌న్యూస్:** పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకొని ప్రజారోగ్యాన్ని మెరుగుపరుచుకోవాలని పదేపదే పిలుపునిచ్చే అధికారులే తమ కార్యాలయాలను అస్తవ్యస్తంగా మారుస్తున్నారు. అందుకు ఉదాహరణగా సంతబొమ్మాళి మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ కార్యాలయంలో పరిశుభ్రత జాడే లేదు. తిత్లి తుఫానుకు విరిగిన తలుపులు, గోడలపై గుట్కా కిల్లి ఉమ్ములు, రొచ్చు కంపుతో ఉపాధి హామీ కార్యాలయం దర్శనమిస్తుంది. ప్రభుత్వ కార్యాలయాలలో విధులు నిర్వహించే సిబ్బంది కార్యాలయ రికార్డులు, పరిసరాలు శుభ్రంగా ఉంచుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది. స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమాలలో భాగంగా పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుతామని ప్రమాణం చేసే అధికారులే తమ ప్రభుత్వ కార్యాలయాలను ఇలాగా అధ్వానంగా మార్చడంతో వాళ్ల పనితీరుకు అద్దం పడుతోంది . ఇప్పటికైనా సంతబొమ్మాలి ఉపాధి కార్యాలయం శుభ్రంగా ఉంచుకోవాలని పలువురు కోరుతున్నారు.

## నేడు తిలారులో ఉచిత కంటి వైద్యశిభిరం

**కోటబొమ్మాళి, మే 26, మేజర్‌న్యూస్:** మండలం తిలారు గ్రామంలో శ్రీ శిమ్మనాయుడు చారిటబుల్ ట్రస్ట్ ఆద్వర్యంలో విశాఖపట్నం శంకర్ ఫౌండేషన్ కంటి అసుపత్రి వారిచే మంగళవారం ఉచిత మెగా కంటి వైద్యశిభిరం నిర్వహించటం జరుగుతుందని మాజీ ఎంపీపీ, టిడిపి సీనియర్ నాయకులు తర్ర రామక్రిష్ణ సోమవారం తెలిపారు. మంగళవారం ఉదయం 8గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు తిలారు ప్రభుత్వ ఆసుపత్రి వద్ద ఈ శిభిరం నిర్వహించటం జరుగుతుందన్నారు. కంటి పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేయటం జరుతుందని, అవసరమైతే ఉచితంగా కంటి ఆపరేషన్ కూడా చేయటం జరుగుతుందన్నారు. కావున ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

## చాలా సంవత్సరాలు తరువాత కలుసుకున్న టెన్త్ బ్యాచ్ విద్యార్థులు



**అచ్చుతాపురం, మే 26, మేజర్‌న్యూస్:** అచ్యుతాపురం: మండలంలో ఎం. జగన్నాధపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 27 ఏళ్ల క్రితం 1998-1999లో 10వ తరగతి చదివిన విద్యార్థుల ఆత్మీయ సమావేశం పాఠశాలలో ఆదివారం సందడిగా సాగింది...తమకు విద్యాబుద్ధులు నేర్పించి తమ ఉన్నతికి బాటలు వేసిన అప్పటి గురువులు శ్రీనివాసరావు మాస్టారు,లక్ష్మి,కనకేశ్వరరావు, సత్తిబాబు మాస్టారలతోపాటు, సర్పంచ్ కరెడ్ల సూర్య ప్రకాష్, అప్పటి స్కూల్ చైర్మన్ చిట్టి శివ శంకర్రావు లను షిల్డ్,శాలువాలు, పుష్పగుచ్చాలతో ఘనంగా సత్కరించారు. ఈ సమ్మేళనంలో పూర్వ విద్యార్థులు ఒకరినొకరు ఆనందంగా పలకరించు కున్నారు. యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ఆనాటి అందమైన జ్ఞాపకాలను గుర్తుకు తెచ్చుకున్నారు. అందరూ కలిసి విందు భోజనాలు చేశారు. ఈకార్యక్రమంలో నానాజీ, ప్రకాష్, శ్రీను, రాజు, సంతోష్, బుజ్జి, జ్యోతి, ధనలక్ష్మి, ఉషేన్ తదితరులు పాల్గొన్నారు.

## నక్కపల్లి మండలం లో యోగాంధ్ర పోటీలు ప్రారంభం



**నక్కపల్లి, మే 26, మేజర్‌న్యూస్:** మండలం లోని వేంపాడు, రాజయ్య పేట గ్రామాలలో సోమవారం సాయంత్రం అంతర్జాతీయ యోగ దే కార్యక్రమంలో భాగంగా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు యోగాంధ్ర గ్రామస్థాయి పోటీలు ప్రారంభమయ్యాయి. ఈ గ్రామాలలో ఆయుష్ యోగా శిక్షకులు దవరసింగి రాంబాబు,డీ ఎన్ వీ సాయి, తెలుగు పండిట్ ఎన్ వీ ఎస్ ఆచార్యులు పర్యవేక్షణలో ఈ పోటీలు జరిగాయి. వేంపాడులో పిల్లలు, రాజయ్యపేటలో యువకులు ఎంత ఉత్సాహంగా పోటీలో పాల్గొన్నారు. యోగాంధ్ర పోటీల గురించి వారు వివరించారు.

హై స్కూల్ హెచ్‌ఎం మూర్తి రాజు, పీఈటి రాం కుమార్, సీనియర్ ఉపాధ్యాయుడు ఎన్ వీ ఎస్ ఆచార్యులు, వేంపాడు ఆయుష్ , సిబ్బంది నరసమ్మ ఆధ్వర్యంలో పోటీలు జరిగాయి.. సచివాలయ సెక్రటరీ సత్యం సిబ్బంది ఆకేటి పార్వతి, జీ శివ బాబు, గాయత్రి,హైమ,మహేష్, విజయ్ పాల్గొన్నారు.

## జూలై లో టైపింగ్ పరీక్షలు నిర్వహించడం విద్యార్థులకు ఇబ్బంది

**– పరీక్షలను ఆగస్టు కి మళ్లించాలన్న డిమాండ్**

**భీమునిపట్నం, మే 26, మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సాంకేతిక విద్యాశాఖ ప్రతీ ఆరు నెలలకు నిర్వహించే టైప్ రైటింగ్ పరీక్షలు సాధారణంగా ఆగస్టు నెలలో జరుగుతుంటాయి. అయితే ఈసారి అనూహ్యంగా జూలై నెలలో పరీక్షలు నిర్వహించనున్నట్లు నోటిఫికేషన్ విడుదల చేయడంతో విద్యార్థుల్లో ఆందోళన వ్యక్తమవుతోంది. ఈ షెడ్యూల్ మార్పుతో విద్యార్థుల హాజరు తగ్గే అవకాశం ఉందని, అలాగే మార్చిలో పాస్ అయిన అభ్యర్థుల జాబితాలు ఇంతవరకూ సంబంధిత సంస్థలకు అందలేదని, తద్వారా విద్యార్థుల రిజిస్ట్రేషన్ ప్రక్రియలో ఆలస్యం జరుగుతుందని చిట్టివలస



లక్ష్మి టైపు ఇన్స్టిట్యూట్, ప్రిన్సిపాల్ బల్లా వెంకటరావు తెలిపారు. వారు రాష్ట్ర మరియు విశాఖపట్నం జిల్లా టైప్ రైటింగ్ & షార్ట్ హ్యాండ్ ఇన్స్టిట్యూట్ అసోసియేషన్ సభ్యుల తరఫున బోర్డు ను విజ్ఞప్తి చేస్తూ, ఈసారి పరీక్షలను మళ్లీ ఆగస్టు 2025కి వాయిదా వేయాలని కోరారు.

## బయ్యవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పూర్వ విద్యార్థుల అపూర్వ కలయిక



**కశింకోట, మే 26, మేజర్‌న్యూస్:** మండలంలోని బయ్యవరం జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో 2004 - 2005 బ్యాచ్కు చెందిన పూర్వ విద్యార్థులు సోమవారం పాఠశాలలో కలసి వేదిక పంచుకున్నారు. ఈ సందర్భంగా సర్వేపల్లి రాధాకృష్ణ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పిన అప్పటి ప్రధాన ఉపాధ్యాయులు వైద్యనాథం, ఉపాధ్యాయులు కృష్ణారావు, ఆనందరావు, నాగ కుమారి, నాగలక్ష్మి, కేశవరావు, పార్వతి దేవి, చల్లారావ్, జోగి నాయుడు లను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు ఆర్ సీతాపతి, ఏ మధుబాబు, కే హరి, కే వెంకన్న, సిహెచ్ శ్రీను, జి సత్తిబాబు తదితరులు పాల్గొన్నారు.

## మండల కేంద్రంలో అంతర్జాతీయ యోగా దినోత్సవం వారోత్సవాలు, శిక్షణ కార్యక్రమం



**పద్మనాభం, మే 26, మేజర్‌న్యూస్:** జూన్ 21 అంతర్జాతీయ యోగా దినోత్సవం ను పురస్కరించుకొని విశాఖపట్నంలో జిల్లాలో జరిగే అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలలో భాగస్వామ్యం కావడానికి పద్మనాభం మండలంలో యోగాంధ్ర 2025 అంతర్జాతీయ యోగా దినోత్సవం వారోత్సవాల లో భాగంగా స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో సమావేశ మందిరంలో సోమవారం యోగా శిక్షణ కార్యక్రమం స్థానిక ఎంపీడీవో ఎం విజయకుమార్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగినది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న జూన్ 21న విశాఖపట్నం జిల్లాలో జరిగే అంతర్జాతీయ యోగా దినోత్సవం కార్యక్రమానికి పద్మనాభం మండలం నుంచి సుమారు 140 బస్సులలో, విశాఖపట్నం జిల్లా యోగా దినోత్సవ కేంద్రానికి సుమారు 6000 మందిని శిక్షణ ఇచ్చి తరలించనున్నట్లు తెలియజేశారు. ప్రతి సచివాలయ పరిధిలో 600 మంది కి పైగా వ్యక్తులకు యోగా శిక్షణ కార్యక్రమం నిర్వహించి విశాఖ జిల్లాలో అంతర్జాతీయ యోగా దినోత్సవ కేంద్రానికి జూన్ 21న బయలుదేరనున్నట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అందరూ భాగస్వాములు కావాలని ఆయన తెలియజేశారు. కృష్ణాపురం డిజిటల్ అసిస్టెంట్ భార్గవ్ యోగా శిక్షణ ఇవ్వడం జరిగినది. ఆయుష్ వైద్యాధికారి , మండల పరిషత్ కార్యాలయ సిబ్బంది, వివిధ పంచాయతీల నుంచి వచ్చిన అధికారులు, ఎంజీఎన్ఆర్ఈజీఎస్ సిబ్బంది, వెలుగు సిబ్బంది తదితరులు ఈ శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## 239 పశువులకు గొంతువాపు వ్యాధి నివారణ టీకాలు

కోటబొమ్మాళి, మే 26, మేజర్ న్యూస్: మండలంలో గల రామయ్యపేట, పాకివలసగ్రామాలలో 239 పశువులకు సోమవారం గొంతువాపు నివారణ టీకాలు వేయటం జరిగిందని కురుదు పశు వైద్యాధికారి డాక్టర్ లఖినేని కిరణ్ కుమార్ తెలిపారు. ఆయన మాట్లాడుతూ మండలంలోని అన్ని గ్రామాలలో ఈ టీకాలు షెడ్యూల్ ప్రకారం వేయడం జరుగుతున్నది కావున రైతులందరూ పశు వైద్య సిబ్బందికి సహకరించి తమ యొక్క పశువులకు టీకాలు వేసుకునే బాధ్యతను తీసుకొని సరైన కాలంలో సక్రమంగా వేయించుకోవాలని వ్యాధులు రాకుండా నివారించుకోవాలని ఆయన పాడిరైతులకు కోరారు. ఈ వ్యాధి బారిన పడిన పశువులు ఎక్కువగా మరణిస్తున్నాయని, ఎక్కువగా మూడు మాసాల నుంచి ఏడు మాసాలు దూడలు ఈ వ్యాధి బారిన పడుతుంటాయని,ఈ వ్యాధి సోకిన పశువులు మేత ఆపడం, లేవలేకపోవ డం ఎక్కువగా వెనుక కాళ్ల కండరాలలో గాలి చేరి, కణజాలము కుళ్లుతుందని, దీనివలన అధికంగా 104-105 డిగ్రీల జ్వరం వచ్చి చనిపోతా యన్నారు. పశువైద్య సహాయకులు కె.ముకుందరావు తదితరులు పాల్గొన్నారు.

## మహానాడుకు తరలి వెళ్లిన టిడిపి నాయకులు

**మండల టిడిపి కన్వీనర్ మధు, అంబటి రాంబాబు**



**గరుగుబిల్లి, మే 26, మేజర్‌న్యూస్:** తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో మంగళవారం నుంచి కడపలో జరగ నున్న మహానాడు కార్యక్రమానికి మండలం నుంచి టిడిపి నాయకులు తరలి వెళ్లారు. ఈమేరకు కడపలో మంగళవారం నుంచి ఈనెల 28వ తేదీ వరకు జరగనున్న మహానాడు కార్యక్రమానికి కురుపాం శాసన సభ్యులు మరియు ప్రభుత్వ విప్ తోయక జగదీశ్వరి ఆధ్వర్యంలో సోమవారం తరలి వెళ్లారు.ఈమేరకు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, రాష్ట్ర కొప్పల వేలమ సంక్షేమము, అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్ అక్కేన మధు సూదనరావు, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, సంతోషపురం గ్రామపంచాయతీ సర్పంచ్ అంబటి తవిటినాయుడు (రాంబాబు), తెలుగుదేశం పార్టీ నాయకులు అంబటి రామకృష్ణ,తదితర తెలుగుదేశం పార్టీ నాయకులు కడపలో జరగనున్న మహానాడు కార్యక్రమానికి సోమవారం వెళ్లారు.

## ప్రతి ఒక్కరికి 25 లక్షలు ప్యాకేజీ ఇవ్వాలి

**:కారిడార్ నిర్వాసితులు**



**నక్కపల్లి, మే 26, మేజర్‌న్యూస్:** ప్రతి ఒక్కరికి 25 లక్షలు ప్యాకేజీ ఇవ్వాలనికారిడార్ నిర్వాసితులు డిమాండ్ చేసారు. మండలంలో రాజయ్యపేట, బుచ్చిరాజుపేట, చందనాడ, అమలాపురం, డిఎల్ పురం గ్రామాల్లో ప్రభుత్వం వారు ఏపీఐఐసీ వారి ద్వారా వైజాగ్ చెన్నై ఇండస్ట్రియల్ కారిడార్ ఏర్పాటుకు భూములు సేకరించారు. ఇందులో భాగంగా బుచ్చిరాజుపేట కొత్తూరు, చందనాడ లో క్రీ వారి వీధి, తమ్మయ్యపేట, తుమ్మల పేట, పాటిమీద ,మూలపర్ర, బోయపాడు, డి ఎల్ పురం వాడపేట లను వేరే చోటకి తరలిస్తున్నారు. ఈ తరలింపు సందర్భంగా ఇల్లులు కోల్పోతున్న మా కుటుంబాలలో 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరికి ఐదు సెంట్లు ఇంటి స్థలం 8,36,000 రూపాయలు ప్యాకేజీ ఇస్తామని ప్రభుత్వం ప్రకటించింది అయితే ప్రభుత్వం ప్రకటించిన ప్యాకేజీ నిర్వాసితులమైన మాకు ఏమాత్రం ఆమోదయోగ్యం కాదు 2013లో వచ్చినటువంటి భూ సేకరణ చట్టంలోనే ఐదు లక్షల రూపాయలు ప్యాకేజీ ప్రకటించారు ఆ చట్టం వచ్చి నేటికి 12 సంవత్సరాలు అవుతుంది ఈ 12 సంవత్సరాల కాలంలో నిత్యవసర వస్తువుల ధరలు, నిర్మాణ సామాగ్రి ధరలు విపరీతంగా పెరిగాయి పెరిగిన ధరలకు అనుగుణంగా మా యొక్క ఇల్లులు, తరతరాజీవనోపాధిని కోల్పోతున్న మా అందరికీ 25 లక్షల రూపాయలు ప్యాకేజీ చెల్లించాలని మేము మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాము, పెరిగినటువంటి ధరలు మా జీవనోపాధిని మా భవిష్యత్ ను గౌరవనీయులైన తమరు దృష్టిలో పెట్టుకొని మాకు 25 లక్షల రూపాయలు ప్యాకేజీ ఇప్పించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరుకుంటున్నాము.ఇల్లులు కోల్పోతున్న కుటుంబాలలో 18 సంవత్సరాల నిండిన ప్రతి ఒక్కరికి 25 లక్షల రూపాయలు ప్యాకేజీ చెల్లించాలని, ఇల్లులు కోల్పోతున్న కుటుంబాలలో వివాహమైన 18 సంవత్సరాలు పైబడిన ఆడపిల్లలకు కూడా 25 లక్షల రూపాయలు ప్యాకేజీ చెల్లించాలన్నారు. డి ఫారం ,సాగు భూములలో గల తోటలకు ,చెట్లకు 2013 భూ సేకరణ చట్ట ప్రకారం నష్ట పరిహారం చెల్లించాలని కోరారు.సాగు భూ మూలకు 2013 భూ సేకరణ చట్ట ప్రకారం నష్ట పరిహారం చెల్లించాలని, ప్రతి కుటుంబానికి ఆర్ కార్డులు ఇవ్వాలని, ప్రస్తుతం జరుగుతున్న పనులలో స్థానికులకు ఉపాధి కల్పించాలని తెలిపారు.ఇల్లు లు కోల్పోతున్న వారు కి ఇంటి నిర్మాణం చేపట్టడానికి అయిన వ్యయం కు తగ్గట్టుగా నష్టపరిహారం చెల్లించాలని,బోర్ వెల్స్,నూతులు ( బావులు) కు నష్టపరిహారం చెల్లించాల న్నారు. కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు అప్పలరాజు, అమలాపురంమాజీ సర్పంచ్ సూరకాసుల గోవిందు, రావి ఈశ్వరావు, చిన్నమ్మలు, గణేష్ గురునాదరావు, మున్నా, నానాజీ, సోమేశ్వర రావు బాబ్జి, సత్తిబాబు, బాబురావు, చంటమ్మ, లక్ష్మి, వరలక్ష్మి,లోవమ్మ తడితరులు పొల్గొన్నారు.

## మహానాడుకి బయలుదేరిన టీడీపీ నాయకులు



**నక్కపల్లి, మే 26, మేజర్‌న్యూస్:** కడపలో నిర్వహిస్తున్న మహానాడుకు పాయకరావుపేట నియోజకవర్గం నక్కపల్లి మండలానికి చెందిన టీడీపీ నాయకులు, కార్య కర్తలు సోమవారం మధ్యాహ్నమే బయలుదేరారు. నక్కపల్లి మండలం లో, నక్కపల్లి , డి.ఎల్. పురం,అమలాపురం,దేవవరం తదితర గ్రామలా నాయకులు నక్కపల్లి నుంచి కడపకు టీడీపీ శ్రేణులు బస్సులు, సొంత వాహనాల్లో తరలి వెళ్తున్నారు.టిడిపి నాయకులు బయలు దేరు బస్సును పాయకరావుపేట నియోజకవర్గ కన్వీనర్ కొప్పిసెట్టి వెంకటేష్ జెండా ఊపి ప్రారంభించారు.ఈ కార్యక్రమములో నక్కపల్లి మండల అధ్యక్షులు గింజాల లక్ష్మణరావు,మత్స్యకార నాయకులు గోసాల చిన తాతారావు,వెరిపిల్లి అప్పలరాజు తదితరులు ఉన్నారు.

## అనారోగ్యం బాధపడుతున్న బెలుకోలు దండాశిని పరామర్శించిన డాక్టర్ ధర్మాన కృష్ణ చైతన్య



**సారవకోట, మే 26, మేజర్‌న్యూస్:** సారవకోట మండలం చిన్నకిట్టలపాడు గ్రామంలో అనారోగ్యం బాధపడుతున్న నియోజకవర్గ ST సెల్ అధ్యక్షులు బెలుకోలు దండాశిని పరామర్శించిన యువ నాయకులు డాక్టర్ ధర్మాన కృష్ణ చైతన్య అలాగే మండల అధ్యక్షులు వరుదు వంశీకృష్ణ, ఎంపీపీ ముద్దాడ బైరాగి నాయుడు మండల అధ్యక్షులు కణితి కృష్ణారావు, జిల్లా కార్యదర్శి యాళ్ల శ్యాంసుందర్, నియోజకవర్గ ప్రచార కమిటీ అధ్యక్షుడు పల్లి కృష్ణారావు , సర్పంచ్ జన్ని సంధ్యారాణి , మాజీ AMC ఉప అధ్యక్షులు బొంగు కొండయ్య తదితరులు పాల్గొన్నారు.

## కారు ప్రమాదంలో గాయాలపాలైన సర్పంచ్‌ని పరామర్శించిన డాక్టర్ ధర్మాన కృష్ణ చైతన్య



**సారవకోట, మే 26, మేజర్‌న్యూస్:** సారవకోట మండలం కిన్నెరవాడ గ్రామంలో కారు ప్రమాదంలో గాయాలపాలైన సర్పంచ్ పంచిరెడ్డి సూరిని పరామర్శించిన యువ నాయకులు డాక్టర్ ధర్మాన కృష్ణ చైతన్య అలాగే మండల అధ్యక్షులు వరుదు వంశీకృష్ణ, ఎంపీపీ ముద్దాడ బైరాగి నాయుడు మండల అధ్యక్షులు కణితి కృష్ణారావు, జిల్లా కార్యదర్శి యాళ్ల శ్యాంసుందర్, మండల ప్రధాన కార్యదర్శి ధర్మాన రామకృష్ణ, మండల కార్యవర్గ సభ్యులు కత్తిరి అప్పలనాయుడు, తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు నిర్మాణం తో గ్రామస్తుల హర్షాతిరేకాలు



**నందిగాం, మే 26, మేజర్‌న్యూస్:** నందిగాం మండలం వల్లభ రాయుడు పాడు - కూడా నుండి వజ్రపు కొత్తూరుమండలం పాత టెక్కలి వరకు చెరువు గుండా గ్రామానికి నూతన తారు రోడ్డు నిర్మాణం తో గ్రామస్తుల ఆనందం వ్యక్తం చేశారు. గతం లో రోడ్డు ప్రయాణం చెయ్యాలన్న ,అత్యవసర పరిస్థితుల్లో నిండు గర్భిణులకు తీసుకుపోవాలన్న నానా అవస్థలు పడేవారు. ముందు ఉన్న ప్రభుత్వాలకి ఎన్నిసార్లు చెప్పినా మొర పెట్టుకున్నా పట్టించుకునే నాథుడే లేడని, ఈ కూటమి ప్రభుత్వం ద్వారా మా గ్రామానికి రోడ్డు నిర్మాణం జరిగింది అని సంతోషం వ్యక్తం చేస్తూ కూటమి ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలియ చేశారు. సుమారు 1 కోటి 90లక్షల తో నిర్మాణం చేసారు.

## అక్రమ మైనింగ్ దారులు పై చర్యలు తీసుకోవాలి



**కోటబొమ్మాళి, మే 26, మేజర్‌న్యూస్:** మండలం చిన్నసాన పంచాయతీ పరిధిలోని 340 సర్వే నంబర్లో ఎలాంటి అనుమతులు లేకుండా జరుపుతున్న అక్రమ మైనింగ్ చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాని సర్పంచ్ బి. పావని, వార్డు మెంబర్లు, పలువురు డి. పట్టా లబ్ధిదారులు కోరారు. ఈమేరకు వారు తహసీల్దార్, జిల్లా కలెక్టర్, జిల్లా మైనింన్‌అధికారి, మైనింగ్ విజిలెన్స్ డ్కెరెక్టర్‌లకు వినతిపత్రాలు అందజేశామన్నారు. కొండపై ఎలాంటి అనుమతుల్లేకుండా కొందరు అక్రమ మైనింగ్ దారులు భారీ యంత్రాలతో గ్రాన్కెట్ బ్లాక్‌లు తవ్వి ఇప్పటికే సుమారు రూ. 2 కోట్లు సొమ్ము చేసుకున్నారని తెలిపారు. దీంతో ప్రభుత్వా నికి, పంచాయతీకి రావల్సిన ఆదాయం గండి పడు తుందన్నారు. అలాగే రాళ్లు తీస్తున్న ప్రాంతంలో ఏడుగురుకు 1998లో ప్రభుత్వం డి. పట్టా ఇచ్చినప్పటికీ వారికి ఎలాంటి పరిహారం ఇవ్వకుండా అక్రమణదారులు దౌర్జన్యంతో క్వారీ నిర్వహించి దోచుకుంటున్నారన్నారు. అక్రమ మైనింగ్ విషయం కొంతమంది అధికారులకు తెలిసినా చూసిచూడనట్లు వ్యవహరిస్తురన్నారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ దీనిపై దర్యాప్తు నిర్వహించి ప్రభుత్వానికి, పంచాయతీకి ఆదాయం వచ్చేలా చర్యలు తీసుకోవాల వారు విజ్ఞప్తి చేశారు.

## చిమ్మ చీకటిలో గడ్డయ్య పేట కాలనీ

**- 15 రోజులుగా పనిచేయని వీధి దీపాలు**



**నరసన్నపేట, మే 26, మేజర్‌న్యూస్:**నరసన్నపేట మండలం గడ్డయ్య పేట j3 కాలనీ పరిధిలో గత 15 రోజులుగా వీధిలైట్లు పనిచేయక స్థానికులు ఇబ్బందులకు గురవుతున్నారు. పలుమార్లు అధికారులకు, గ్రామపంచాయతీ సిబ్బందికి తెలియజేసినప్పటికీ సమస్య పరిష్కారం కాలేదని వారు వాపోతున్నారు. చిమ్మ చీకటిగా ఉన్న కాలనీ ప్రాంతంలో విష సర్పాల సంచారము ఎక్కువగా ఉందని, సాయంత్రం అయితే వీటి బాధ ఎక్కువగా ఉండటం వల్ల, పలువురు ఇంటి నుండి రావడానికి భయపడుతున్నారని, ఇప్పటికైనా అధికారులు స్పందించి వీధి దీపాలు ఏర్పాటు చేయాలని కాలనీ వాసులు విజ్ఞప్తి చేస్తున్నారు.

# ప్రజా సమస్యలు పరిష్కరించనప్పుడు....

## నగరపంచాయతీ కార్యాలయానికి తాళం వేసేయండి..!

### కౌన్సిల్ సన్నాహక సమావేశంలో కమిషనర్ తీరుపై కౌన్సిలర్లు ధ్వజం




**నెల్లిమర్ల, మే 26, మేజర్ న్యూస్:** ప్రజా సమస్యలు పరిష్కరించనప్పుడు నగరపంచాయతీ కార్యాలయానికి తాళం వేసేయండని కమిషనర్ తీరుపై కౌన్సిలర్లు అసహనం వ్యక్తం చేశారు. నెల్లిమర్ల నగరపంచాయతీ కార్యాలయంలో చైర్ పర్సన్ బంగారు సరోజిని అధ్యక్షతన సోమవారం నిర్వహించిన కౌన్సిల్ సన్నాహక సమావేశం వాడీవేడిగా జరిగింది. సమావేశానికి కౌన్సిలర్లతో పాటు, పలువురు నాయకులు హాజరయ్యారు. చైర్ పర్సన్ తో పాటు వైస్ చైర్మన్లు, కౌన్సిలర్ల అభిప్రాయాలను పరిగణలోకి తీసుకుని నగరపంచాయతీని అభివృద్ధి చేయాలని వైస్ చైర్మన్లు సముద్రపు రామారావు, కారుకొండ కృష్ణ కమిషనర్ కి హితవు పలికారు. పూర్వ కమిషనర్లకు భిన్నంగా పాలన సాగిస్తున్నారని అన్నారు. ప్రతిదానికి రూల్స్ చెప్పకుండా పాలనపై దృష్టి పెట్టాలని చెప్పారు. మీరు నగరపంచాయతీ నగరపంచాయతీని అభివృద్ధి చేయడానికి వచ్చారు..! లేకుంటే మీరు ఆర్థికంగా అభివృద్ధి కావడానికి పనిచేస్తున్నారని నాయకులు లెంక అప్పలనాయుడు కమిషనర్ తారక్ నాథ్ పై మండిపడ్డారు. కౌన్సిల్ లో ప్రాతినిధ్యం ఉన్న పార్టీ నాయకులతో సమావేశం ఏర్పాటు చేసి నగరపంచాయతీ అభివృద్ధికి సహకరించాలని సూచించారు. ఏకపక్ష నిర్ణయాలు తీసుకుని నగరపంచాయతీ అభివృద్ధిని కుంటిపర్చవద్దని చెప్పారు. ప్రభుత్వం మంజూరు చేసిన ఇళ్ల నిర్మాణాలను సిబ్బంది అడ్డుకుంటున్నారని పొజిషన్ సర్టిఫికెట్ తేవాలి లేకుంటే సాయంత్రం కార్యాలయానికి వచ్చి ముడుపులు సమర్పించాలని లబ్ధిదారులను సిబ్బంది ఇబ్బంది పెడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. దీనివల్ల కూటమి ప్రభుత్వానికి చెడ్డపేరు తెస్తున్నారని అన్నారు. నగరపంచాయతీలో ప్రజలకు కనీస సౌకర్యాలు కల్పించడం లేదని చెప్పారు. కమిషనర్ కి ఒక డ్రైవర్, ఇద్దరు అటెండర్లు, చైర్ పర్సన్ కి ఇద్దరు అటెండర్లు ఎందుకు నియమించారని చిక్కాల రవి ప్రశ్నించారు. కొత్తవారిని నియమించకుండా వారిని పనిలో సర్థితే సరిపోతుంది కదా అన్నారు.

కమిషనర్ వార్డు పర్యటనలు చేసి సమస్యలు సృష్టిస్తున్నారని కౌన్సిలర్ అవనాపు సత్యనారాయణ అసహనం వ్యక్తం చేశారు. తొమ్మిదో వార్డులో బోరు మరమ్మత్తు చేయాలని ఎన్నిసార్లు చెప్పినా పట్టించుకోలేదని కౌన్సిలర్ బూర సుజాత ప్రశ్నించారు. 12 రోజులుగా నగరపంచాయతీలో తాగునీరు లేక అల్లాడి పోతున్నారని చెప్పారు. ఎజెండాలోని అంశాలపై చర్చించకుండానే సమావేశం ముగిసింది.

కమిషనర్ తారక్ నాథ్ మాట్లాడుతూ సమస్యలు పరిష్కరించడానికే చర్యలు చేపడుతున్నామని తన పరిధిలో రూ. 20 వేలు ఖర్చుపెట్టడానికే అవకాశం ఉందని, అంతకమించి వ్యయం చేయాలంటే కౌన్సిల్ తీర్మానం చేయాలని చెప్పారు. రూ. 20 వేలుకు కూడా ఆడిట్ అభ్యంతరాలు ఉంటాయని వివరించారు. ఎమౌంట్ రాగానే తాగునీటి సమస్య పరిష్కారమవుతుందని చెప్పారు. అన్ని పార్టీ నాయకులను సంప్రదించి ముందుకు వెళతామని ఎవరిని సంప్రదించాలో కౌన్సిలర్లే చెప్పాలని సూచించారు. అలాగే ప్రభుత్వం మంజూరు చేసిన ఇళ్లు, పాత ఇళ్లు స్థానంలో నిర్మాణాలకు ఎటువంటి అభ్యంతరం చెప్పమని తెలిపారు. కాలువపై నిర్మాణాలు చేపడితే చర్యలు తీసుకుంటామని చెప్పారు. సమావేశంలో కౌన్సిలర్లు కింతాడ కళావతి, చిక్కాల సంతోష్, జనా సంధ్యా రాణి, నాయకులు పాండ్రింకి సత్యనారాయణ, నల్లి శ్రీనివాసరావు, తుమ్మ నారాయణమూర్తి, ముడిమంచి లక్ష్మణరావు, మజ్జి ఆదినారాయణ పాల్గొన్నారు.

## ఘనంగా యోగాసనాలు





**బొబ్బిలి, మే 26: మేజర్ న్యూస్:** ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన యోగా ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా మండల ప్రజా పరిషత్ బొబ్బిలి నందు సోమవారం యోగాసనాలు కార్యక్రమము ఘనంగా నిర్వహించారు. అందులో భాగంగా యోగా గురువుగారైన శ్రీ ఎం. ఈశ్వర వర ప్రసాద్ వారి శిష్య బృందంతో యోగాసనాలు చేశారు. పఈ శిక్షణ కార్యక్రమంలో ఆయుష్ విభాగం కోమటిపల్లి వైద్యులు సిహెచ్. కనకలక్ష్మి, అదేవిధంగా ఎస్. సుహారిక, శివడవలస హెూమియోపతి డాక్టర్, అల్లోపతి డాక్టర్లు హాజరయ్యారు. ఈ కార్యక్రమమునకు స్థానిక ఎంపీడీవో పి. రవికుమార్, తహసీల్దార్ ఎం. శ్రీను, డిప్యూటీ ఎంపీడీవో అల్లు భాస్కరరావు, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ డివి అప్పారావు, ఐసిడిఎస్ పిఓ విజయలక్ష్మి, ఎస్ఐ రమేష్, మండల తెలుగు దేశం పార్టీ అధ్యక్షుడు వాసిరెడ్డి సత్యనారాయణ, అల్లాడ భాస్కరరావు, వెలుగు ఏపిఎం భాగ్యలక్ష్మి మరియు అందరు మండల అధికారులు హాజరైనారు. శిక్షణలో పంచాయతీ కార్యదర్శులు సచివాలయ సిబ్బంది, అంగన్వాడీ సిబ్బంది, వెలుగు సిబ్బంది ఉపాధి హామీ సిబ్బంది పాఠశాలల వ్యాయామ సిబ్బంది పెద్ద ఎత్తున పాల్గొన్నారు. మరియు ప్రజా ప్రతినిధులు స్వచ్ఛందంగా వివిధ రంగాల్లో ప్రజలు కూడా పాల్గొన్నారు. యోగాసనం భారీ ఎత్తుగా నినాదాలతో ర్యాలీ చేయడం అయినది.

## 30న తోటపల్లి వెంకటేశ్వర స్వామి ఆలయం వద్ద యోగాంధ్ర



**గరుగుబిల్లి, మే 26 , మేజర్ న్యూస్:** యోగాంధ్ర కార్యక్రమంలో భాగంగా ఈ నెల 30వ తేదీన తోటపల్లి శ్రీ వెంకటేశ్వరస్వామి ఆలయం వద్ద యోగ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ ఏ శ్యామ్ ప్రసాద్ తెలి పారు. ఈమేరకు సోమవారం సంబం ధిత అధికారులతో యోగ కార్య క్రమం నిర్వహించే ప్రదేశాన్ని సంద ర్శించారు. యోగాంధ్ర కార్యక్రమంను జిల్లాలో పెద్ద ఎత్తున చేపడుతున్నా మని చెప్పారు. పర్యాటక ప్రాంతాల లో నిర్వహణలో భాగంగా ఈ నెల 30వ తేదీన తోటపల్లి శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయం వద్ద యోగ కార్య క్రమం జరుగుతుందన్నారు. జూన్ 5వ తేదీన సీతంపేట ఎన్ టి ఆర్ అడ్వెంచర్ పార్క్ లోనూ,12వ తేదీన మక్కువ మండలం వెంగళరాయ సాగర్ వద్ద గల ఏనుగు కొండ దగ్గర యోగ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. సోమవారం సీతం పేట, పార్వతీపురం, పాలకొండ, సాలూరు పురపాలక సంఘాల పరిధిలో పెద్ద ఎత్తున అవగాహనకు యోగ కార్యక్రమం నిర్వహించడం జరిగిందన్నారు. ప్రతి రోజూ యోగ కార్యక్రమాలు నిర్వహించి ప్రజలను పెద్ద ఎత్తున భాగస్వామ్యం చేయా లని చర్యలు చేపట్టామని ఆయన చెప్పారు. మాస్టర్ ట్రైనర్ ల శిక్షణ పూర్తి చేశామని, గ్రామ , మండల స్థాయిలో యోగా శిక్షకుల నమోదు చేయడం జరుగుతోందని, ప్రజలు కూడా స్వచ్ఛందంగా భాగస్వాములై జయప్రదం చేయాలని ఆయన కోరారు. గ్రామ స్థాయి నుంచి యోగ పోటీలు ప్రారంభం అయ్యాయని ఆయన చెప్పారు. ఈకార్యక్రమంలో పార్వతీపురం ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి మరియు పార్వతీపురం సబ్ కలెక్టర్ అశుతోష్ శ్రీవాస్తవ, మండల తహసిల్దార్ పి బాల, ఎంపీడీవో జి పైడితల్లి, తదితరులు పాల్గొన్నారు.